


న్యూస్-9 ®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 24 వెల : 4 సోమవారం 06 జనవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# ప్రయాణీకులకు శుభవార్త

- సంక్రాంతికి మరో 52 అదనపు ప్రత్యేక రైళ్లు
- దక్షిణ మధ్య రైల్వే



వివరాలు 2లో

# అల్లు అర్జున్‌కు మరోసారి పోలీసుల నోటీసులు



వివరాలు 2లో

# ఏడాదిలోనే 55వేల ఉద్యోగాలిచ్చాం

- ఇది దేశంలోనే రికార్డు: సిఎం రేవంత్



**హైదరాబాద్,జనవరి 5:** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా తర్వాత ఏడాదిలోనే 55,143 ఉద్యోగాలు ఇచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఇన్ని ఉద్యోగాలు ఇవ్వలేదని.. తమ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని చెప్పారు. ఆదివారం ప్రజాభవన్‌లో సివిల్స్ మెయిన్స్ కు ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. సివిల్స్ ఇంటర్వ్యూకి ఎంపికైన 20 అభ్యర్థులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున సీఎం రేవంత్ చెక్కులను అందించారు.ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. "ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసమే తెలంగాణ సాధించుకున్నాం.. ఉమ్మడి రాష్ట్రంలో కంటే తెలంగాణలోనే ఎక్కువ అన్యాయం జరిగిందనే పరిస్థితి ఏర్పడింది. పదేళ్లలో పేరుకుపోయిన ఖాళీలను భర్తీ చేస్తూ ఇప్పుడు ఉద్యోగాలు ఇస్తున్నాం. దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలబడింది. గతంలో ఎన్నడూ 563 గ్రూప్ 1 ఉద్యోగాలు ఇవ్వలేదు. 14 ఏళ్లుగా వీటి నియామకాలు చేపట్టలేదు. ఇన్ని ఉద్యోగాలు ఇవ్వడం ఇష్టం లేక అడ్డుకునే కుట్ర చేశారు. గ్రూప్ 1పై కుట్రలన్నీ ఛేదించి పరీక్షలు నిర్వహించాం. ఈ విషయంలో కోర్టులు ప్రభుత్వానికి అండగా నిలిచాయి. మార్చి 31 లోపు ఈ నియామకాలు పూర్తి చేస్తాం. తెలంగాణ అధికారులు కేంద్రంలో ఉన్నా రాష్ట్రం కోసం కృషి చేయాలి. మా ప్రభుత్వం వచ్చాక ఏడాదిలో 55,143 ఉద్యోగాలు ఇచ్చాం. ఇది దేశంలోనే రికార్డు" అని పేర్కొన్నారు.




## రైతు భరోసా కోసం దరఖాస్తు అవసరం లేదు: డిప్యూటీ సిఎం భట్టి

**హైదరాబాద్,జనవరి 5:** రైతు భరోసాపై ఉపముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. సంక్రాంతి నుంచి రైతు భరోసా అమలు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. ఈ క్రమంలో రైతు భరోసా కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన పనిలేదని భట్టి తెలిపారు. సాగుకు యోగ్యమైన భూమికి రైతు భరోసా ఇస్తామని చెప్పారు. రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల్లో కేసీఆర్ ముంచినా సరిదిద్దుకుంటూ పోతున్నామని, రైతు భరోసా కింద రూ.12 వేలు ఇస్తామన్నారు.భూమి లేని రైతు గురించి ఎప్పుడైనా కేటీఆర్ ఆలోచన చేశారా?.. భూమి లేని రైతుకి మేము రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రియల్ ఎస్టేట్ వెంచర్‌లకు కూడా రైతు భరోసా ఇవ్వాలని కేటీఆర్ అంటున్నారని, ఎట్టి పరిస్థితుల్లో రియల్ ఎస్టేట్ భూములకు రైతు భరోసా ఇవ్వమని డిప్యూటీ సీఎం భట్టి స్పష్టం చేశారు.

# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం..

- ఒక్కొక్కరికి రూ.లక్ష సాయం



**హైదరాబాద్,జనవరి 5:** సివిల్స్ మెయిన్స్ కు ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించింది. ఆదివారం ప్రజాభవన్‌లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భ ంగా సింగరేణి సంస్థ ఆధ్వ ర్యంలో సివిల్స్ ఇంటర్వ్యూకి ఎంపికైన 20 అభ్య ర్థులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున సీఎం రేవం త్ చెక్కులను అందించారు. భట్టి మాట్లాడుతూ.. "మన విద్యార్థులు సివిల్స్ ఇంటర్వ్యూలో పాసైతే అంతకుమించిన ఆనందం ఏముంటుంది. మన అభ్యర్థులు ఎంపిక కావా లని మేమంతా కోరుకుంటున్నాం. ఆర్థిక సమస్య లపై కాకుండా, చదువు మీద దృష్టి పెట్టాలనే ప్రభుత్వ సాయం. 20 మంది ఇంటర్వ్యూకి వెళ్తుంటే మాకు చాలా సంతోషంగా ఉంది' అని అన్నారు.

## అందరికీ అమ్మ పుస్తకాన్ని ఆవిష్కరించిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్



- పార్టీ అధినేతను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నేతలు

**హైదరాబాద్,జనవరి 5:** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని పలువురు బిఆర్ఎస్ నేతలు, జీ మంత్రులు, ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు, మాజీ ఎంఎల్ఎలు, ప్రజా ప్రతినిధులు శనివా రం బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్, రచయిత జూలూరు గౌరీ శంకర్ తెలంగాణ తల్లి పై రాసిన 'అందరికీ అమ్మ' పుస్తకాన్ని కెసిఆర్ ఆవిష్కరించారు. కెసిఆర్‌ను కలిసిన వారిలో మాజీ మంత్రులు, ఎంఎ ల్ఎలు జి. జగదీష్ రెడ్డి, వేముల ప్రశాంత్ రెడ్డి, ఎంఎల్‌సిలు తాతా మధు, ఎంసి కోటిరెడ్డి, జెడ్‌పి చైర్మన్లు బండ నరేందర్ రెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎంఎల్ఎలు కంచర్ల భూపాల్ రెడ్డి, రమావత్ రవీంద్ర కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్, గొంగిడి సునితా మహేందర్ రెడ్డి, గ్యాదరి కిషోర్ కుమార్, కందాల ఉపేం దర్ రెడ్డి, నల్లమోతు భాస్కర రావు,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్, పలువురు బిఆర్ఎస్ నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, నర్సింహా రెడ్డి, పాల్వాయి స్రవంతి, రేగట్టే మల్లిగార్జున్ రెడ్డి, మందడి సైదిరెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, పల్లె ప్రవీణ్ రెడ్డి, నేవూరి ధర్మేందర్ రెడ్డి, వలమల కృష్ణ, నూకల యుగంధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది ముమ్మాటికీ రేవంత్ రెడ్డినే : కేటీఆర్



వివరాలు 2లో

## 11 నుంచి 17 వరకు స్కూళ్లకు సంక్రాంతి సెలవులు



**హైదరాబాద్,జనవరి 5:** రాష్ట్రంలోని పాఠశాలలకు ఈ నెల 11 నుంచి 17 సంక్రాంతి పండుగ సెలవులు ఉండనున్నాయి. అకడమిక్ క్యాలెం డర్ ప్రకారం జనవరి 13 నుంచి సెలవులు ఉండగా ఈ నెల 11న రెండో శనివారం, 12న ఆదివారం కావడంతో రెండు రోజులు ముందు గానే పాఠశాల విద్యాశాఖ సెలవులు ప్రకటించింది. ఈ నెల 17 వరకు ఆరు రోజులు బడులకు సెలవులు ఇచ్చారు. తిరిగి స్కూళ్లు 18న ప్రారంభమవుతాయి. అలాగే ఈ నెల 11 నుంచి 16వ తేదీ వరకు ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కాలేజీలకు సెలవులు ఉండనున్నాయి. తిరిగి ఈ నెల 17వ తేదీన జూనియర్ కళాశాలలు తెరుచుకోనున్నాయి.

## మేడ్చల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

- బైక్‌ను ఢీ కొట్టిన లారీ ముగ్గురు మృతి




వివరాలు 2లో

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పంచాయతీ ఎన్నికల్లో బీసీ జెండా ఎగరాలి: చిరంజీవులు

● బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ టి.చిరంజీవులు



హైదరాబాద్,జనవరి 5:రాష్ట్రంలో త్వరలో జరుగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో జనరల్ సీట్లలోనూ బీసీ అభ్యర్థులు పోటీచేయాలని బీసీ ఇంటలెక్చువల్ ఫోరం పిలుపునిచ్చింది. ఆదివారం సిటీ శివారులోని ఘట్‌కేసర్ లోని జేకే కన్వెన్షన్ హాల్ లో గ్రామపంచాయతీ ఎన్నికలు- బీసీల పాత్ర అనే అంశంపై బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సులో ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి.చిరంజీవులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీరాజ్ సంస్థల పరిణామ క్రమాన్ని ఆయన వివరించారు. ప్రజలతో నిత్యం కలిసి ఉండి వారి విశ్వాసాన్ని చూరగొని ఎక్కువ సీట్లను బీసీలు కైవసం చేసుకునే దిశగా వ్యూహాలు రూపొందించుకోవాలని సూచించారు.రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సొల్లేటి ప్రభాకర్ మాట్లాడుతూ బీసీల రాజ్యాధికారానికి మూలం స్థానిక సంస్థలని, ఈ సారి ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను గెలుసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూధనాచారి మాట్లాడుతూ బీసీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు బీసీలందరూ ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బీసీలను ఏకం చేసేందుకు కుల సంఘాల నాయకులు కృషిచేయాలని కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో బీసీలు పార్టీల వారీగా విడిపోకూడదని, కచ్చితంగా గెలిచే విధంగా వ్యూహాత్మక ఎత్తుగడలు అవలంబి ంచాలని విజ్ఞప్తిచేశారు. సమావేశంలో బీసీ నాయకుడు చెరుకు సుధాకర్, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, కరీంనగర్ జడ్పీ చైర్మన్ తుల ఉమాలతో పాటు పలువురు మాట్లాడారు.

# యూనివర్సిటీ విద్యార్థులకు ఫుల్ మెస్ చార్జీల స్కీం పునరుద్ధరించాలి: ఆర్.కృష్ణయ్య

● ప్రభుత్వ హాస్టళ్ళకు సొంత భవనాలు నిర్మించాలి

● ఫీజు బకాయిలు చెల్లించాలి



హైదరాబాద్,జనవరి 5: యూనివర్సిటీలో పిజి తదితర కోర్సులు చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు ఫుల్ మెస్ చార్జీల పథకాన్ని పునరుద్ధించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలు చెల్లించాలని, నగరంలోని బిసి కాలేజ్ హాస్టల్ లకు సొంతభవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద జరిగిన బహిరంగ సభలో వేలాదిమంది విద్యార్థులనుద్దేశించి కృష్ణయ్య ప్రసంగించారు.యూనివర్సిటీలో 1994 నుంచి ఫుల్ మెస్ చార్జీల పథకాన్ని ఎత్తి వేసిన తర్వాత బిసి విద్యార్థులు మెస్ బకాయిలు కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. 1994 వరకు ఫుల్ మెస్ చార్జీల స్కీమును కొనసాగించారని 1994లో ఈ స్కీముకు పరిమితి విధించారని తెలిపారు. పాకెట్ మనీ ఎత్తివేశారన్నారు. ఏ నాయకుడు ప్రశ్నించకపోవడంతో అదే కొనసాగిందన్నారు. ప్రస్తుతం హాస్టళ్లలో మెస్ బిల్లులు 30వేల వరకు వస్తుందని, స్కాలర్షిప్ మాత్రం 15వేలు వస్తుందని, మిగతా బ్యాలెన్స్ విద్యార్థులు చెల్లించాల్సి వస్తోందన్నారు. కోర్సు పూర్తయిన తర్వాత సర్టిఫికెట్లు తీసుకునే సమయంలో బ్యాలెన్స్ డబ్బు కడితే తప్ప సర్టిఫికెట్లు ఇవ్వడం లేదన్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. ఫీజు రియింబర్స్ మెంట్ బకాయిలు 4వేల కోట్లు వెంటనే చెల్లించాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనను తీవ్రతరం చేస్తామని కృష్ణయ్య హెచ్చరించారు. రాష్ట్రంలో 300 బిసి కాలేజీ హాస్టల్లో ఒకటి ఒక్కదాని కూడా సొంత భవనం లేదని అన్నారు. ప్రభుత్వ ఆఫీసులన్నింటికీ సొంతభవనాలు కట్టారు, ఇటీవల కొత్తగా ఏర్పాటు చేసిన కలెక్టరేట్లకు, ఎంఆర్ఓ ఆఫీసులకు, పోలీస్ స్టేషన్లకు అన్నింటికీ సొంతభవనాలు కట్టారని కృష్ణయ్య తెలిపారు.బిసి హాస్టళ్ళకు, గురుకుల పాఠశాలలకు ఒక్కదానికి కూడా సొంత భవనం లేదని, ఇది ప్రభుత్వ బిసి వ్యతిరేక వైఖరిని తెలుపుతుందన్నారు. హైదరాబాదులోని కొండాపూర్, మాదాపూర్ ప్రాంతాల్లో వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి దొరల కార్లు వెళ్లడానికి ఫ్లై ఓవర్లు, స్కై ఓవర్లు పెద్ద ఎత్తున కట్టారని, వందలకోట్ల రూపాయలు ఖర్చుపెట్టి 50 కి.మీ దూరం వరకు వాకింగ్ ట్రాక్‌లు కట్టారని, వాకింగ్ ట్రాకుల మీద ఉన్న శ్రద్ధ, ఎస్సీ, ఎస్టీ, బిసిల అభివృద్ధిపై లేదని కృష్ణయ్య విమర్శించారు. హాస్టళ్ళకు స్వంత భవనాలు అన్ని సౌకర్యాలతో నిర్మించాలని డిమాండ్ చేశారు.

# ప్రయాణీకులకు శుభవార్త

● సంక్రాంతికి మరో 52 అదనపు ప్రత్యేక రైళ్లు : దక్షిణ మధ్య రైల్వే



హైదరాబాద్,జనవరి 5:సంక్రాంతికి తమ స్వస్థలాలకు వెళ్లే ప్రయాణీకులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త తెలిపింది. సంక్రాంతి రద్దీని దృష్టిలో ఉంచుకుని మరో 52 అదనపు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు వెల్లడించింది. సంక్రాంతి పండుగ రద్దీకి తగ్గట్లుగా ఇప్పటికే పలు ప్రత్యేక రైళ్లను ద.మ రైల్వే ప్రకటించింది. ఈసారి సంక్రాంతి కోసం ఇప్పటికే 122 స్పెషల్ రైళ్లను సిద్ధం చేసినట్లుగా తెలిపింది. వాటికి అదనంగా మరో 60 రైళ్లను నడపాలని నిర్ణయించినట్లు కొద్ది రోజుల క్రితమే సిపిఆర్ఓ(దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి) శ్రీధర్ వెల్లడించారు.కాగా వీటికి అదనంగా మరో 52 ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు సిపిఆర్ఓ వెల్లడించారు. చర్లపల్లి నుండి తిరుపతి, వికారాబాద్ నుండి కాకినాడ టౌన్, కాచిగూడ నుండి తిరుపతి, చర్లపల్లి నుండి నర్సాపూర్, సికింద్రాబాద్ నుండి కాకి నాడ టౌన్, చర్లపల్లి నుండి కాకినాడ టౌన్, చర్లపల్లి నుండి శ్రీకాకుళం రోడ్, కాచిగూడ నుండి శ్రీకా కుళం రోడ్ తదితర ప్రాంతాలకు ఈ ప్రత్యేక రైళ్లు ఈ నెల 6 నుంచి 19వ తేదీ వరకు అందుబా టులో ఉంటాయని వివరించింది. ప్రత్యేక రైళ్లు తిరుగు ప్రయాణంలోనూ ఆయా నగరాల మధ్య నడుస్తాయని వెల్లడించారు. . గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది అధిక సంఖ్యలో స్పెషల్ ట్రైన్లను నడ పుతున్నట్లు వివరించారు. కాగా మరోవైపు ఉన్న రైళ్లకు బోగీలను పెంచే అంశాన్ని కూడా అధికారులు పరిశీలిస్తున్నారు.మారిన టెర్మినల్ స్టేషన్లు... పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీకి అనుగుణంగా అదనపు రైలు సౌకర్యాన్ని క ల్పిస్తున్న దక్షిణ మధ్య రైల్వే మరోవైపు హైదరాబాద్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లలో ప్రయాణీకుల రద్దీని తగ్గించేందుకు పలు రైళ్ల టెర్మినల్ స్టేషన్లను మార్పుతున్న రైల్వే అధికారులు తెలిపారు. చెన్నై సెంట్రల్‌హైదరాబాద్‌చెన్నై సెంట్రల్ (12603/12604) రైళ్ల టెర్మినల్‌ను హైదరాబాద్ నుంచి చర్లపల్లికి మార్పుతున్నట్లు తెలిపారు. గోరఖ్‌పూర్‌సికింద్రాబాద్‌గోరఖ్‌పూర్ (12589/12590) రైలు టెర్మినల్‌ను సికింద్రాబాద్ నుంచి చర్లపల్లికి మార్చారు. కాగా సికింద్రాబాద్‌సిర్‌పూర్ కాగజ్‌నగర్‌సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్, గుంటూర్‌సికింద్రాబాద్‌గుంటూర్ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్‌సిర్‌పూర్ కాగజ్‌నగర్‌సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఇక నుండి చర్లపల్లి స్టేషన్‌లో ఆగనున్నాయి.

# తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది ముమ్మాటికీ రేవంత్ రెడ్డినే : కేటీఆర్



హైదరాబాద్,జనవరి 5:ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగుల పరిస్థితులు బాగుండేదని రేవంత్ రెడ్డి అన్నారని కేటీఆర్ తెలిపారు. సీఎం పదవిలో కూర్చొని రేవంత్ రెడ్డి తెలంగాణను కించపరిచారని విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. ఎవరిని మోసం చేయడానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని దివాళాకోరు మాటలు ఎందుకు మాట్లాడుతున్నావని ప్రశ్నించారు.దేశంలో అత్యధిక జీతాలు ఇచ్చిన తెలంగాణ రాష్ట్రం గురించి రేవంత్ అవమానకరంగా మాట్లాడారని కేటీఆర్ మండిపడ్డారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఉద్యోగులకు పీఆర్సీ, డీఏ ఇచ్చింది బీఆర్ఎస్ కాదా? అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తెలంగాణలోనే ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దిగజారిందని రేవంత్ మాట్లాడడం వారిని అవమానపరచడమే అని అన్నారు.కాళేశ్వరం, మిషన్ భగీరథ వంటి అనేక గొప్ప కార్యక్రమాలను ఎంతో కృషితో పూర్తి చేసిన ప్రభుత్వ ఉద్యోగుల స్థితిగతులపైన సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడారని కేటీఆర్ అన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడం కాదు కాంగ్రెస్ నేతల మానసిక పరిస్థితి బాగోలేదని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని నాశనం చేసింది ముమ్మాటికీ రేవంత్ రెడ్డినే అని విమర్శించారు. మూసీ?ంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అతలాకుతలమైందని తెలిపారు.రాష్ట్రానికి ఆర్థిక ఇంజన్‌గా ఉన్న హైదరాబాద్‌లో హైడ్రా, మూసీతో రియల్ ఎస్టేట్ పడిపోయిందని కేటీఆర్ అన్నారు. సంవత్సరంలో లక్షా 38 వేల కోట్ల అప్పు చేశారని విమర్శించారు.కేసీఆర్ అప్పు చేస్తే ప్రజలకు పంచారని.. మరి రేవంత్ అప్పు చేసి ఢిల్లీకి మూటలు పంపుతున్నారా అని ప్రశ్నించారు. దివాలా తీసింది తెలంగాణ రాష్ట్రం కాదు అని.. దివాళా తీసింది రేవంత్ రెడ్డి మెదడు అని ఎద్దేవా చేశారు.

# మేడ్చల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం..

- బైక్‌ను ఢీ కొట్టిన లారీ ముగ్గురు మృతి

మేడ్చల్ మల్కాజిగిరి : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. బైక్‌ను లారీ ఢీ కొట్టడంతో కూతురు సహా భార్య భర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన మేడ్చల్ చెక్‌పోస్ట్ వద్ద ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే ఓ కుటుంబం బైక్‌పై వెళ్తుండగా లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో దంపతులతో పాటు కూతురు మృతి చెందింది. ఈ ప్రమాదంలో వారి కుమారుడి కాళ్లపై నుం చి లారీ వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డాడు.గమనిం చిన స్థానికులు వెంటనే బాలుడిని హాస్పిటల్‌కు తరలిం చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమి త్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కోదాడ జడ్చర్ల హైవేపై రోడ్డు ప్రమాదం

- కాంక్రీట్ మిక్సర్ లారీని ఢీకొన్న కారు
- ఇద్దరు మృతి

నాగర్ కర్నూల్: నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం జూపల్లి గ్రామ పరిధిలో ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. లారీని కారు ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకార కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారి167పై టిప్పర్ లారీని వెనక నుంచి కారు ఢీకొనడంతో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం కొట్ర గ్రామానికి చెందిన గణేష్(28), తాండ్ర గ్రామానికి చెందిన కేతమళ్ల రామకోటి(35) గా పోలీసులు గుర్తించారు. మృతులు చారకొండ నుండి స్వగ్రామమైన కొట్రకు తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. అతివేగంతో టిప్పర్ లారీని ఓవర్ టేక్ చేయబోతుండగా ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అల్లు అర్జున్‌కు మరోసారి పోలీసుల నోటీసులు



హైదరాబాద్,జనవరి 5: టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ ఎపిసోడ్ లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మరో సారి అల్లు అర్జున్ కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. కాగా, పుష్ప2 ప్రీమియర్ షో లో తల్లిని పోగొట్టుకొని కిమ్స్ ఆస్పత్రిలో కోమాలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ను పరామర్శించేందుకు అల్లు అర్జున్ సిద్ధమయ్యారు. ఈ మేరకు పోలీసుల అనుమతి కోరారు. దీంతో, పోలీసుల నుంచి సమాధానం వచ్చింది. ఆస్పత్రికి వెళ్లొం దుకు పోలీసులు అల్లు అర్జున్‌కు అనుమతి నిరాకరించారు. ఒక వేళ వెళ్తే, అక్కడ చోటు చేసుకునే పరిణామాలకు బాధ్య త వహించాల్సి ఉంటుం దని స్పష్టం చేశారు. కిమ్స్ ఆస్పత్రికి వెళ్లవద్దని అల్లు అర్జున్ కు రాంగోపాల్ పేట పోలీసులు స్పష్టం చేశారు. అల్లు అర్జున్ పోలీసులు వచ్చిన సమయానికి నిద్ర లేవలేదని చెప్పడంతో మేనేజర్ కు పోలీసులు నోటీసులు ఇచ్చినట్లు సమాచారం. అలాగే, పోలీసులు కోర్టు పర్మిట్ లేకుండా అల్లు అర్జున్ ఎక్కడికైనా వెళ్లకూడదని స్పష్టం చేశారు.

చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి స్వయంగా సంతకం చేసిన అల్లు అర్జున్...

చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు హీరో అల్లు అర్జున్ వెళ్లారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో కేసుకు సంబంధించి ప్రతి ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో అల్లు అర్జున్ ప్రత్యక్షంగా హాజరు కావాలని కోర్టు ఆదేశించింది. దీంతో జూబ్లీహిల్స్‌లోని తన నివాసం నుంచి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు కారులో బయల్దేరి వెళ్లారు. స్టేషన్ రిజిస్టర్‌లో సంతకం చేసిన తర్వాత తిరిగి ఇంటికి బయల్దేరి వెళ్లారు. ఇక ఇదే కేసులో అల్లు అర్జున్‌కు షరతులతో కూడిన రెగ్యులర్ బెయిల్ మంజూరు అయింది. ప్రస్తుతం ఈ కేసు విచారణ వాయిదా పడింది. కోర్టు ఆదేశాలతో చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆయన ప్రత్యక్షంగా హాజరయ్యారు. అనంతరం తిరిగి ఇంటికి వెళ్లిపోయారు.

# కుంభమేళ సిత్రాలు: 32 ఏళ్లుగా స్నానం చేయలేదు.. తలపై బార్లీ సాగు

ఉత్తరప్రదేశ్ :అలాంటి ఇద్దరికి చెందిన విశేషాల్ని చూస్తే.. వీరిలో ఒక బాబా గత 32 ఏళ్లుగా స్నానమే చేయలేదు.మహా కుంభమేళ కోసం దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున బాబాలు.. సాధువులు.. అఘోరాలు ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ కు చేరుకుంటున్నారు. ఈ సందర్భంగా కొందరు బాబాలు.. సాధువులు అమితంగా ఆకర్షిస్తుంటారు. అలాంటి ఇద్దరికి చెందిన విశేషాల్ని చూస్తే.. వీరిలో ఒక బాబా గత 32 ఏళ్లుగా స్నానమే చేయలేదు. మరో బాబా తల మీద ఏకంగా బార్లీని పండిస్తున్నారు. వీరిద్దరూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నారు.32 ఏళ్లుగా స్నానం చేయని బాబా పేరు ఛోటూ బాబా. ఆయన అసలు పేరు గంగాపురి మహరాజ్. అసోంలోని కామాఖ్య పీఠానికి చెందిన ఆయన ఎత్తు కేవలం 3.8 అడుగులు మాత్రమే. ఆయన వయసు 57 ఏళ్లు. గడిచిన 32 ఏళ్లుగా ఆయన స్నానం చేయలేదు. తానో కోరిక కోరుకున్నానని.. అది తీరే వరకు స్నానం చేయకూడదని నిర్ణయించుకున్నట్లుగా చెప్పిన ఆయన.. తన కోరిక ఏమిటో మాత్రం వెల్లడించలేదు.ఆత్మ పరమాత్మతో అనుసంధానం అవుతుందని.. అందుకే తాను మహా కుంభమేళకు వచ్చినట్లుగా పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. సాధువుగా మారి గడిచిన ఐదేళ్లుగా తలపై బార్లీ సాగు చేస్తున్న ధాన్ వాలే బాబా సోషల్ మీడియాలో ప్రముఖంగా ఉంటారు. ఆయన తీరు భిన్నంగా ఉంటుంది. అందుకే ప్రయాగ్ రాజ్ లో ఆయన ప్రముఖంగా కనిపిస్తారు. ఆయన్ను అందరూ గుర్తిస్తారు. ఆయన అసలు పేరు అమర్ జీత్. కెమికల్స్ తో పండించిన ఆహార పదార్థాలతో మనుషుల అనారోగ్యం పాలవ్వుతన్నారని.. అందుకే ప్రకృతి సిద్ధమైన సాగు మీద అవగాహన కల్పించటం కోసం ఆయనీ



విచిత్రమైన పని చేస్తుంటారు. తల మీద బార్లీ సాగు చేసే ఆయన.. పడుకునే విధానం ఎలా ఉంటుందన్న సందేహం పలువురికి వస్తుంది.

# ఉబర్ ఇండియాకు రూ.54వేల ఫైన్.. ఎందుకో తెలుసా?




**న్యూఢిల్లీ:** దీనికి ఫలితంగా వినియోగదారుల కోర్టు ఫిర్యాదుదారుకు ఊరట కలిగించే ఆదేశాల్ని జారీ చేశారు.ఉబర్ ఇండియాకు వినియోగదారుల కోర్టు ఫైన్ షాకిచ్చింది. వినియోగదారులకు అందించాల్సిన సేవల్లో నిర్లక్ష్యాన్ని ప్రదర్శించినందుకు ఎదురుదెబ్బ తగిలింది. ఈ తరహాలో నిత్యం పలువురికి సమస్యలు ఎదురవుతున్నా.. చాలామంది పట్టించుకోరు. కానీ.. అందుకు భిన్నంగా ఒకరు మాత్రం ఈ ఇష్యూను సీరియస్ గా తీసుకున్నారు. దీనికి ఫలితంగా వినియోగదారుల కోర్టు ఫిర్యాదుదారుకు ఊరట కలిగించే ఆదేశాల్ని జారీ చేశారు. అసలేం జరిగిందంటే..సౌత్ ఢిల్లీకి చెందిన ఒక డాక్టర్ 2021 నవంబరు 29న ఇండోర్ వెళ్లేందుకు ఫ్లైట్ టికెట్ బుక్ చేసుకున్నారు. ఉదయం 3.15 గంటలకు ఎయిర్ పోర్టు వెళ్లేందుకు ఉబర్ క్యాబ్ బుక్ చేసుకున్నారు. ఎంతసేపటికి క్యాబ్ రాకపోవటంతో డ్రైవర్ కు ఫోన్ చేశారు. కానీ.. డ్రైవర్ రియాక్టు కాలేదు. దీంతో ఉబర్ కస్టమర్ కేర్ కు కంప్లైంట్ చేసినా ఫలితం లేకపోయింది.దీంతో మరో క్యాబ్ బుక్ చేసుకొని ఎయిర్ పోర్టుకు అప్పటికే ఫ్లైట్ వెళ్లిపోయింది. దీంతో తనకు జరిగిన నష్టం గురించి వినియోగదారుల కోర్టులో కేసు వేశారు. దీనిపై విచారణ చేసిన కోర్టు.. ఉబర్ ఇండియాకు రూ.54 వేలు జరిమానా విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మరో ఫ్లైట్ టికెట్ కోసం పెట్టిన రూ.24 వేలు.. మానసిక క్షోభకు గురి చేసినందుకు రూ.30 వేలుచెల్లించాలని ఉబర్ ను ఆదేశించింది. ఈ తరహాలో క్యాబ్ ఆపరేటర్ల కారణంగా చేదు అనుభవాలు ఎదురైతే.. ఎవరికి వారు బాధపడే కన్నా వినియోగదారుల కోర్టును ఆశ్రయించటం మంచిది.

# హైడ్రా దూకుడు.. ఐదంస్తుల అపార్ట్‌మెంట్ నేలమట్టం
## అలా.. 200 ఎకరాల వరకు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది

**హైదరాబాద్** :హైదరాబాద్‌లోని చెరువులు, కుంటలను కాపాడడమే లక్ష్యంగా తీసుకొచ్చిన హైడ్రా.. మళ్లీ దూకుడు మొదలుపెట్టింది. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టాక వెంటనే హైడ్రా వ్యవస్థను తీసుకొచ్చారు. ఇప్పటికే హైడ్రా వందలాది కట్టడాలను నేలమట్టం చేసింది. అలా.. 200 ఎకరాల వరకు ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. తాజాగా.. తన పనిని మరోసారి ప్రారంభించింది. ఇప్పటివరకు ఆక్రమణకు గురైన మీరాలం, బమ్ రుక్ ఉద్ దౌలా, మాదాపూర్ తమ్మిడికుంట వంటి ఎనిమిది చెరువులు, 12 పార్కుల భూములను హైడ్రా కాపాడింది. అలాగే.. ఆయా చెరువుల పరిధిలోని ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన కట్టడాలను కూల్చింది. ఆ స్థలాలను విముక్తి కల్పించింది. అలాగే.. రాయదుర్గం పరిధిలని ఖాజాగూడ భగీరథమ్మ చెరువు ఎఫ్టీఎల్, బఫర్ జోన్లో నిర్మించిన ఇళ్లను, దుకాణాలను సైతం తొలగించింది.తాజాగా.. శేరిలింగంపల్లి పరిధిలోని ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మించిన భారీ



అపార్ట్‌మెంట్‌ను కూల్చివేసింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో 684 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ అపార్ట్‌మెంటును నిర్మించారు. ప్రస్తుతం ఇంకా ఇది నిర్మాణ దశలోనే ఉంది. దాదాపు చివరి దశలో ఉంది. ఈ అపార్ట్‌మెంట్ అక్రమంగా నిర్మిస్తున్నారంటూ స్థానికుల నుంచి హైడ్రాకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. హైకోర్టు, జీహెచ్ఎంసీ ఆదేశాలు జారీ చేసినా అక్రమ నిర్మాణం కొనసాగుతున్నాయంటూ స్థానికులు హైడ్రా దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో నిన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులు అయ్యప్ప సొసైటీని సందర్శించారు. 100 ఫీట్ రోడ్డు పక్కనే నిర్మాణంలో ఉన్న అపార్ట్‌మెంట్ నిర్మాణం అక్రమమని తేల్చారు. హైకోర్టు ఆదేశాలు, జీహెచ్ఎంసీ ఇచ్చిన నోటీసులను సైతం బిల్డర్ బేఖాతర్ చేశాడని తేలింది. సెల్లార్ తోపాటు జీ ప్లస్ 5 అంతస్తులు కలిగిన ఈ భవనం అక్రమ నిర్మాణం అంటూ 2024 ఫిబ్రవరిలోనే నిర్ధారించారు. అయినా బిల్డర్ పట్టించుకోకుండా నిర్మిస్తూనే ఉన్నాడు. దానిపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు కూడా ఆదేశించింది. జూన్‌లో జీహెచ ఎంసీ మరోసారి నోటీసులు పంపింది. అయినా బిల్డర్ పట్టించుకోలేదు. దీంతో హైడ్రా రంగ ప్రవేశం చేసింది. స్వయంగా రంగనాథ్ వచ్చి చూశారు. అక్రమ నిర్మాణమే అని నిర్ధారించుకున్న తరువాత ఈ ఉదయం నుంచి ప్రారంభించారు.

# కాఫీ.. టీ తాగితే ఆ క్యాన్సర్లకు చెక్!

**హైదరాబాద్** :ఇక్కడ పాయింట్ ఏమంటే.. సదరు అధ్యయన రిపోర్టు వందల పేజీల్లో ఉంటుంది.అమెరికా క్యాన్సర్ సొసైటీకి చెందిన 'క్యాన్సర్' అనే జర్నల్ లో ప్రచురించిన విషయాన్ని చెప్పే ముందు.. ఒక అంశాన్ని ప్రస్తావించటం మా బాధ్యతగా భావిస్తున్నాం. కొన్ని అధ్యయనాలు.. వాటికి సంబంధించిన వివరాలు మీడియాలో చదువుతుంటాం. అయితే.. ఇందులోని విశ్వసనీయత ఎంతన్నది ఒక ప్రశ్న. ఎందుకంటే.. ఒక అంశంపై ఒకసారి పాజిటివ్ గా చెప్పిన తర్వాత.. కొంతకాలానికి దానికి విరుద్ధమైన వాదనను వినిపిస్తూ అధ్యయనాలు రావటమే దీనికి కారణం. అయితే.. ఇక్కడ పాయింట్ ఏమంటే.. సదరు అధ్యయన రిపోర్టు వందల పేజీల్లో ఉంటుంది. అందులో 'షరతులు వర్తిస్తాయి' లాంటి పాయింట్లు ఉంటాయి.కానీ.. విషయాన్ని చెప్పే ముందు.. అందరిని ఆకర్షించే పాయింట్ ను బేస్ చేసుకొని కథనాన్ని హైలెట్ చేస్తారు. కాబట్టి.. ఇప్పుడు మేం చెప్పే సమాచారాన్ని అవగాహన కోసం మాత్రమే తీసుకుంటే సరి. ఫలానా సొసైటీ ఫలానా తీరుతో చెప్పింది కాబట్టి.. ఇప్పటికే ఉన్న అలవాట్లను మార్చుకోవటం



సరికాదు. అలా అని.. ఏదైనా సరే.. అతిగా వినియోగించటం సరికాదు. అధ్యయనానికి సంబంధించిన అంశాల్ని ఎవరికి వారు తమ సొంత విచక్షణకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని చెప్పటం మా ధర్మమని భావిస్తున్నాం. అసలు విషయం ఏమంటే.. అమెరికాకు చెందిన క్యాన్సర్ సొసైటీ తాజాగా చేసిన అధ్యయనంలో టీ.. కాఫీలు తరచూ తాగే వారిలోతల.. మెడ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుముఖం పడతాయని పేర్కొన్నారు.

అంతేకాదు.. నోరు.. గొంతు.. స్వరపేటిక క్యాన్సర్ లను సైతం టీ.. కాఫీలు అరికట్టే వీలుందని వెల్లడిస్తున్నారు. ఇందుకోసం పద్నాలుగు అధ్యయనాల నుంచి సేకరించిన సమాచారాన్ని ఇందులో పొందుపర్చారు. ఇంటర్నేషనల్ హెడ్ అండ్ నెక్ క్యాన్సర్ ఎపిడెమాలజీ కన్సార్టియం ఈ అధ్యయనాలను నిర్వహించారు. 9500 మంది తల.. మెడ క్యాన్సర్ రోగులను పరీక్షించటంతో పాటు క్యాన్సర్ నుంచి బయటపడిన 15,700 మందిని సైతం అధ్యయనం చేసిన వారు.. నిత్యం కాఫీ.. టీ తీసుకుంటున్న వారిలో మెడ.. తల క్యాన్సర్ లక్షణాలు తగ్గుముఖం పట్టినట్లుగా గుర్తించినట్లు పేర్కొన్నారు.ఈ అధ్యయనం ప్రకారం అసలు కాఫీ.. టీ తాగని వారితో పోలిస్తే.. రోజుకు నాలుగైదు కప్పుల కాఫీ తీసుకునే వారిలో 17 శాతం క్యాన్సర్ కారకాలు తగ్గుముఖం పడతాయని.. రోజు మొత్తంలో ఎక్కువ కాఫీ తీసుకునే వారిలో నోటి క్యాన్సర్ లక్షణాలు 30 శాతం తక్కువగా ఉంటే.. గొంతు క్యాన్సర్ కారకాలు తెలిపారు.

# నాగర్‌కర్నూల్ జిల్లాలో విషాదం.. నీటి సంపులోపడి రైతు మృతి



**బిజినేపల్లి, జనవరి 5 :** ప్రమాదవశాత్తు నీటి సంపులోపడి ఓ రైతు మృతి చెందిన విషాదకర సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం వడ్డెమాన్ గ్రామంలో ఆదివారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వడ్డెమాన్‌కు చెందిన గుంటి బంగారయ్య(40) రోజు మాదిరిగానే తన మక్క పంటకు నీరు పారపెట్టేందుకు వెళ్లాడు. ఈక్రమంలో పొలంలో ఉన్న నీటి సంపులో కాలుజారిపడ్డాడు.ఎవరూ గమనించకపోవడంతో సంపులోనే మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై భార్య జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు వెల్లడించారు. బంగారయ్య మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# కాంగ్రెస్ అంటేనే మోసం, దగా : రసమయి బాలకిషన్



**మానకొండూర్ రూరల్, జనవరి 5:** ఆరో గ్యారంటీ అయిన రైతు బంధు కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని ఎలక్షన్ల ముందు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం పెట్టుబడి సాయం ఇవ్వాల్సిందేనని మానకొండూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలో పల్లెమీద చౌరస్తాలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు ఆధ్వర్యంలో రైతు భరోసాకు రూ.15 వేలు ఇవ్వాలని రైతుల తరపున నిరసన, ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రసమయి మాట్లాడుతూ ఇచ్చిన ప్రతి మాట, ప్రతి హామీని విస్మరిస్తున్నారని, కాంగ్రెస్ అంటేనే మోసం, దగా, నయవంచన అని మళ్లీ మళ్లీ నిరూపించుకున్నదని మండిపడ్డారు. ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి, ఇప్పుడు రూ.12 వేలు మాత్రమే ఇస్తామంటూ మాట మార్చడం సరికాదన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చేదాకా ప్రజల పక్షాన పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్ గౌడ్, శంకరపట్నం మండల అధ్యక్షుడు గంట మహిపాల్, తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు రావుల రమేష్, నియోజక వర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి : ఎమ్మెల్యే బండారి



**ఉప్పల్, జనవరి 5 :** సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ, వాటిని కాపాడుకోవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారంలోని అన్నపూర్ణకాలనీలో మున్నురుకాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ హాజరయ్యారు. ముగ్గులను పరిశీలించి, మహిళలను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీవాసులు, సంఘాల ప్రతినిధులు సమిష్టిగా కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు.
ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనులు పూర్తిచేస్తున్నామని చెప్పారు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్నానాగేశ్వర్‌రావు, నేతలు దేవులపల్లి యాదగిరి, రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పూరీలోని జగన్నాథ ఆలయంపై ఎగిరిన డ్రోన్.. కలకలం రేపిన ఘటన

**భువనేశ్వర్:** ఒడిశాలోని పూరీలో ఉన్న ప్రసిద్ధ జగన్నాథ ఆలయంపై డ్రోన్ ఎగిరింది. సుమారు అరగంట పాటు అక్కడ తిరిగింది. దీంతో ఈ సంఘటన కలకలం రేపింది. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు



చేస్తున్నారు. ఆదివారం ఉదయం తెల్లవారుజామున 4.10 గంటల సమయంలో పూరీలోని జగన్నాథ ఆలయంపై డ్రోన్ ఎగిరింది. దానికి అమర్చిన కెమెరాలో ఆలయాన్ని చిత్రీకరించింది.కాగా, నో ఫ్లైయింగ్ జోన్ ప్రాంతమైన జగన్నాథ ఆలయంపై డ్రోన్ ఎగురడం కలకలం రేపింది. భద్రతా లోపాలపై ఆందోళనకు దారి తీసింది. న్యాయ శాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ ఈ సంఘటనపై స్పందించారు. జగన్నాథ ఆలయంపై డ్రోన్ ఎగురవేయడం చట్టవిరుద్ధమని, ఆమోదయోగ్యం కాదని అన్నారు. భద్రతా ఉల్లంఘనకు పాల్పడిన వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరుగకుండా ఆలయం చుట్టూ ఉన్న నాలుగు వాచ్‌టవర్ల వద్ద 24 గంటలపాటు పోలీస్ సిబ్బందిని మోహరించే చర్యలు చేపడతామని అన్నారు.మరోవైపు పోలీసులు ఈ సంఘటనపై కేసు నమోదు చేశారు. దర్యాప్తు కోసం పోలీస్ బృందాలను ఏర్పాటు చేసినట్లు పూరీ ఎస్పీ వెల్లడించారు. ఎవరో యూట్యూబర్ ఈ చర్యకు పాల్పడి ఉండవచ్చుని అనుమానం వ్యక్తం చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india
News9India_
news9telugudaily

# ప్రియాంక గాంధీ చెంపల మాదిరిగా రోడ్లను నున్నగా చేస్తా.. బీజేపీ నేత వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఆగ్రహం



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో తర్వలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనున్న బీజేపీ అభ్యర్థి రమేష్ బిధురి వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. రానున్న ఎన్నికల్లో తాను గెలిస్తే కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా చెంపల మాదిరిగా తన అసెంబ్లీ నియోజకవర్గంలోని రోడ్లను నున్నగా చేస్తానని అన్నారు. ఈ నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్ మండిపడింది. ఢిల్లీ సీఎం అతిషిపై కల్కాజీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న రమేష్ బిధురి ఆదివారం ఒక కార్యక్రమంలో మాట్లాడారు. 'బీహార్ రోడ్లను హేమమాలిని చెంపల వలె నున్నగా చేస్తానని లాలూ యాదవ్ ఒకసారి ప్రస్తావించారు. కానీ ఆ వాగ్దానాన్ని నెరవేర్చడంలో ఆయన విఫలమయ్యారు. అయితే ఓఖ్లా, సంగమ్ విహార్‌లోని రోడ్లను మేం అభివృద్ధి చేశాం. అదే మాదిరిగా కల్కాజీలోని ప్రతి రహదారి ప్రియాంక గాంధీ చెంపల మాదిరిగా నున్నగా ఉండేలా చూస్తాం' అని అన్నారు.కాగా, బీజేపీ అభ్యర్థి రమేష్ బిధురి వ్యాఖ్యలపై కాంగ్రెస్ మండిపడింది. ఆ పార్టీ నాయకురాలు సుప్రియా శ్రీనాట్ ఘాటుగా విమర్శించారు. ఆయన వ్యాఖ్యలు సిగ్గుచేటని అన్నారు. బీజేపీ మహిళా వ్యతిరేక ఆలోచనకు ఇది నిదర్శమని ఆరోపించారు. 'ప్రియాంక గాంధీ గురించి రమేష్ బిధూరి చేసిన ప్రకటన సిగ్గుచేటు మాత్రమే కాదు, మహిళల పట్ల ఆయన అసహ్యకరమైన మనస్తత్వాన్ని కూడా చూపుతున్నది. తోటి ఎంపీపై పరుష పదజాలం వాడి ఎలాంటి శిక్ష అనుభవించని వ్యక్తి నుంచి ఇంకేం ఆశించాలి? బీజేపీ అసలు ముఖం ఇదే' అని ఎక్స్‌లో విమర్శించారు.

# భారీ బోర్డింగ్ పాస్ చూపించిన వ్యక్తి.. ఎయిర్‌పోర్ట్ సెక్యూరిటీ సిబ్బంది ఏం చేశాడంటే?



**న్యూఢిల్లీ:** ఒక విమాన ప్రయాణికుడు విభిన్నంగా వ్యవహరించాడు. బోర్డింగ్ పాస్‌ను పెద్ద పేపర్‌పై ప్రింట్ తీశాడు. ఎయిర్‌పోర్ట్‌లోని సెక్యూరిటీ సిబ్బందికి దీనిని చూపించాడు. ఇది చూసి అతడు షాక్ అయ్యాడు. అందులోని వివరాలు పరిశీలించేందుకు కాస్త ఇబ్బంది పడ్డాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. విమానంలో ప్రయాణించేందుకు ఒక వ్యక్తి ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నాడు. గేట్ వద్ద ఉన్న సెక్యూరిటీ సిబ్బందికి భారీ సైజులో ప్రింట్ చేసిన బోర్డింగ్ పాస్‌ను రెండు చేతుల్లో పట్టుకుని చూపించాడు. ఇది చూసి ఆ సెక్యూరిటీ అధికారి అయోమయం చెందారు. పెద్ద పేపర్‌పై ప్రింట్ చేసిన టిక్కెట్ వివరాలను సరిచూసుకునేందుకు కాస్త ఇబ్బందిపడ్డారు. బోర్డింగ్ పాస్‌ను ఇలా ప్రింట్ చేయాలని నీ స్నేహితులకు చెప్పవద్దని నవ్వుతూ అన్నారు.కాగా, ఈ వీడియో క్లిప్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. 'వారు ప్రింటింగ్ ప్రెస్‌లో పని చేస్తున్నారేమో' అని క్యాప్షన్ ఇచ్చారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. నెటిజన్లు కూడా ఫన్నీగా స్పందించారు. ఫ్రాంక్ చేసేందుకు లేదా సోషల్ మీడియాలో ప్రమోట్ అయ్యేందుకు ఆ వ్యక్తి ఇలా చేసి ఉంటాడని కొందరు పేర్కొన్నారు.మరోవైపు ట్రావెల్ కంపెనీ మేక్‌మైట్రిప్ కూడా ఈ వీడియో క్లిప్‌పై స్పందించింది. పేపర్‌ను సేవ్ చేయాలని సూచించింది. తమ ద్వారా కొనుగోలు చేసిన విమాన టిక్కెట్లను వాట్సాప్‌లో కూడా చూపించవచ్చని పేర్కొంది. మీ ప్రయాణం కంటే మీ జీవితం, అభిరుచి పెద్దవని ప్రశంసించింది.

# సమిష్టిగా ఉంటేనే సమస్యలు పరిష్కారం : ఎమ్మెల్యే మాధవరం



**బాలానగర్, జనవరి 5 :** సగరులకు అండగా ఉంటానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావ అన్నారు. ఆదివారం బాలానగర్ సగర సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సగర సంఘం వారు ఎల్లప్పుడు తనకు అండగా ఉంటారని సగరులకు ఎలాంటి ఆపద వచ్చినా తాను అండగా నిలుస్తానని ఆయన స్పష్టం చేశారు. 2025 సంవత్సరానికి గాను కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రూపొందించిన క్యాలండర్‌ను ఆవిష్కరించినట్లు ఆయన పేర్కొన్నారు.కొత్త సంవత్సరంలో సగరులు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. దినాదినాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

సగరులు సమిష్టిగా ఉండి ముందుకు సాగాలని సూచించారు. సమిష్టిగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు దిండు లోకేష్, జానకిరాం, ఆవుల రవి, గిరి సాగర్, రాజు సాగర్, అర్జున్, నాగరాజు, సురేందర్, గుంటి కృష్ణ, వెంకటలక్ష్మి, జయమ్మ, పూజ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఓయో సంచలన నిర్ణయం.. ఇకపై లవర్స్‌కు నో రూమ్స్!




**హైదరాబాద్ :**ఓయో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి పెళ్లికాని జంటలకు రూమ్స్ ఇవ్వకూడదని నిర్ణయించుకుంది. ఈ మేరకు చెక్ ఇన్ పాలసీలో కీలక మార్పులు తీసుకొచ్చింది.ఇకపై జంటలు ఓయోలో రూమ్ తీసుకోవాలంటే వారి పెళ్లి చెల్లుబాటు అయ్యే ఐడీ ప్రూఫ్‌ను సమర్పించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో అయినా.. ఆఫ్‌లైన్‌లో అయినా సరే రూమ్ బుక్ చేసుకునే సమయంలో తమ రిలేషన్‌షిప్‌ను నిర్ధారించే ఐడీ ప్రూఫ్‌ను సమర్పించాల్సి ఉంటుంది. సరైన ఐడీ ప్రూఫ్స్ లేకపోతే బుకింగ్స్‌ను తిరస్కరించాలని తమ పార్టనర్ హొటల్స్‌కు ఓయో సూచించింది.ఈ నిబంధన మొదట మీరట్‌లో ప్రయోగాత్మకంగా ప్రారంభం కానుంది. అక్కడ వచ్చే ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఈ చెక్‌ఇన్ పాలసీని మిగతా నగరాల్లో అమలు చేయనున్నారు.

# సిరి 'స్పై'.. రూ.814 కోట్ల దావాకు యాపిల్ రియాక్షన్




**న్యూఢిల్లీ:** ఐఅమెరికాలో మాత్రం అందుకు భిన్నంగా యాపిల్ సిరి మీద ఒక ఫెడరల్ కోర్టులో కేసు నమోదైంది.టెక్నాలజీ అంటూ మురిసిపోయే మనకు భిన్నంగా పశ్చిమ దేశాలకు చెందిన కొందరు ఆలోచిస్తుంటారు. అలాంటి వారి పుణ్యమా అని షాకింగ్ అంశాలు వెలుగు చూస్తుంటాయి. ఇప్పుడు చెప్పే ఉదంతం కూడా ఆ కోవకే చెందుతుంది. ప్రపంచ ప్రసిద్ధయాపిల్ సంస్థ తన వర్చువల్ అసిస్టెంట్ సిరి గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. సిరి.. సిరి.. అంటూ కమాండ్లు ఇచ్చేస్తూ.. దాని స్పందన చూసి ముచ్చట పడిపోయేటోళ్లను వేలాది మందిని చూస్తాం. కానీ.. అమెరికాలో మాత్రం అందుకు భిన్నంగా యాపిల్ సిరి మీద ఒక ఫెడరల్ కోర్టులో కేసు నమోదైంది.దీని సారాంశం ఏమంటే.. అనుమతి లేకుండానే 'సిరి'.. మైక్రో ఫోన్ సంభాషణలను రికార్డు చేసిందని.. ఆ సమాచారాన్ని ఇతరులతో (ప్రకటన సంస్థలు.. లేదంటే ప్రైవేటు సంస్థలు) పంచుకునే అవకాశం ఉందని ఆరోపించింది. అనుమతి లేకుండా ఇలా చేయటం చట్టవిరుద్ధమని పేర్కొంటూ.. ఇందుకు పరిహారం చెల్లించాల్సిందేనని యాపిల్ పై కేసు వేశారు. సిరి.. స్పైగా మారిందని.. ఐఫోన్లు.. ఇతర డివైజ్ ల యూజర్లపై సిరి నిఘా పెట్టినట్లుగా సదరు కేసులో ఆరోపించారు.ఇది వినియోగదారుల ప్రైవసీకి.. వారి నమ్మకాన్ని యాపిల్ వమ్ము చేయటమేనని పేర్కొంది. ఈ కేసును ధ్రువీకరించిన యాపిల్.. అందులో పేర్కొన్న అంశాల్ని మాత్రం ఖండించింది. యూజర్ ప్రైవసీ విషయంలో తాము కమిట్ మెంట్ తో ఉన్నట్లుగా పేర్కొంది. అదే సమయంలో ఈ కేసును సెటిల్ చేసుకోవాలనే ఉద్దేశంతో పిటిషనర్ దారు పేర్కొన్నట్లుగా పరిహారం చెల్లించేందుకు సిద్ధమవుతూ.. 95 మిలియన్ డాలర్ల(మన రూపాయిల్లో చెప్పాలంటే దగ్గర దగ్గర రూ.814 కోట్లు) ను చెల్లించేందుకు అంగీకరిస్తున్నట్లుగా పేర్కొంది.అయితే.. ఈ సెటిల్ మెంట్ కు సంబంధించిన పిటిషన్ ఈ వారం మొదట్లో ఫెడరల్ కోర్టులో దాఖలు చేశారు. దీన్ని న్యాయమూర్తి ఓకే చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఈ కేసు పరిష్కారమైతే.. 2014 సెప్టెంబరు నుంచి 2022 చివరకు వరకుయాపిల్ సిరి ఎనేబుల్డ్ పరికరాలు కలిగి ఉన్న లేదంటే వాటిని కొనుగోలు చేసిన యూజర్ల (అమెరికాలో మాత్రమే)కు ఈ సెటిల్ మెంట్ మొత్తాన్ని షేర్ చేస్తారని చెబుతున్నారు. మరి.. అవుతుందో చూడాలి.

# పదేళ్ల మోడీ జమానాలో జరుగుతున్నదేంటి?

## గడిచిన పదేళ్లలో అయితే.. ఈ తీరులో మరింత తేడా కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది

**న్యూఢిల్లీ:** ఏడాదికి మూడుసార్లు నిర్వహించే పార్లమెంటు సమావేశాలకు సంబంధించి.. అంతకంతకూ తగ్గుతున్నచర్చల సారం ఆందోళనకు గురి చేస్తుందని చెప్పాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం పార్లమెంట్ కు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం ఉంది. గడిచిన రెండు దశాబ్దాలుగా ఆ తీరులో మార్పు వచ్చింది. గడిచిన పదేళ్లలో అయితే.. ఈ తీరులో మరింత తేడా కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. దీంతో.. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా అరుపులు.. కేకలు.. దూషణలు.. తోపులాటలే తప్పించి.. లోతైన చర్చలు.. చట్టాలుగా చేసే అంశాలపై వాదనలు లాంటివి అంతకంతకూ తగ్గుతున్న దుస్థితి.ఇందుకు 18వ లోక్ సభ శీతాకాల సమావేశాలే నిదర్శనంగా చెప్పాలి. పార్లమెంట్ సమావేశాల్లో అత్యంత కీలకమైనది ప్రశ్నోత్తరాల సమయం.

ఇది నానాటికి తగ్గిపోతోంది. ఇక్కడో విషయాన్ని ప్రస్తావించాలి. పార్లమెంట్ బిజినెస్ లో ఇతర అంశాల కోసం అదనపు గంటలు పని చేసే వెసులుబాటు ఉంటుంది కానీ ప్రశ్నోత్తరాలు వాయిదా పడితే ఆ టైంను పొడిగించరు. అందుకే.. ప్రశ్నోత్తరాల సమయాన్ని సభ్యులు నూటికి నూరు శాతం వినియోగించాల్సిన అవసరం ఉంది.

బ్యాడ్ లక్ ఏమంటే.. ప్రశ్నోత్తరాల టైం తగ్గిపోతోంది. 16వ లోక్ సభలో ప్రశ్నోత్తరాల కోసం నిర్దేశించిన వ్యవధిలో కేవలం 77 శాతం.. అదే విధంగా రాజ్యసభలో 44 శాతమే వినియోగించటం చూస్తే.. విలువైన సమయం ఎలా వృధా అవుతుందన్న విషయం అర్థమవుతుంది. ప్రశ్నోత్తరాల టైంను కొత్తగా ఎన్నికైన సభ్యులు ఎక్కువగా వినియోగించుకుంటారు. ఇంత పెద్ద దేశంలో తాము ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలకు సంబందించిన



ప్రశ్నలు వేసి వాటికి జవాబులు ఆశిస్తారు. ప్రశ్నోత్తరాల టైం రద్దు అయితే.. సభ్యులు తమకు ఉన్న విలువైన అవకాశాన్ని కోల్పోతారన్నది వాస్తవం.మన పార్లమెంట్ వ్యవస్థలో.. నానాటికి చర్చలుజరిగే తీరు తగ్గుతుంది. దీన్ని అధికార పక్షం వారు ఒకలా.. విపక్షాలు మరోలా వ్యవహరిస్తున్నాయి. మొత్తంగా సభను సజావుగా జరిపే కన్నా.. తమ రాజకీయ బలాన్నిప్రదర్శించే వేదికలుగా పార్లమెంట్ ను మార్చేసుకోవటం అంతకంతకూ ఎక్కువ అవుతోంది. ఈ ధోరణి మోడీ అధికారంలో ఉన్న పదేళ్లలో మరింత ఎక్కువైందన్న విమర్శ ఉంది.తాజాగా ముగిసిన శీతాకాల సమావేశాల్నే తీసుకుంటే.. రాజ్యసభ ఛైర్మన్.. ఉప రాష్ట్రపతి జగ్ దీప్ ధన్కడ్ పై విపక్షం అవిశ్వాస తీరమానం ప్రవేశ పెట్టటానికి ఇచ్చిన నోటీసును డిప్యూటీ ఛైర్మన్ తిరస్కరించటంతోగందరగోళ పరిస్థితి నెలకొంది. దీంతో రాజ్యసభ వాయిదా పడింది. కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను అవమానించారంటూ విపక్ష సభ్యులు గందరగోళాన్ని క్రియేట్ చేయటమే కాదు.. చివరకు అధికార.. విపక్షాల మధ్య తోపులాటలు.. ముష్టిఘాతాల వరకు వెళ్లటం చూస్తే.. పార్లమెంట్ సభలు ప్రజల సమస్యల మీద చర్చ జరగటానికా? అధికార.. విపక్షాల బలాన్ని ప్రదర్శించేందుకా అన్నది ప్రశ్నగా మారింది.సభను సజావుగా జరిపేందుకు అధికారపక్షం కాస్త తగ్గటం.. అదే సమయంలో విపక్షాలు హుందాగా వ్యవహరించటం తగ్గిపోయింది. దీంతో.. సభా సమయంలో అనూహ్య పరిణామాలకు వేదికగా మారుతోంది. నిజానికి శీతాకాల పార్లమెంట్ సమావేశాలకు భారీ ఎజెండానే సిద్ధం చేశారు. మొత్తం 16 బిల్లులు ప్రవేశ పెట్టి.. మెజార్టీ బిల్లుల్ని ఆమోదించాలని భావించారు. కానీ.. విమానయాన రంగానికి సంబంధించిన భారతీయ వాయుయాన్ విధేయక్ 2024 బిల్లు ఒక్కటి మాత్రమే ఉభయ సభల ఆమోదం పొందింది.దేశ ఎన్నికల స్వరూపాన్ని మార్చేసే జమిలి ఎన్నికలకు సంబంధించి 129వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశ పెట్టి దాన్ని జేపీసీకి పంపారు. దేశ ప్రయోజనాలకు అవసరమైన అంశాల విషయంలో సభ ఏకాభిప్రాయానికి రావాల్సి ఉండగా.. కీలక అంశాలపైకూడా అధికార.. విపక్షాలు ఒక తాటి మీదకు రాలేని పరిస్థితి. ఈ విషయంలో అందరికి పెద్దన్నలా వ్యవహరించాల్సిన మోడీ.. ఆ పాత్రను పోషించే విషయంలో అడ్డంగా ఫెయిల్ అయ్యారన్న విమర్శ వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే.. ఈ తీరు మారాలి. అందుకు ప్రభుత్వమే నడుం బిగించాలి. అందరిని కలుపుకుపోయేలా సంకేతాలు ఇవ్వటం.. పార్లమెంట్ లో సజావుగా చర్చలుజరగటానికి అవసరమైన కసరత్తు తెర వెనుక కూడా సమర్థంగా సాగాలి. లేదంటే.. విలువైన ప్రజాధనం వేస్టు కావటమే కాదు.. చర్చలు ప్రజలకే నష్టం కలిగిస్తుందన్న విషయాన్ని మర్చిపోకూడదు.

# వారిద్దరి మాటలు చూస్తుంటే.. కడుపు తరుక్కుపోతోంది

**వరంగల్, జనవరి 05:** ఎన్ని ఇబ్బందులున్నా.. రైతులకు తాము రుణ మాఫీ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. రూ. లక్ష రుణ మాఫీ చేయ లేని వాళ్లు కూడా మాట్లాడుతున్నారంటూ బీఆర్ఎస్ నేతలపై ఆయన మండిపడ్డారు. ఆదివారం వరంగల్‌లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తాము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి బీఆర్ఎస్ నేతలు ఓర్వ లేక పోతున్నారన్నారని మండిపడ్డారు.ప్రతీ అసెంబ్లీ నియోజక వర్గానికి 3,500 ఇళ్లకు తగ్గకుండా ఇస్తామని ఆయన ప్రకటించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12 వేల ఇస్తామన్నారు. బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసినా తమ పథకాలు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఆపబోమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ గత 10 ఏళ్లలో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు.



ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే రూ. లక్ష రుణమాఫీ సైతం చేయ లేక పోయారని మండిపడ్డారు. బీఆర్ఎస్ రూ.7 లక్షల అప్పు చేసి కూడా రుణమాఫీ చెయ్య లేక చేతులు ఎత్తేసిందని ఎద్దేవా చేశారు. తాము ఇచ్చిన హామీలను నిబద్ధతతో కచ్చితంగా అమలు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రూ. 2 లక్షల లోపు ఉన్న రైతులకు రుణ మాఫీ కాకపోతే తప్పకుండా చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు, కేటీఆర్‌లు అడ్డగోలుగా మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిద్దరి మాటలు చూస్తుంటే.. కడుపు తరుక్కుపోతుందని వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా 56 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇక రైతులకు బోనస్ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. కానీ ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీ.. తన సోషల్ మీడియాతోపాటు తన పత్రికలో విషప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు.ప్రతి ఎకరాకు ఎలాంటి షరతులు లేకుండా తమ ప్రభుత్వం రైతు భరోసా ఇస్తుందని ప్రకటించారు. ఈ ఏడాది జనవరి 26వ తేదీన నుంచి రైతు భరోసా పంపిణీ చేస్తామన్నారు. ఎవరు అడ్డు పడిన.. ఎన్ని కుట్రల చేసిన రైతు భరోసా పథకాన్ని మాత్రం అమలు చేసి తీరుతామని చెప్పారు. రైతుల పక్షానే తమ ప్రభుత్వం నిలబడుతోందన్నారు. కాంగ్రెస్ చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కార్యకర్తలకు ఈ సందర్భంగా భట్టి విక్రమార్క్ పిలుపు నిచ్చారు.

# రేవంత్ ప్రభుత్వంపై ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంచలన ఆరోపణలు

**హైదరాబాద్:** రేవంత్ ప్రభుత్వం ప్రజాఆకాంక్షలకు వ్యతిరేకంగా పని చేస్తోందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. శనివారం కేబినెట్ తీసుకున్న నిర్ణయాలు నిరాశపరిచాయని అన్నారు. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు కేబినెట్ నిర్ణయాలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వానికి అసలు స్పష్టత లేదని మండిపడ్డారు. పెన్షన్ పెంపు, ఆరు గ్యారంటీలను పట్టించుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. (ఆదివారం) హైదరాబాద్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ అవినీతి చర్యలపై దాటవేత ధోరణిని రేవంత్ ప్రభుత్వం అవలంభిస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌ది దూప్ ఫైట్ అని సెటైర్లు గుప్పించారు. తాను లేవనెత్తిన పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించకపోవడం ప్రభుత్వం తప్పు చేసిందనే దానికి నిదర్శనమని ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు.హెటిరో స్కాంలో కోట్లాది రూపాయలు చేతులు మారాయని ఆరోపించారు. సివిల్ సప్లై అక్రమాలపై ఆధారాలు బయట పెట్టినా రేవంత్ ప్రభుత్వం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ తప్పు ఒప్పుకుంటున్నారా అని నిలదీశారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కంపెనీ వ్యవహారంలో ఇప్పటికైనా కళ్లు తెరవాలని అన్నారు. సీఎం రేవంత్ నియోజకవర్గం కొడంగల్ లిఫ్ట్ టెండర్లు గోల్‌మాల్ సంగతేంటని ప్రశ్నించారు. ఈ అన్ని అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్తాం.. పోరాడుతాం ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఏలేటి మహేశ్వర్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు.ఆ ఫ్లైఓవర్‌కు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ పేరు పెట్టాలి: రాజాసింగ్‌ఆరంఘర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. జూ పార్క్ నుంచి ఆరాంఘర్ చౌరస్తా వరకు కొత్తగా కట్టిన ఫ్లై ఓవర్ ప్రారంభం కార్యక్రమం రేపు ఉందని చెప్పారు. మొత్తం ఫ్లై ఓవర్ పైన ఎంఐఎం జెండాలు, బ్యానర్లు పెట్టారని మండిపడ్డారు. ఈ ఫ్లైఓవర్ రూ.800 కోట్లతో కట్టారని అన్నారు. ఈ ఫ్లై ఓవర్‌కు ఎంఐఎం సపరేట్ ఫండ్ ఏమైనా ఇచ్చిందా? అని నిలదీశారు. అన్ని బ్యానర్లు, పోస్టర్లు తొలగించాలని తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రిక్వెస్ట్ చేస్తున్నానని అన్నారు. ఓవైసీ పేరుపైన ఈ ఫ్లైఓవర్ పెడతారంట అని ఆరోపించారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ పేరును ఈ ఫ్లై ఓవర్‌కు పెట్టాలని కోరారు.



# భవిష్యత్ యువతదే

**- సిద్దిపేట అభివృద్ధికి అడ్డుపడుతున్న కాంగ్రెస్**
**- కాంగ్రెస్ అన్యాయాలను యువత ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
**- హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్ ను వదిలిపెట్టే ప్రసక్తే లేదు**
**- తన్నీరు హరీశ్ రావు**
**- సిద్దిపేటలో నంగునూరు మండల యువజన విభాగం నాయకుల సమావేశం**



**సిద్దిపేట, జనవరి 5**

భవిష్యత్ యువత దేనని, యువత రాజకీయాల్లో ముందు వరుసలో ఉండాలని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు పిలుపునిచ్చారు. ఆది వారం సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో నంగునూరు మండల యువ జన విభాగం నాయకులతో మాజీ మంత్రి హరీశ్ రావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో పరుగులు పెట్టిన సిద్దిపేట.. ఏడాదిలో అభివృద్ధి ఏడారిగా మారిందని ప్రభుత్వంపై మండి పడ్డారు. మాయ మాటలు చెప్పి అధికారం లో వచ్చిన కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట ప్రజలపై కక్ష సాదిస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సిద్దిపేట ప్రగతిలో పరుగులు పెట్టిందన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలో మాటలు కోటలు, చేతల్లో ఎగవేతలు, కోతలని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్ని బంద్ చేశారని, ఆరు గ్యారంటీ లు అటకెక్కించారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన పనులు రద్దు చేయడం, మధ్యలో పనులు ఆపడం సిద్దిపేట ప్రజల పట్ల కక్ష సాదించడం ఎందుకు అని హరీశ్ రావు ప్రశ్నించారు. శిల్పారామం, రంగనాయక సాగర్ టూరిజం, ఆసుపత్రి,రోడ్లు ఇతర ఎన్నో పనులు అర్థాంతరంగా అపారని, కొత్తవి ఇవ్వక పొగ పాతవి ఆపడం ఎంత వరకు సమంజసం అని అగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా కాంగ్రెస్ ప్రజా పాలన అని ప్రశ్నించారు.

సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ కి ప్రజా ప్రయోజనాలు పట్టవా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాది లో సిద్దిపేట కు ఏ ఒక్క మంచి పని చేశారో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పాలన్నారు. సిద్దిపేట ప్రజల కొరకు అభివృద్ధి పనులు జరిగే వరకు పోరాటం చేస్తానని అన్నారు. గత ప్రభుత్వంలో సిద్దిపేటలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని యువతకు సూచించారు. వచ్చేది బీఆర్ఎస్ పార్టీయేనని, యువతకు సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు.



## పత్రికలు ప్రజల పక్షాన పోరాడాలి

**- మాజీ మంత్రి హరీశ్ రావు - పలు పత్రికల క్యాలెండర్లు ఆవిష్కరణ**





**సిద్దిపేట, జనవరి 5**

పత్రికలు ప్రజల పక్షాన పోరాడాలని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ తెలుగు దిన పత్రిక ల 2025 నూతన సంవత్సర క్యాలెండర్స్ ను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవిష్కరించారు. ప్రజాత ంత్ర, ఆంధ్రపభ, మనం, స్వతంత్ర న్యూస్ ఛానల్ లకు సంబందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,పాల సాయిరాం,తిరుమల్ రెడ్డి,సుమన్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,మహీపాల్, జర్నలిస్టు నాయకులు సంజీవ రెడ్డి,రంగధాంపల్లి శ్రీను, సత్యనారా యణరెడ్డి,యాదవరెడ్డి,మల్లారెడ్డి,జైపాల్‌రెడ్డితదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాలి

**- విద్యార్థుల సంక్షేమానికి కాంగ్రెస్ కృషి**
**- మెనూ ప్రకారం భోజనం అందించాలి**
**- మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**
**- హుస్నాబాద్ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో మంత్రి ఆకస్మిక తనిఖీ**
**- విద్యార్థులతో కలిసి మంత్రి భోజనం**





**సిద్దిపేట, జనవరి 5**

విద్యార్థులు దూర ప్రాంతాల నుంచి వచ్చి చదువుకుంటున్నారని, వారిని జాగ్రత్తగా చూసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలు పెంచిన తరువాత హాస్టల్ లలో అమలవుతున్న కామన్ డైట్ పై ఆరా తీశారు. ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిన తరువాత తమకి నాణ్యమైన ఆహారం



అందుతుందని కామన్ డైట్ లో మంచి ఆహారాన్ని అందిస్తున్నారని ప్రభుత్వానికి విద్యార్థినులు ధన్యవా దాలు తెలిపారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ మెనూ లో ఎక్కడ ఇబ్బంది రావద్దని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు పరీక్షలు చేయాలని, కుటుంబాన్ని వదిలి వచ్చి దూరంగా చదువుకుంటున్న వారికి తల్లిదండ్రుల మాదిరిగా జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. విద్యా ర్థినులు ఇంటర్మీడియట్ ఉన్న మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను డిగ్రీ వరకు అప్ గ్రేడ్ చేయాలని కోరారు. వారికున్న పలు సమస్యల పై మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే మైనారిటీ సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీ తాఫ్సిర్ ఇక్బాల్, ముఖ్యమంత్రి సెక్రటరీ షానవాజ్ కాసిం లతో విద్యార్థినులతో మాట్లాడించారు. విద్యార్థినులు చదువుల్లోనే కాదు క్రీడలు, సైన్స్ ఇన్నోవేషన్ లోనూ రాణించాలన్నారు. ఇటీవల సిఎం కప్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన బాలికలను అభినందించారు.

# ప్రజల పక్షాన పోరాడేది ఎర్ర జెండానే




**- ప్రజా సంఘాలే సీపీఐకి పట్టుకొమ్మలు**
**- పార్టీ బలోపేతానికి నాయకులు కృషి చేయాలి**
**- సీపీఐ జాతీయ నాయకులు చాడ వెంకట్ రెడ్డి**
**- సిద్దిపేటలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రజా సంఘాల సంయుక్త సమావేశం**

**సిద్దిపేట, జనవరి 5**

ప్రజల పక్షాన పోరాడే ఏకైక పార్టీ ఎర్ర జెండా పార్టీయేనని సీపీఐ జాతీయ నాయకులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. ఆదివారం సిద్దిపేటలోని ఎడ్ల గురువారెడ్డి భవన్ లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రజా సంఘాల సంయుక్త సమావేశం జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీకి ప్రజా సంఘాలే ప్రధాన పట్టుకొమ్మలని అలాంటి ప్రజా సంఘాల బలోపేతమే లక్ష్యంగా పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. సీపీఐ వందేళ్ల ఉద్యమ చరిత్రలో పేద,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి ఎన్నో విజయాలు సాధించడం జరిగిందన్నారు. వర్గ దోపిడికి వ్యతిరేకంగా కార్మిక,కర్షక, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ముందుండి పోరాటాలు నిర్వహించేది ఎర్రజెండా పార్టీయేనని ఆయన అన్నారు. భారతదేశంలో మొట్టమొదటగా ప్రజా సంఘాలను ఏర్పాటు చేసిందని, కార్మికులః కోసం ఏఐటీయూసీని, విద్యార్థుల కోసం అఖిల భారత విద్యార్థి సమాఖ్య, యువజనుల కోసం అఖిల భారత యువజన సమాఖ్య, మహిళల కోసం భారత జాతీయ మహిళా సమాఖ్య, రైతుల కోసం అఖిల భారత కిసాన్ సభ, వ్యవసాయ కూలీల కోసం భారత్ కేక్ మజ్దూర్ యూనియన్, కళాకారుల కోసం ఇఫ్టా ఇలా అనేక రకాల సంఘాల ఏర్పాటు చేసి అన్ని రంగాల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు పోరాటాలు నేటికీ నిర్వహిస్తుందని అన్నారు. పార్టీ అభ్యున్నతి కోసం, బలోపేతం కోసం ప్రజా సంఘాల నిర్మాణం బలంగా ఉండాల్సిన అవసరం ఉన్నదని, అందుకోసం ప్రజా సంఘాల బాధ్యులు నిరంతరం శ్రమించాలని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని ప్రజా సంఘాల నిర్మాణం చేయడం కోసం గ్రామ స్థాయి నుండి మండల, జిల్లా స్థాయిలో సభ్యత్వం, కమిటీలు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ కార్యవర్గ సభ్యులు గడిపే మల్లేష్, కిష్టపురం లక్ష్మణ్, కనుకుంట్ల శంకర్, యెడల వనేశ్, అందే అశోక్, పోతిరెడ్డి వెంకటరెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్దన్, సంగెం మధు, రామగళ్ల నరేశ్, వేల్పుల ప్రసన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# దరఖాస్తు లేకుండానే "భరోసా"...



**హైదరాబాద్ : జనవరి 5,** పంటల సాగుతో సంబంధం లేకుండా సాగుకు యోగ్యమైన భూములన్నింటికీ రైతుభరోసా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. పెట్టుబడి సాయం కోసం రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించరు. రాష్ట్రంలో సాగు యోగ్యమైన భూములు ఎన్ని ఉన్నాయో అన్నింటికీ రైతు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. సాగు భూములు ఎన్ని ఎకరాలు అనేది తేల్చేందుకు వ్యవసాయ, రెవెన్యూ శాఖల సమన్వయంతో పది రోజుల్లో సర్వే పూర్తి చేయాలని నిర్ణయించారు. రైతు భరోసాపై చర్చ సందర్భంగా గతంలో రైతుబంధు కింద 1.53 కోట్ల ఎకరాలకు సాయం అందిందని, అందుకు అయిన ఖర్చు రూ.7,665 కోట్లు అని లెక్క తేలింది. ప్రస్తుతం కొండలు, గుట్టలు, లేఅవుట్లు, సాగునీటి ప్రాజెక్టుల కోసం సేకరించిన భూములను తొలగించి రైతుభరోసా ఇవ్వాలని నిర్ణయించారు.. ఇలాంటి భూములు పది శాతం ఉంటాయని ప్రభుత్వ అంచనా... ఇవి పోనూ సాగుభూములు సుమారు 1.38 కోట్ల ఎకరాలు ఉంటాయని ఇందుకు రైతు భరోసా కింద సుమారు రూ.8,300 కోట్లు అవసరపడతాయని శనివారం జరిగిన మంత్రి మండలి సమావేశంలో అంచనా వేశారు. ఈ మొత్తాన్ని జనవరి 26 నుంచి దశల వారీగా రైతుల ఖాతాల్లో వేయనున్నారు. ఐటీ, ప్రభుత్వ ఉద్యోగులకు మినహాయింపు అనేది లేకుండా సాగులో ఉన్న అన్ని భూములకు పథకాన్ని వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతు కూలీల విషయంపైనా మంత్రి మండలిలో చర్చ జరిగింది. ఉపాధి హామీ పథకం కింద నమోదు చేసుకున్న భూమిలేని కూలీలందరినీ ఈ పథకానికి అర్హులుగా గుర్తించాలని, ఇలాంటి వారు రాష్ట్రంలో 10 నుంచి 12 లక్షల మంది ఉంటారని అంచనా వేశారు. వీరికి ఒక విడతలో రూ.6 వేల చొప్పున, రెండు విడతల్లో ఏడాదికి రూ.12 వేలు ఇవ్వనున్నారు. మరోవైపు రేషన్ ద్వారా సన్నబియ్యం ఇవ్వడాన్ని త్వరలోనే అమల్లోకి తీసుకువచ్చే అంశంపైనా చర్చ జరిగినట్లు తెలిసింది. ఫిబ్రవరి లేదా మార్చిలో ఈ సన్నబియ్యం ఇవ్వడం ప్రారంభించాలని నిర్ణయించారు.

**ఈ ఏడాది ఎలాంటి ఆంక్షలు లేకుండానే :** రైతు భరోసా అంశంపై గతంలో రూ.10 వేలు ఉండగా దాన్ని రూ.2వేలు పెంచి రూ.12వేలు చేయడంపై చర్చ జరిగింది. రూ.14 వేలు ఇవ్వాలా? రూ.15 వేలు ఇవ్వాలా? అనే చర్చలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడ్డాక రాబోయే సంవత్సరాల్లో పెంచేలా చర్చ జరిగినట్లు తెలిసింది. ఈ ఏడాదికి అయితే ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రైతు భరోసా పథకాన్ని వర్తింపజేయాలని మంత్రి మండలి నిర్ణయించింది.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు



**హనుమకొండ జిల్లా : ఆత్మకూర్. జనవరి 5.** పరకాల పట్టణ కేంద్రంలోని మయూరి గార్డెన్లో ఆదివారం రాజీవ్ గాంధీ మెమోరియల్ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 2025 ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరాటే పోటీలకు నిర్వహిస్తున్న నిర్వాహకులను, వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన క్రీడాకారులను ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థులకు విద్యతో పాటు వ్యాయామం ఆత్మ రక్షణ క్రీడల్లో ప్రవేశం ఎంతైనా అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని అన్నారు. యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు, మానసిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు.

## రామగిరి ఖిల్లా ను అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేస్తాం - - మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**మంథని / పెద్దపల్లి, చేరాలరవీందర్ నేత, జనవరి -05( న్యూస్ 9):** పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలం :

రాముడు నడిచిన నేలగా పేరుగాంచిన రామగిరి కిల్లాను అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం మంథని డివిజన్ పరిధిలోని మండలాల్లో పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామగిరి ఖిల్లా ను అభివృద్ధి చేయడం కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి మన జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా ఐదు కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. బేగంపేట, రత్నాపూర్ గ్రామాల నుండి రామగిరి ఖిల్లా కు ఇరువైపులా రోడ్లు అభివృద్ధి చేయడం కొరకు, రామగిరి ఖిల్లా పై మౌలిక వసతులు కల్పించడం కొరకు ఈ నిధులను కేటాయించినట్లు తెలిపారు. రామగిరి ఖిల్లా పై ఎన్నో ఔషధ మొక్కలు ఉన్నాయని, శ్రీరాముడు నడిచిన నేల గా ప్రసిద్ధి అని ఇలాంటి పుణ్యక్షేత్రాన్ని అన్ని హంగులతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రామగిరి క్షేత్రాన్ని అభివృద్ధి చేయడం కొరకు ప్రణాళికలు సిద్ధం చేసి నిధులు మంజూరు కొరకు కృషి చేస్తామని తెలిపారు.

## మహాలక్ష్మి, దత్తాత్రేయ దేవాలయంలో ప్రత్యేక పూజలు...

### ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**మంథని, చేరాలరవీందర్, జనవరి -05( న్యూస్ 9):** మంథని పట్టణం లో మహాలక్ష్మి అమ్మవారు, దత్తాత్రేయ స్వామి దేవాలయంలలో ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. నియోజకవర్గం, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో అందరు బాగుండాలని ఆ దేవతమూర్తులను కోరుకున్నట్లు తెలిపారు.

# సహా చట్టం బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి

**- సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ జిల్లా సమావేశం**
**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్**
**- ఎంసిఆర్ హెచ్ఆర్డి ట్రేట్కనర్ అష్రఫ్**



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా :** కాగజ్నగర్ కేంద్రంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్, ఎంసిఆర్ హెచ్ఆర్డి ట్రేట్కనర్ అష్రఫ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని సూచించారు. సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజలకు రాజ్యాంగబద్ధంగా వచ్చిన వజ్రాయుధమని అన్నారు. సహ చట్టం ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత జవాబుదారితనం ఉద్దేశంతో రావడం జరిగిందన్నారు. సహ చట్టాన్ని స్వలాభ ప్రయోజనాల కొరకు ఉపయోగించుకోరాదని తెలిపారు. సహ చట్టం ఉద్దేశం కొరకు, సొసైటీ నియమ నిబంధనల ప్రకారం సహ చట్టంపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాల్లో సమాచార బోర్లు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్ర సమాచార కమిషన్ ను త్వరగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సమాచార కమిషన్ లేకపోవడంతో పిఐఓ, మొదటి అప్పిలేట్ అధికారి దరఖాస్తుదారులకు సరైన సమాచారం అందించడం లేదన్నారు. దీనితో సహ చట్టం అమలు కుంటు పడుతుందని అన్నారు. ప్రజలకు సహ చట్టంపై విశ్వాసం సన్నగిల్లే అవకాశం ఉందని అన్నారు. ప్రభుత్వ అధికారుల సమన్వయంతో సహ చట్టంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సొసైటీ సభ్యులకు సూచించారు. ఎంసిఆర్ హెచ్ఆర్డి ట్రేట్కనర్ అష్రఫ్ మాట్లాడుతూ సహ చట్టంలోని సెక్షన్





3 ప్రకారం ప్రతి ఒక్క దేశ పౌరుడు సమాచారం తెలుసుకునే హక్కు ఉందన్నారు. సెక్షన్ 6(1) ప్రకారం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. సెక్షన్ 4 (4) ప్రకారం స్థానిక అధికార భాషలో సమాచారం పొందవచ్చు అన్నారు. సెక్షన్ 19 (1) ప్రకారం మొదటి అప్పీల్ చేసుకోవచ్చని, సెక్షన్ 19 (3) ప్రకారం రెండవ అప్పీల్ రాష్ట్ర సమాచార కమిషన్ కు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ జిల్లా అధ్యక్షులు కబీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగారి ప్రవీణ్, జిల్లా సహాయ కార్యదర్శి లింగయ్య, జిల్లా మీడియా కన్వీనర్ రాజలింగు, జిల్లా యూత్ కన్వీనర్ కిరణ్ కుమార్, కాగజ్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ మాదాసు నాగేష్, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ రవిదాస్, బెజ్జూరు మండల కార్యదర్శి మహేష్, సభ్యులు రవీందర్, సంతోష్ పాల్గొన్నారు.

## రైతుకు సంబంధించిన ఏ విషయంలో నైనా రాజీ లేకుండా ప్రభుత్వం ముందుకు పోతుంది

### రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.



**మంథని, చేరాలరవీందర్ నేత, జనవరి -05( న్యూస్ 9):** ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ మంథని ముత్తారం మండల కేంద్రం నుండి మంథని వరకు 60 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు నిర్మాణ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఆర్%డ% బీ అధికారులను ఆదేశించారు. నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో రైతులకు 21 వేల కోట్లతో రుణమాఫీ చేయడం జరిగిందని, సన్నాలకు క్వింటల్ కు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, ఈనెల 26 జనవరి నుండి రైతులకు రైతు భరోసా పథకం ప్రారంభించడం జరుగుతుందని వెల్లడించారు. రైతులకు సంబంధించిన రైతు బోనస్ను మర్చిపోయారని ప్రతిపక్షాలకు చెందినవారు రైతులను అయోమయంలో గురిచేసి పబ్బం గడుపుతున్నారని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు గత ప్రభుత్వం విచ్ఛిన్నం చేసిందని ఇప్పుడు ఒక ప్రణాళిక ప్రకారం ఆర్థిక వ్యవస్థను మెరుగుపరుచుకుంటూ మేము ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని మరోసారి తెలిపారు. ఓడేడు మానేరు నదిపై గత ప్రభుత్వ హయాంలో వంతేన నిర్మాణం మొదలుపెట్టిన నిర్మాణంలో జాప్యం చేసి నాసిరకం నిర్మాణం చేపట్టడం వల్ల గాలి వానకే బ్రిడ్జిపై ఉన్న గేడర్లు కూలిపోయాయని, ఆ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టులు, డ్యాములు కూలిపోయాయని కానీ మరోసారి ఓడేడు మానేరు నదిపై వంతెనను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేశామని టెండర్లు పూర్తయి కాంట్రాక్టర్ పనులు మొదలుపెట్టారని, ఇంజనీరింగ్ అధికారులు బ్రిడ్జి నిర్మాణం నాణ్యతతో, సరైన సమయంలో పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు. ఈ కార్యక్రమం లో కాంగ్రేస్ పార్టీ నాయకులు, మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మూడు లక్షల ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్పు

### అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**మంథని / పెద్దపల్లి / ధర్మారం, చేరాలరవీందర్ నేత, జనవరి -05( న్యూస్ 9):**

పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని నరసింహులపల్లి గ్రామానికి చెందిన లైసెట్టి లక్ష్మి అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఎం.ఎన్.జే ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రభుత్వ విప్పు లక్ష్మణ్ కుమార్ కు తెలుపగా వెంటనే స్పందించి వైద్య ఖర్చుల నిమిత్తం మూడు లక్షల ఎల్ఓసి మంజూరు చేయించినారు. ఎల్ ఓ సి పత్రాలను ధర్మపురి క్యాంప్ కార్యాలయం లో లక్ష్మి కుటుంబ సభ్యులకు అందజేశారు. లక్ష్మి కుటుంబ సభ్యులు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లా నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త నరసింహులు, గాండ్ల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు

### - 3 దుంగలు స్వాధీనం




**తిరుపతి,జనవరి 5 (న్యూస్ 9 ప్రతినిధి ప్రవీణ్)** తిరుపతి జిల్లా,రేణిగుంట మండలం,మామండూరు అటవీ ప్రాంతంలో ఎర్రచందనం చెట్లను నరికి,వాటిని దుంగలుగా మారుస్తున్న ఇద్దరు స్మగ్లర్లను టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి మూడు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు.టాస్క్ ఫోర్సు ఇన్చార్జి,తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ ఎల్ సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణలో భాగంగా టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ గారి అధ్వర్యంలో డీఎస్పీలు జీ.బాలిరెడ్డి,వి. శ్రీనివాసరెడ్డి,ఎండీ ఫరూఖ్ ల మార్గనిర్దేశంలో ఆర్ఎస్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ వై. విశ్వనాథ్ టీమ్ శనివారం సాయంత్రం నుంచి రేణిగుంట సమీపంలోని మామండూరు అటవీ ప్రాంతంలో స్థానిక అటవీ సిబ్బందితో కలసి కూంబింగ్ చేపట్టారు. వీరు తిరుపతి ఫారెస్టు డివిజన్ లోని మామండూరు నార్త్ ఫారెస్టు బీటులోని గోకుడు బండలు సమీపంలో వెళుతుండగా,వీరికి చెట్లను నరుకుతున్న శబ్దాలు వినిపించాయి. దీంతో అటువైపు వెళ్లగా కొందరు వ్యక్తులు ఎర్రచందనం చెట్లను నరికి వాటిని దుంగలుగా మలుస్తున్నారు. పోలీసులు వారిని హెచ్చరించి చుట్టుముట్టేందుకు ప్రయత్నించగా, వారు అక్కడ నుంచి పారిపోసాగారు.అయితే టాస్క్ ఫోర్సు సిబ్బంది వారిని వెంబండించి ఇద్దరిని పట్టుకోగలిగారు. వారిని తమిళనాడు వాసులుగా గుర్తించారు. వారితో పటు అక్కడ లభించిన మూడు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, తిరుపతి టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. టాస్క్ ఫోర్సు ఎస్ఐ రఫీ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పారిపోయిన వారి కోసం గాలింపులు కొనసాగుతున్నాయి.

## నలుగురు చేయాల్సిన పనిని..ముగ్గురితో చేయించడం ఏ మేరకు కరెక్ట్?

### -ఏపీఈసిఇఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్





**తిరుపతి,జనవరి 5 (న్యూస్9 ప్రతినిధి)** ఏపీ ఎస్పీడీసీఎల్ మదనపల్లి డివిజన్ రామసముద్రం సెక్షన్ లో ఉన్నటువంటి ఐదు సబ్ స్టేషన్ లలో నలుగురు చేయాల్సిన పనిని ముగ్గురు షిఫ్ట్ ఆపరేటర్లు విధులు నిర్వహిస్తున్నారు. ఇది ఏ మేరకు సమంజసమో సంస్థ అధికారులు చెప్పాలని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (జి- 3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.సుధాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 5 సబ్ స్టేషన్లలో విధులు ముగ్గురు మాత్రమే నిర్వహిస్తున్నప్పుడు.. నలుగురికి వేతనం చెల్లిస్తున్నట్లు లెక్కల్లో చూపడం దారుణమన్నారు.ఒక్కో షిఫ్ట్ ఆపరేటర్ వేతనం సుమారు 26,000. అలాంటప్పుడు.. అదనంగా మరో వ్యక్తి వేతనం గత మూడేళ్లుగా చెల్లించినట్లు రికార్డుల్లో చూపించి,ఆ డబ్బు ఎవరి జేబులోకి వెళ్లిందో చెప్పాలని అన్నారు. గత మూడేళ్లుగా విధులకు హాజరు కాకుండా ఉన్నా, హాజరైనట్లు హాజరులో చూపి లక్ష రూపాయల ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. ఈ విషయంపై జిల్లా ఎస్సీ అలాగే డి ఈ స్పందించకపోవడం పట్ల తమ అసోసియేషన్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత మూడేళ్లుగా సుమారు 30 వేల రూపాయలు దుర్వినియోగం అయిందని, ఈ దోపిడీని ఇప్పటికైనా అరికట్టాలని, లేనిపక్షంలో ఎస్పీడీసీఎల్ సిఎండి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తక్షణం గత మూడేళ్లుగా వెట్టి చాకిరి చేసిన కాంట్రాక్టు ఉద్యోగులకు కార్మిక చట్టాల ప్రకారం అదనపు వేతనాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు.

# చట్టపరమైన సమస్యలకు పరిష్కారం చూపకుండా కార్పొరేషన్ ప్రకటన అసంబద్ధమైనది

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 05.**ప్రభుత్వం ప్రకటించిన కొత్తగూడెం కార్పొరేషన్ ప్రకటన గందరగోళంగా అస్పష్టంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మంచికంటి భవన్ లో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చట్ట పరమైన సమస్యలకు పరిష్కారం చూపకుండా కార్పొరేషన్ ప్రకటన చేయడం వలన ఉపయోగంలేదని అభిప్రాయపడ్డారు.పాల్వంచ మున్సిపాలిటీ ఏజెన్సీలో 1/70 పరిదిలో ఉందని ఎన్నికలు జరపడం లేదని చట్ట పరమైన ఈ అంశం పట్ల ప్రభుత్వం స్పష్టత ఇవ్వకుండా కార్పొరేషన్ ఏర్పాటు అనేది అసంబద్ధంగా ఉందని అన్నారు.ఇప్పటివరకు ఎన్నికలు జరపని పాల్వంచను కార్పొరేషన్ లో కలపడం వలన ఇప్పటికే పాలకవర్గం ఉన్న కొత్తగూడెం సుజాత నగర్ లలో ఎన్నికలు జరపకుండా అధికారుల పాలన తీసుకురావడం ప్రభుత్వ ఉద్దేశమా అని ప్రశ్నించారు. చట్టపరమైన సమస్యలకు పరిష్కారం చూపించే విధంగా ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించకపోవడం వలన ప్రజలలో అనేక రకాల అనుమానాలకు అవకాశం ఏర్పడుతుందని అందుకని శాస్త్రీయ పద్ధతిలో కార్పొరేషన్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు పరిశీలించాలని సూచించారు.లేని పక్షంలో ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కాకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు,రాజకీయ నాయకుల అభివృద్ధి కోసమే కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు అవుతుందని ఆరోపించారు.కార్పొరేషన్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలు సమస్యలు ఏమిటి అని చర్చించడానికి అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం ఏర్పాటు చేయాలని అందుకు జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రాజకీయ పార్టీల అభిప్రాయం కూడా తీసుకుని ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ రేపాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సిపిఐ శ్రేణుల సంబురాలు

**కార్పొరేషన్ ఏర్పాటుపై వెల్లువెత్తిన ఆనందం - బాణాసంచా కాల్చి చిందేసిన నాయకులు కార్యకర్తలు**
**కార్పొరేషన్ కల సాకారం చేసుకున్న నేత 'కూనంనేని'- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 05.**

కొత్తగూడెం, పాల్వంచ జంట పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామాలను కలుపుతూ రాష్ట్ర ప్రభుతం కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఏజెన్సీ ప్రాంతాలకు జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం కార్పొరేషనుగా మార్పు చెందుతుండటంతో నగరాలకు ధీటుగా అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది అవకాశాలు మెరుగుపడే అవకాశాలు ఏర్పడనున్నాయి. కార్పొరేషన్ ఏర్పాటుపై పట్టుబట్టి సాధించిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుకు అన్ని వర్గాల ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. కార్పొరేషన్ ప్రకటన వెలువడటంతో సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం సంబరాలు జరిపారు. బాణ సంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు, స్వీట్లు పంచి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు ఎమ్మెల్యే కూనంనేని కల అని, కార్పొరేషన్ ఏర్పాటుపై దృష్టి సారించిన కూనంనేని ఏడాది కాలంగా ప్రభుత్వ పెద్దలతో జరిపిన చర్చలు, సంప్రధింపులు ఫలితాన్నిచ్చాయని అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటై వల్ల జంటపట్టణాలు, సుజాతనగర్ మైదాన ప్రాంత గ్రామాలతోపాటు పరిసర పాతాలు సమగ్రంగా అభివృద్ధి సాధిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, మాచర్ల శ్రీనివాస్, పొలమూరి శ్రీను, దుర్గ, ధర్మరాజు, సత్యనారాయణాచారి, రామమూర్తి, యాకుబ్, బండి రమేష్, ఖయూమ్, లక్ష్మి, అజయ్, యాంఁద్ర మహేష్ పాల్గొన్నారు.

# స్త్రీ ప్రకృతి శక్తి స్వరూపిణి.. బ్రహ్మశ్రీ గర్రెపల్లి మహేశ్వరశర్మ...



**కోరుట్ల , జనవరి 05:**
స్త్రీ ప్రకృతిని నడిపించే పంచ శక్తులకు మూలమని బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వరశర్మ అన్నారు. కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో 'అష్టాదశ పురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞం'లో భాగంగా శనివారం బ్రహ్మవైవర్త పురాణ సప్తాహ ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది. పంచభూతాలు ఏ విధంగా సృష్టిని నడిపిస్తున్నాయో, ఆ పంచ శక్తులను ఇచ్చేటువంటి మాతృశక్తి స్త్రీ మూర్తిలోనే దాగుందన్నారు. భగవంతుడు మూల ప్రకృతిని 5 శక్తులుగా విభజించి పంచ మాతృకలుగా సృష్టించాడన్నారు. ప్రపంచంలో స్త్రీని శక్తి స్వరూపినిగా గౌరవించి, ఆరాధించే సంస్కృతి కేవలం మన భారతదేశంలోనే ఉందన్నారు. 'యత్ర నార్యాంతు పూజ్యంతే, తత్ర రమంతి దేవతాః' అనే ఆర్యోక్తి ఆధారంగా సనాతన భారత ధర్మం ప్రతి కాలంలో స్త్రీని గౌరవించిదన్నారు. మానవ జీవన వికాసానికి స్త్రీమూర్తే ఆధారమని, కుటుంబం సక్రమంగా నడవాలంటే స్త్రీ మూర్తి మార్గమని మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజేంద్రప్రసాద్, నిర్వాహకులు డాక్టర్ వేముల ప్రభాకర్, వనపర్తి చంద్రం, భోగ శ్రీధర్, మంచాల రాజలింగం, దొంతుల సుందరవరదరాజన్, వడ్నాల రామారావు, భానుమూర్తి, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో బజరంగ్ దళ్ త్రిశూల్ దీక్ష...





**కోరుట్ల , జనవరి 05:** కోరుట్ల లో విశ్వ హిందూ పరిషద్,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో త్రిశూల్ దీక్ష కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన వక్త లింగంపేట ధనుంజయ్ మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని రక్షించడం ప్రతి ఒక్క యువకుడిని దేశభక్తుడిగా తయారు చేయడమే కాకుండా భారతదేశ రక్షణ కొరకు జాతీయ భావాలు నింపి ప్రతి కుటుంబంలో బజరంగ్ దళ్ కార్యకర్తను తయారు చేయడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు.డాక్టర్ రామ్ సింగ్ మాట్లాడుతూ ప్రలోభాల ద్వారాఇతర మతం లోకి వెళ్లినటువంటి వారిని తిరిగి ఘర్ వాపసి ద్వారా స్వధర్మం హిందూ మతంలోకి తీసుకురావడమే ముఖ్య ఉద్దేశమని లవ్ జిహాద్ బారి నుండి హిందూ యువతలను రక్షించడం,గో రక్షణ చేయడం,హిందూ ధర్మానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నటువంటి వారిని సన్మార్గంలో నడిచేలా చేయడం సేవా,సురక్ష,సంస్థాన్ మూడు నినాదాల ద్వారా బజరంగ్ దళ్ కార్యకర్తలు లక్ష్యాన్ని నిర్దేశించుకోవడం త్రిశూల్ దీక్ష ద్వారా జరిగిందని ప్రభుత్వాధీనంలో ఉన్నటువంటి ఎండోమెంట్ యాక్ట్ రద్దు చేయాలని దేవాలయాల స్వయం ప్రతిపత్తిని హిందువులకు అప్పచెప్పాలని హిందువుల దేవాలయాల లో పనిచేస్తున్నటువంటి అన్యమతస్తులకు ఎటువంటి స్థానం లేదని అన్నారు.బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు త్రిశూల్ దీక్ష కార్యక్రమానికి విచ్చేసిన కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు.బజరంగ్దళ్ కార్యకర్తలు కోరుట్ల పట్టణ పురవీధుల గుండా హనుమాన్ ధ్వజాలను పట్టుకుని జై శ్రీరామ్ నినాదాలతోపద సంచలనం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్ సింగ్,బజరంగ్దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు,విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్,ప్రధాన వక్త ధనుంజయ్,ఆల్లె మధు,జిల్లా అధ్యక్షుడు పద్మాకర్,జిల్లా కార్యదర్శి గజం రాజు,జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారం,జిల్లా బజరంగ్దళ్ కన్వీనర్ రోహిత్,కో కన్వీనర్ మనోహర్,చెట్పల్లి శంకర్,కోయల్కర్ శివ,గొడికె విజయ్,వెంకటేష్,జయ ప్రకాష్,వివిధ హిందూ సంస్థ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**స్థానిక కొత్తగూడెం లోని కొత్తగూడెం క్లబ్ లో శుక్ర, శని వారాల్లో బాలోత్సవ్ చిల్డ్రెన్ కల్చరల్ సొసైటీ వారి ఆధ్వర్యం లో కొత్తగూడెం లో నిర్వహించిన రెండు రోజుల కథా కవతా కార్యశాల పోటీల లో కొత్తగూడెం లో మేదరబస్తి లోని శ్రీ రాగా స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు.**







**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 05.** కొత్తగూడెం ఈ రెండు రోజుల్లో విద్యార్థులకు ఈ పోటీలకు సంబంధించి: కవితలు అంటే ఏమిటి,కవితలు ఎలా రాయాలి అనే విషయాలపై రాష్ట్రం లోని ప్రముఖ కవులను ఆహ్వానించి వారి ద్వారా సాహిత్యం పట్ల విద్యార్థులకు శిక్షణ ఇవ్వగా శ్రీ రాగా స్కూల్ విద్యార్థులు: వినయ్ కుమార్–10th రక్షిత – 10th రిషిత్ రాణా 9th హేమంత్ నాయక్– 9th కార్తీక్ – 8th రేశ్వంత్ – 8th అనే విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు.వీరిలో వినయ్ 10 వ తరగతి విధ్యార్థి చెప్పిన కవిత కు బెస్ట్ ప్రైజ్ గా సెలెక్ట్ అయింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాధికారి మరియు డాక్టర్ రమేష్ బాబు చేతులమీదుగా ఈ బెస్ట్ ప్రైజ్ అందుకున్నారు.ఆదివారం ఉదయం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో ఈ విద్యార్థులను కరస్పాండెంట్ మల్లారపు.వర ప్రసాద్,డైరెక్టర్ మల్లారపు.కవిత,ఉపాధ్యా యులు: సర్వేశ్వర రావు,రాంబాబు,సంధ్య, కౌసర్,కీర్తి, అనూష,రాంసింగ్,నాగమణి,హసీనా, గాయత్రి,రేష్మ, నౌషిన్,శోభ,జ్యోతి, ధనలక్ష్మి,మరియు తల్లిదండ్రులు పాల్గొని బహుమతి గెలిచిన విద్యార్థులను అభినందించారు.ఈ కార్ర్యమంలో విద్యార్థులు,తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కోరుట్లలో ప్రాణదాత కటుకం గణేష్ కు ఘన సన్మానం

**కోరుట్ల , జనవరి 05:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ కు ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు పొందిన సందర్భంగా



అవార్డు గ్రహీత ప్రాణదాత కటుకం గణేష్ కు కోరుట్లకు చెందిన అడ్లగట్ల గంగాధర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోరుట్ల ప్రాంతంలో ఒకప్పుడు రక్తం దొరకగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 17 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదాన ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న కటుకం గణేష్ ధన్యజీవని వారు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను చేపట్టి ఇంకా మెరుగైన సేవలు అందించాలని వారు కోరారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్, ఫంక్షన్ హాల్ యజమాని కటుకం జగదీశ్వర్, అబాకస్ శిక్షకులు అడ్లగట్ల గంగాధర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన కూనంనేని

### హైద్రాబాద్లో వరుసభేటీలతో ఎమ్మెల్యే బిజీ బిజీ
### కార్పొరేషన్, విమానాశ్రయం ఏర్పాటు నా చిరకాల వాంఛ కూనంనేని





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 05.**కొత్తగూడెం టౌన్ పాల్వంచ పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని కొన్నిగ్రామాలను కలిపి కార్పొరేషన్గా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడటంతో అందుకు కృషి చేసిన కొత్తగుడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. హుటాహుటిన హైద్రాబాద్ వెళ్లిన కూనంనేని మంత్రులతో వరుసబెట్టి అయ్యారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర్రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను కలుసుకొని పుష్పగుచ్చాన్ని అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంతం అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు వల్లే సాధ్యమని గుర్తించి ఏడాదికాలంగా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఒప్పించి కార్పొరేషన్ సాధించడం జరిగిందని, ఇది కొత్తగూడెం నియోజకవర్గం మరింత అభివృద్ధి సాదించేందుకు దోహదపడుతుందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు.

**నియోజకవర్గంలో త్వరలో విమానాశ్రయం :**
గరీబీపేట కేంద్రంగా త్వరలో విమానాశ్రయం ఏర్పాటుకు జరగబోతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. విమానాశ్రయం స్థలం సర్వే చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్పోర్ట్ అథారిటీకి రూ.38 లక్షలు మంజూరు చేసిందని కూనంనేని తెలిపారు. ఎయిర్పోర్ట్ ఏర్పాటుపై ప్రేత్యక దృష్టి సారించి ఆనతికాలం ఎయిర్పోర్ట్ ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో వెనుకడుగువేసేది లేదన్నారు, అనునిత్యం శ్రమించి ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు.?

# ఓంకార శబ్దంతో ఏడుపు మానేసి చేతులు జోడించి అబ్బురపరచిన చిన్నారి మహాలక్ష్మి...



**కోరుట్ల , జనవరి 05** భారతదేశంలో ఋషులు మేధావులు అనేక విషయాలను మనకు బోధించారు వాటిని మనం నమ్మక నిర్లక్ష్యం చేయడంతో అవి మనకు కనిపించకుండా పోతున్నాయి అలాంటి మన హైందవ రహస్యాల్లో ఒకటైన అద్భుత ఘట్టం 8 రోజుల చిన్నారి ద్వారా ఆవిష్కృతమైనది.చిన్నారులు ఏడుస్తున్నప్పుడు ఓంకార శబ్దం ద్వారా ఏడుపు మానేస్తారని ఋషులు మేధావులు చెప్పిన మాటలని ఓ చిన్నారి మహాలక్ష్మి నిజం చేసింది. వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణంలోని 6వ వార్డు లో ఉండే ఉరుమడ్ల శ్రీనివాస్ ఆయన పెద్ద కూతురు హేమలత కు ఐలాపూర్ గ్రామానికి చెందిన బండి తరుణ్ కుమార్ తో వివాహం జరిగింది. హేమలత తరుణ్ దంపతుల కూతురు మహాలక్ష్మి జన్మించి ఎనిమిది రోజులే అవుతుంది చిన్నారి ఆకలితో ఏడుస్తున్నప్పుడు హేమలత తండ్రి ఉరుమడ్ల శ్రీనివాస్ యోగా ద్వారా తెలుసుకున్న విషయం ఓంకారం జపించడంతో ఏడుపు మానేసి చేతులు జోడించి ప్రశాంతంగా ఉండడం ఆ తల్లిదండ్రులను బంధువులను ఆశ్చర్యానికి గురిచేసింది. మన ఋషులు మేధావులు చెప్పిన ప్రతి విషయం అనేక చోట్ల నిజమవుతూనే ఉంది సనాతన హైందవ ధర్మంలో మన పూర్వీకులు పెద్దలు తెలిపిన అన్ని విషయాలు అద్భుతాలే ఒక్కొక్కటి కళ్ళారా చూస్తే నమ్మాలో వద్దు అని సందేహం కలగక మానదు.

# టెలికం బోర్డు అడ్వైజరి కమిటీ సభ్యులుగా బోదాస్ కనకరాజు, రీజనల్ ట్రాన్స్పోర్ట్ అధారిటి కమిటీ సభ్యులుగా బాదర్ల జోషి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 05.**కొత్తగూడెం టెలికం బోర్డు అడ్వైజరి కమిటీ సభ్యులుగా బోదాస్ కనకరాజు, రీజనల్ ట్రాన్స్పోర్ట్ అధారిటి కమిటీ సభ్యులుగా బాదర్ల జోషి నియమించబడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న మాట్లాడుతూ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు కష్టపడి పని చేసిన వారికే పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. కష్టపడి పని చేసే వారికి భవిష్యత్లో కూడా అవకాశాలు కల్పిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి తమపై నమ్మకం ఉంచి అడ్వైజరి బోర్డు సభ్యులుగా తమను నామినేట్ చేసిన ఖమ్మం ఎంపీ రాం సహాయం రఘురాం రెడ్డి, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక



నాయకులు ఆళ్ళ మురళి తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన టెలికం బోర్డు అడ్వైజరి కమిటీ సభ్యులు బోదాస్ కనకరాజు, కుమార్ ట్రాన్స్పోర్ట్ కమిటీ సభ్యులు బాదర్ల జోషి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా తమ సేవలు అందిస్తామన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, డీసీఎంస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, పెదబాబు, సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంత్ రావు, కౌన్సిలర్ రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, పాల్వంచ మండల అధ్యక్షులు కొండ వెంకన్న, పూనెం శ్రీను, పోస్ట్ ఆఫీస్ వాసు, కేకే శ్రీను, మాసూద్, బాలపాసి, విప్లవరెడ్డి, పాల సత్యనారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పనికర గ్రామానికి ఏమైంది భయం గుప్పిట్లో ప్రజలు

**నెక్కొండ, జనవరి 5:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర గ్రామంలోకి ఒక విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. గత నాలుగు సంవత్సరాల నుండి గ్రామంలో ఎవరైనా ఏదో ఒక కారణంతో చనిపోతే, ఆ తర్వాత వరస పెట్టి పది రోజుల లోపల మరొకరు, మరొకరు ఇలా చాలా మంది చనిపోతూ,ఉంటారని గ్రామస్తులు చెప్పారు. 2025 జనవరి 1న బోళ్ల ఆగయ్య, అనే వృద్ధుడు చనిపోయాడు. నాలుగవ తారీకున చెరుకు సాంబయ్య ,అనే వ్యక్తి చనిపోగా 5వ తారీఖున మూల ఉపేందర్ చనిపోయాడు. ఈ ముగ్గురికి ముందు ఒక చిన్నారి వికలాంగురాలు కూడా చనిపోయింది. అయితే గ్రామంలో ఇది ఆనవాయితీ అని ఈ ఆనవాయితీకి మళ్లీ ఎవరు చనిపోతారో అని భయం గుప్పిట్లో గ్రామ ప్రజలు ఉన్నారు. ఇది కాకతాళీయంగా అయినా ఏదో తెలియని ఆందోళనలో గ్రామస్తులు కొందరు ఉన్నారు.

## కాంగ్రెస్ హామీలు అబద్ధం.. వరంగల్ డిక్లరేషన్ మోసం : గండ్ర వెంకటరమణారెడ్డి



**కృష్ణకాలనీ, జనవరి 5 :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అబద్ధం..చివరకు వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఎకరానికి రూ.15వేలు ఇస్తానని మోసం చేసిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడి రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనీలో బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే సీఎం రేవంత్‌రెడ్డికి ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు.ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని గత్యంతరం లేని పరిస్థితులో శనివారం క్యాబినెట్ మీటింగ్ పెట్టి రైతు డిక్లరేషన్ చేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో వరంగల్‌లో నిర్వహించిన సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.15వేలు రైతు భరోసా ఇస్తామని రైతు డిక్లరేషన్ చేసి, ఇప్పుడు రూ.12వేలు ఇస్తానని రైతులను మోసం చేసిందని అన్నారు. రైతుల కిచ్చిన హామీల గురించి అడిగితే ప్రభుత్వం ముఖం చాటేస్తున్నదని మండిపడ్డారు.అంతే కాదు.. రూ.2లక్షల రుణమాఫీ ఇప్పటి వరకు కొద్దిమందికి మాత్రమే జరిగిందన్నారు. రైతుభరోసా పూర్తిస్థాయిలో రుణమాఫీ,

సన్న, దొడ్డు వడ్లకు రూ. 500బోనస్, వృద్ధులకు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు, మహిళలకు రూ. 2,500, రూ.500కే గ్యాస్, నిరుద్యోగ భృతి, కల్యాణ లక్ష్మి తులం బంగారం పథకాలను ఎప్పుడు ఇస్తారో ప్రకటించి, కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శబ్దం వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ గండ్ర హరీశ్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు పటేల్ పాల్గొన్నారు.

## ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా : ఎమ్మెల్యే వెంకటేశ్



**కాచిగూడ,జనవరి 5:** ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. గోల్నాక డివిజన్ శ్యామ్‌నగర్,తదితర బస్తీలలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య పాదయాత్ర నిర్వహించి సమస్యలను తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా బస్తీవాసులు కొన్ని రోజులుగా లోప్రెషర్ నీటి సమస్య తలెత్తుతుందని, స్పీడ్‌బ్రేకర్లు, సీసీ రోడ్లు వేయాలని, డ్రైనేజీ సమస్యలు ఎదుర్కొంటున్నామని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నియోజకవర్గంలో పెండింగ్‌లోని ఉన్న పలు సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఏ డివిజన్‌లోనైన డ్రైనేజీ, నీటి సమస్య వచ్చిన వెంటనే అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. నియోజకవర్గంలోని డివిజన్‌లను అభివృద్ధిచేస్తూ, మౌళిక సదుపాయలు కల్పించేందుకు బాధ్యతగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రజా సమస్యలను సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. బస్తీలో ఉన్న సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికై కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సురేశ్‌గౌడ్, నర్సింగ్‌యాదవ్, బుచ్చిరెడ్డి, ప్రభాకర్ ముదిరాజ్, పడకంటి అంజయ్యచారి, లక్ష్మి ముదిరాజ్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ద్వార దర్శనానికి నిర్దేశిత సమయంలోనే అనుమతిస్తాం : టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

తిరుమల :వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో భక్తులు వేచి ఉండే సమయాన్ని నివారించేందుకు టోకెన్లు, టికెట్లపై నిర్దేశించిన సమయం ప్రకారం మాత్రమే భక్తులను దర్శనాలకు అనుమతిస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పునరుద్ఘాటించారు. ఆదివారం ఉదయం తిరుమలలోని శ్రీవారి ఆలయ మాఢవీధుల్లో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను బీఆర్ నాయుడు పరిశీలించారు.ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. భక్తులు సంయమనం పాటించి తిరుపతిలో జారీ చేయనున్న ఎస్ఎస్‌డీ టోకెన్లు పొందాలని కోరారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈసారి వైకుంఠ ఏకాదశికి అధికారులు విస్తృత



ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసేందుకు టీటీడీ యంత్రాంగం విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు.వైకుంఠ ద్వార దర్శనం టికెట్లు ఎలా పొందాలంటే.జనవరి 10వ తేదీ నుంచి 19వ తేదీ వరకు పది రోజుల పాటు తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించనున్నారు. వైకుంఠ ద్వార దర్శనానికి ఆన్‌లైన్‌లో టికెట్లను పొందని భక్తులకు నేరుగా తిరుమల, తిరుపతిలో ఎస్ఎస్‌డీ టికెట్లు ఇచ్చేలా టీటీడీ ఏర్పాట్లు చేసింది. జనవరి 10, 11, 12వ తేదీలకు సంబంధించి జనవరి 9వ తేదీన ఉదయం 5 గంటల నుంచి 1.20 లక్షల టోకెన్లు జారీ చేయనున్నారు. ఇందుకోసం తిరుపతిలోని 8 కేంద్రాలలో 90 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 94 కౌంటర్లలో టోకెన్లు ఇవ్వ నున్నారు.తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణుని వాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, బైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎం ఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల చేశారు.

# హార్ట్ ఎటాక్ వచ్చే 30 రోజుల ముందు ఈ సంకేతాలు, లక్షణాలు కనిపిస్తాయి.. జాగ్రత్త పడండి..!


**హైదరాబాద్ :** ప్రస్తుత తరుణంలో చాలా మంది గుండె పోటుతో మరణిస్తున్నారు. ఒకప్పుడు కేవలం వయస్సు పైబడిన వారు మాత్రమే గుండె పోటు బారిన పడేవారు. కానీ ఇప్పుడు అలా కాదు. చిన్న వయస్సులో ఉన్నవారు కూడా హార్ట్ ఎటాక్, కార్డియాక్ అరెస్ట్, హార్ట్ ఫెయిల్యూర్‌తో ఉన్నట్లుండి కుప్పకూలి చనిపోతున్నారు. ఇవి జరగడానికి ముందే వచ్చే సంకేతాలను చాలా మంది గమనించడం లేదు. దీంతో అనర్థం జరుగుతోంది. ఈ మధ్య కాలంలో యుక్త వయస్సులో ఉన్నవారు ఇలా చనిపోవడం అందరినీ ఆందోళనకు గురి చేస్తోంది. అయితే హార్ట్ ఎటాక్ లేదా కార్డియాక్ అరెస్ట్, హార్ట్ ఫెయిల్యూర్ అవడానికి ముందే మన శరీరం మనకు కొన్ని సూచనలను, సంకేతాలను ఇస్తుంది. వాటిని గుర్తించడం ద్వారా ఎలాంటి అనర్థం జరగకుండా మనం ముందుగానే పసిగట్టి చికిత్స తీసుకోవచ్చు. దీంతో ప్రాణాలను నిలుపుకోవచ్చు. కళ్ల కింద వాపులు..హార్ట్ ఎటాక్ వచ్చే ముందు కొందరిలో పలు లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా నిద్రలేమి సమస్య ఉంటుంది. అసలు ఏమాత్రం నిద్ర పట్టదు. దీంతో కళ్లు వాపులకు గురవుతాయి. గుండె నుంచి రక్తం సరఫరా సరిగ్గా జరగకపోతే ఇలా జరుగుతుంది. అయితే కేవలం నిద్రలేమి సమస్యనే అయితే సరిగ్గా నిద్రపోతే ఈ లక్షణం నుంచి బయట పడవచ్చు. అలా చేసినా కూడా ఈ లక్షణం మాత్రం అలాగే ఉంటే అప్పుడు దాన్ని గుండె జబ్బుగా అనుమానించాలి.



ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. అలాగే హార్ట్ ఎటాక్ వచ్చే ముందు కళ్ల కింద బిళ్లలాగా వస్తాయి. వాటిల్లో కొలెస్ట్రాల్ పేరుకుపోయి అలా బిళ్లల మాదిరిగా కనిపిస్తాయి. ఇలా ఉంటే చాలా డేంజర్. వీరికి అతి త్వరలోనే హార్ట్ ఎటాక్ వస్తుందని గుర్తించాలి. వెంటనే చికిత్స తీసుకోవాలి.ఛాతిపై బరువు పెట్టినట్లు..రక్త సరఫరా సరిగ్గా జరగకపోవడం వల్ల కళ్లు వాపులకు గురై నొప్పులుగా ఉంటాయి. అసలు ఏం చేసినా ఈ నొప్పి తగ్గదు. ఈ నొప్పి అంతకంతకూ పెరిగిపోతుంటే వెంటనే హాస్పిటల్‌కు వెళ్లి చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. అదేవిధంగా కొందరికి కంటి చూపు కూడా పోయే ప్రమాదం ఉంటుంది. ఇలా గనక జరిగితే దాన్ని కచ్చితంగా గుండె సమస్యగా అనుమానించాలి. ఇక హార్ట్ ఎటాక్ వచ్చే ముందు ఛాతిలో బరువుగా ఉంటుంది. ఛాతిపై పెద్ద బరువు పెట్టినట్లు అనిపిస్తుంది. శ్వాస తీసుకోవడం కూడా కష్టంగా ఉంటుంది. అలాగే అడుగు తీసి అడుగు వేయడం కష్టంగా మారుతుంది. ముఖ్యంగా మెట్లు ఎక్కేటప్పుడు లేదా దిగేటప్పుడు ఈ విధంగా అనిపిస్తుంది. ఇలాంటి లక్షణాలు కచ్చితంగా హార్ట్ ఎటాక్‌కు సంబంధించినవే. కనుక ఇవి కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదు.ఎడమ వైపు నొప్పి ఉంటే..చాలా మందికి గ్యాస్ నొప్పికి, ఛాతిలో వచ్చే గుండె నొప్పికి తేడా తెలియదు. గ్యాస్ నొప్పి వచ్చి పోతూ ఉంటుంది. కానీ గుండె నొప్పి వస్తే అసలు తట్టుకోలేరు.

సూదులతో పొడిచినట్లు వస్తుంది. అలాగే ఆ నొప్పి ఎడమ దవడ నుంచి ఎడమ భుజం మీదుగా ఎడమ చేయి కిందకు వ్యాప్తి చెందుతుంది. ఇలా గనక జరిగితే కచ్చితంగా దాన్ని గుండె పోటుగా భావించాలి. లేదంటే గుండె పోటు రాబోతుందని అర్థం చేసుకోవాలి. ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. ఇలా కొన్ని రకాల సూచనలు హార్ట్ ఎటాక్‌కు ముందు లేదా హార్ట్ ఎటాక్ వచ్చేందుకు కొన్ని రోజుల ముందుగానే కనిపిస్తాయి. వీటిని జాగ్రత్తగా పరిశీలిస్తే ప్రాణాంతకం కాకుండా అడ్డుకోవచ్చు. దీంతో ప్రాణాలను నిలుపుకోవచ్చు


# ఏడు సంస్థల ఐపీఓలు షురూ.. ఆరు సంస్థల లిస్టింగ్..



**హైదరాబాద్ :** పలు కంపెనీలు సొంత పెట్టుబడులతో కార్యకలాపాలు నిర్వహిస్తుంటాయి. తమ కార్యకలాపాలను విస్తరించడానికి నిధుల సేకరణ కోసం ఇన్షియల్ పబ్లిక్ (ఐపీఓ) ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అవుతుంటాయి. 2024లో ఐపీఓలకు వెళ్లిన కంపెనీలు దాదాపు 11.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సేకరించాయి. అదే ఊపులో ఇన్‌విట్ ప్లాన్‌తోపాటు ఏడు కంపెనీలు రూ.2,400 కోట్ల నిధుల సేకరణకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాయి.6న స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ ఐపీఓఇంజినీరింగ్, మెడికల్, కెమికల్ ఎక్విప్‌మెంట్ తయారీ సంస్థ స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ సంస్థ ఐపీఓ.., ఈ నెల ఆరో తేదీన ప్రారంభం కానున్నది. ఈ నెల మూడో తేదీన యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.123.04కోట్ల నిధులు సేకరించింది. ఈ సంస్థ ఐపీఓ ఈ నెల ఎనిమిదో తేదీన ముగుస్తుంది. ఈ షేర్ విలువ రూ. 133–140 గా ఖరారు చేశారు. ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా రూ.200.05 కోట్ల విలువ గల 1.42 కోట్ల షేర్లు విక్రయిస్తుంది. రూ.210 కోట్ల విలువ గల కొత్త షేర్లను జారీ చేసింది.7–9 మధ్య క్వాడ్రంట్ ఫ్యూచర్ టెక్ ఐపీఓభారతీయ రైల్వేల కవచ్ ప్రాజెక్టు కింద న్యూ జనరేషన్ ట్రైన్ కంట్రోల్, సిగ్నలింగ్ సిస్టమ్స్ అభివృద్ధి చేస్తుందీ క్వాడ్రంట్ ఫ్యూచర్ టెక్. ఈ నెల 7–9 తేదీల మధ్య ఐపీఓకు వెళుతున్న క్వాడ్రాంట్ ఫ్యూచర్ టెక్ రూ.290 కోట్ల నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. మొత్తం కొత్త షేర్ల జారీ ద్వారానే నిధులు సేకరిస్తుంది. ఐపీఓ షేర్ బాండ్ ధర రూ.275–290గా ఖరారు చేశారు.9న ముగియనున్న క్యాపిటల్ ఇన్‌ఫ్రా ట్రస్ట్ ఐపీఓగవార్ కన్‌స్ట్రక్షన్ స్పాన్సర్డ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ క్యాపిటల్ ఇన్‌ఫ్రా ట్రస్ట్ ఈ నెల ఏడో తేదీన ఐపీఓకు వెళుతుంది. ఐపీఓ ద్వారా రూ.1,578 కోట్ల నిధులను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. షేర్ ప్రైస్ బాండ్ రూ.99–100గా నిర్ణయించింది. ఐపీఓలో భాగంగా రూ.1,077 కోట్ల విలువైన వాటాలు జారీ చేస్తుంది. ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా రూ.501 కోట్ల నిధులు సేకరించాలని నిర్ణయించింది. ఈ సంస్థ ఐపీఓ జనవరి తొమ్మిదో తేదీతో ముగుస్తుంది.ఆరో తేదీ నుంచి ఇండోబెల్ ఇన్‌సులేషన్ ఐపీఓఎస్ఎంఈ సెగ్మెంట్ నుంచి ఐపీఓకు వెళుతున్న తొలి సంస్థ ఇండోబెల్ ఇన్సులేషన్. ఈ నెల ఆరో తేదీన ఐపీఓ ప్రారంభం అవుతుంది. రూ.10.14 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంగా ఐపీఓకు వెళుతున్నదీ సంస్థ. ఈ ఐపీఓలో సంస్థ షేర్ విలువ రూ.46గా నిర్ణయించారు. ఈ నెల ఎనిమిదో తేదీన ముగుస్తుంది.ఏడో నుంచి బీఆర్ గోయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఐపీఓఈ నెల ఏడో తేదీ నుంచి బీఆర్ గోయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఐపీఓకు వెళుతుంది. ఈ సంస్థ ఐపీఓ షేర్ ధర రూ.128–135గా ప్రకటించారు. తాజా షేర్ల జారీ ద్వారా రూ.85.21 కోట్ల నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది బీఆర్ గోయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్. ఈ నెల తొమ్మిదో తేదీన ఐపీఓ బిడ్డింగ్ ముగుస్తుంది.7న డెల్టా ఆటో కార్ప్ ఐపీఓఎలక్ట్రిక్ టూ వీలర్స్, త్రీ వీలర్స్ తయారీ సంస్థ డెల్టా ఆటో కార్పొరేషన్ ఐపీఓ ఈ నెల ఏడో తేదీన ప్రారంభం అవుతుంది. ఈ ఐపీఓ ద్వారా రూ.54.6 కోట్ల నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది. ఐపీఓ షేర్ విలువ రూ. 123–130గా నిర్ణయించారు. ఈ నెల తొమ్మిదో తేదీన ఐపీఓ ముగుస్తుంది. తాజా 50.54 కోట్ల విలువ గల 38.88 లక్షల షేర్లను జారీ చేస్తారు. ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.4.06 కోట్ల విలువ గల 3.12 లక్షల షేర్లు విక్రయిస్తారు.7–9 మధ్య అవాక్స్ అపారెల్స్ అండ్ ఆర్నమెంట్స్ ఐపీఓవచ్చేవారం ప్రారంభమయ్యే ఐపీఓల్లో అతి చిన్నదీ అవాక్స్ అపారెల్స్ అండ్ ఆర్నమెంట్స్. సిల్వర్ ఆర్నమెంట్స్, నిట్టెడ్ ఫ్యాబ్రిక్ హెూల్ సేలర్ అవాక్స్. ఐపీఓ ద్వారా రూ.1.92 కోట్ల నిధులు సేకరించాలని అవాక్స్ అపారెల్స్ అండ్ ఆర్నమెంట్స్ లక్ష్యంగా పెట్టుకుంది. షేర్ విలువ రూ.70గా నిర్ణయించారు. ఈ నెల ఏడో తేదీ నుంచి తొమ్మిదో తేదీ వరకూ ఐపీఓ కొనసాగుతుంది.వచ్చే వారం ముగిసే ఐపీఓలివే..జనవరి ఆరో తేదీన పరమేశ్వర్ మెటల్, డావిన్ సన్స్ రిటైల్ ఐపీఓలు ముగుస్తాయి. పరమేశ్వర్ మెటల్ 41.96 రెట్లు, డావిన్ సన్స్ రిటైల్ 11.95 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యాయి. ఫ్యాబ్ టెక్ టెక్నాలజీస్ క్లీన్ రూమ్స్ ఐపీఓ కూడా ఈ నెల ఏడో తేదీ ముగుస్తుంది. తొలి రోజు ఫ్యాబ్ టెక్ టెక్నాలజీస్ క్లీన్ రూమ్స్ ఐపీఓలో సంస్థ షేర్ 18.46 రెట్లు సబ్‌స్క్రైబ్ అయ్యింది.వచ్చే వారం లిస్టింగ్స్ ఇవే..ఈ నెల ఏడో తేదీన ఇండో ఫామ్ ఎక్విప్‌మెంట్ సంస్థ దేశీయ స్టాక్ మార్కెట్లలో లిస్టవుతుంది. ఈ సంస్థ ఐపీఓలో ఆశించిన దాని కంటే 229.68 రెట్లు సబ్‌స్క్రిప్షన్లు దాఖలయ్యాయి. ట్రాక్టర్లు, పిక్ అండ్ క్యారీ క్రేన్ల తయారీ సంస్థ గ్రే మార్కెట్‌లో 45 శాతం ప్రీమియం ఆకర్షించిందని పరిశీలకులు చెబుతున్నారు. ఎస్ఎంఈ సెగ్మెంట్‌లో ఐపీఓలకు వెళ్లిన ఐదు సంస్థలు వచ్చే వారం స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అవుతాయి. ఈ నెల ఏడో తేదీన టెక్నికెమ్ ఆర్గానిక్, ఎనిమిదో తేదీన లియో డ్రై ఫ్రూట్స్ అండ్ స్పైసెస్, తొమ్మిదో తేదీన రిటైల్, ఫ్యాబ్ టెక్ టెక్నాలజీస్ క్లీన్ రూమ్స్ లిస్టవుతాయి.

## మనుషులకు వాడే మందుల్ని పిల్లులకు వాడేస్తున్నారట

**హైదరాబాద్ :**ఆధునిక ప్రపంచంలో వైరస్ కారణంగా అన్ని వ్యవస్థలు సడన్ బ్రేక్ వేసినట్లుగా ఆగిపోవటం అందరూ అనుభవించిందే.మిగిలిన ప్రపంచ దేశాలతో పోలిస్తే చైనాలో గుట్టు ఎక్కువ. అలాంటి దేశాలు చాలానే ఉన్నాయి. రాకెట్ స్పీడ్ తో డెవలప్ అవుతూ.. అందుకోలేనంత అభివృద్ధిని సాధిస్తున్న దేశాల జాబితాలో డ్రాగన్ దేశం ముందుంటుంది. అదే సమయంలో దరిద్రపుగొట్టు వైరస్ కు జన్మస్థలిగానూ చైనా ఉంటుంది. ప్రపంచాన్ని వణికించిన కొవిడ్ గురించి తెలిసిందే. ఈ మహమ్మారిని పుట్టించిన చైనా కారణంగా యావత్ ప్రపంచమే స్తంభించి పోయిన పరిస్థితి. ఆధునిక ప్రపంచంలో వైరస్ కారణంగా అన్ని వ్యవస్థలు సడన్ బ్రేక్ వేసినట్లుగా ఆగిపోవటం అందరూ అనుభవించిందే.అందుకే ఆ దేశంలో ఏదైనా వైరస్ వృద్ధి చెందుతున్నా.. కేసుల సంఖ్య పెరుగుతున్నా ప్రపంచ దేశాలు అలెర్టు అవుతుంటాయి. తాజాగా హెచ్ఎంపీవీ అనే వైరస్ కలకలాన్ని రేపుతోంది. అయితే.. దీని తీవ్రత ప్రపంచం మీద ఉండదని చెబుతున్నా.. ఎవరికి వారు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా ఆ దేశంలో పెంపుడు పిల్లుల్లో 'ఫీలైన్ ఇన్ఫెక్షియస్ పెర్టోనిటిస్' అనే ప్రాణాంతక వైరల్ వ్యాధి పెరుగుతోంది.ఈ వైరస్ బారిన పడే



పిల్లులు వాటి శరీరం మొత్తం వ్యాపించేసి.. తెల్ల రక్త కణాలకు సోకుతుంది. దీనికి చెక్ పెట్టేందుకు వినియోగించాల్సిన మందులు చాలా ఖరీదుతో కూడుకున్నవి. దీంతో.. ఈ మందులకు బదులుగా.. ఈ వైరస్ బారిన తమ పెంపుడు పిల్లులు పడకూడదన్న ఉద్దేశంతో మను షుల్లో కొవిడ్ వైద్యానికి వాడే మందుల్ని వేస్తున్నట్లుగా కథనాలు వస్తున్నాయి. ఈ వైరస్ ను కొవిడ్ యాంటీ వైరల్ మందులు ప్రభావం చూపుతాయని ఒక అధ్యయనంలో తేలినట్లుగా తెలుస్తోంది.దీంతో.. ఆ మందుల్ని వాడేస్తున్న చైనీయుల తీరును పలువురు తప్పు పడుతున్నారు. మరోవైపు.. కొవిడ్ మందుల్ని తమ పెంపుడు పిల్లుల్లో వాడుతున్నప్పుడు వాటి పరిస్థితి మెరుగవుతున్న విషయాన్ని తాము గుర్తించినట్లుగా నెటిజన్లు చెబుతన్నారు. అయితే.. మనుషులు వాడే మందుల్ని.

## 3 నెలల్లో తీసుకునే అప్పుల్లో తెలుగు ప్రభుత్వాల లెక్కేంది?

**హైదరాబాద్ :**రానున్న మూడు నెలల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలు కలిపి తీసుకునే రుణాలు రూ.4.73 లక్షల కోట్లు కావటం గమనార్హం జనవరి నుంచి మార్చివరకు రానున్న మూడు నెలల్లో దేశ వ్యాప్తంగా ఉన్న రాష్ట్రాలు బహిరంగ మార్కెట్ నుంచి తీసుకునే అప్పుల లెక్క ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అంతకంతకూ అప్పులు తీసుకోవటం అలవాటుగామారిన రాష్ట్రాలు.. సంక్షేమ పథకాల కోసంభారీగా ఖర్చులు చేస్తున్నాయి. మార్చితో 2024–25 ఆర్థిక సంవత్సరం ముగుస్తుంది. రానున్న మూడు నెలల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలు కలిపి తీసుకునే రుణాలు రూ.4.73 లక్షల కోట్లు కావటం గమనార్హం.దీనికి సంబంధించిన వివరాల్ని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. అన్ని రాష్ట్రాలు కలిపి జనవరిలో రూ.1.47 లక్షల కోట్లు.. ఫిబ్రవరిలో 1.51 లక్షల కోట్లు.. మార్చిలో రూ.1.74 లక్షల కోట్లను అప్పుగా తీసుకోన్నారు. ఇందులో తెలుగు రాష్ట్రాల అప్పుల లెక్కేమిటంటే.. ఏపీతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం భారీగా అప్పులు తీసుకోనుంది.రానున్న మూడు నెలల్లో తెలంగాణ రూ.30వేల కోట్లు తీసుకోనుండగా.. ఏపీ రూ.11 వేల కోట్ల మేర అప్పు చేయనున్నాయి. తెలంగాణ రాష్ట్రం విషయానికి వస్తే జనవరి.. ఫిబ్రవరి.. మార్చి



నెలల్లో ప్రతి నెలా రూ.10వేల కోట్ల చొప్పున అప్పు తీసుకోనున్నారు. ఏపీ సైతం జనవరిలో రూ.4వేల కోట్లు.. ఫిబ్రవరిలో రూ.5వేల కోట్లు.. మార్చిలో రూ.4వేలకోట్లు తీసుకున్నట్లుగా ఆర్ బీఐ షెడ్యూల్ ను విడుదల చేసింది.ఈ మూడు నెలలకు 12 వారాల్లో ఏ వారం ఏ రాష్ట్రం ఎంత అప్పు తీసుకునే జాబితాను విడుదల చేసింది. అందులో తెలంగాణ ప్రతి వారం అప్పు చేసేందుకు వీలుగా షెడ్యూల్ సిద్ధం చేసుకుంటే.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రం మొత్తం 12 వారాల్లో ఆరు వారాల్లోనే రుణాల్ని తీసుకోవాలని డిసైడ్ అయ్యింది. అంతకంతకూ పెరుగుతున్న అప్పులు భారంపై ప్రజల్లో అవగాహన పెరగటంతో పాటు.

# కోటి అబద్ధాల రేవంత్ కాంగ్రెస్ అంటేనే మోసం

**- గారడి మాటలకు అబద్ధాలకు కేరాఫ్ గా మారిన కాంగ్రెస్**
**- దశాబ్దాలుగా తెలంగాణ ప్రజల్ని,రైతాంగాన్ని మోసం చేస్తున్న స్కాంగ్రెస్**
**- బిఆర్ఎస్ నాయకులు బి రవి కుమార్**



**వికారాబాద్ జనవరి 5 పరిగి :** ఎన్నికల సమయంలో అమలు కానీ హామీని ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి,ఏడాది కాలంలోనే నిజస్వరూపం బయటపడ్డది. పరిగి నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ నాయకులు బి రవి కుమార్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ అంటేనే కష్టాలు, వాటికి తోడు సీఎం రేవంత్ రెడ్డి,ది అబద్ధాల పాలన ఎన్నికలకు ముందు రైతులకు రైతు భరోసెకిందా ఎకరాకు సంవత్సరానికి 15000 రైతు ఖాజాలు జమ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి, మాట మార్చి 12000 వీలు ఇస్తాం అనడం మందసం కాదన్నారు. ఇటు రైతులని కాకుండా పేదింటి ఆడబిడ్డల పెళ్లి కానుకలకు కోత పెట్టిన రేవంత్ మహిళలను కోటీశ్వరులను ఎలా చేస్తారంటూ గురువారం ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు."మూసీలో ఆడబిడ్డల ఆశల గూడును నేలమట్టం చేస్తున్నావ్..అర్ధమరాత్రి ఆడబిడ్డ ఒంటిపై లాఠీ ఝుళిపించడమే కాకుండా..హైడ్రాతో బుచ్చమ్మను పొట్టనపెట్టుకున్నావ్..కోటి అబద్ధాల రేవంత్‌రెడ్డీ నువ్వు ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తావా? తులం బంగారం అంటూ యువతులను వంచించావు.పేదింటి ఆడబిడ్డల కోసం కేసీఆర్ తీసుకొచ్చిన పెళ్లికానుక, గర్భిణుల న్యూటిషన్ కిట్, బాలింతలకు కేసీఆర్ కిట్,అమ్మ ఒడి పథకాలను ఎత్తేసి వారిపట్ల నీ నిర్లక్ష్య వైఖరి ఏంటో తెలియచెప్పావు.నీ ఏడాదిపాలనతో కోటి రతనాలవీణ తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయడమే కాకుండా..సంక్షేమ రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టావు. నెలకు రూ.2500పేరుతో చెవిలో పూలుపెట్టడంతో పాటు స్కూటీలిస్తానని కాలయాపన చేస్తున్నావు. చేస్తున్నావ్ తప్ప ఏడాది కాలంలో తెలంగాణ ప్రజలకు నువ్వు ఒరగబెట్టింది ఏమీ లేదంటూ మండిపడ్డారు.రైతులకు రెండు పంటలకే ఎందుకు ఇస్తున్నారు అంటూ కేసిఆర్ ని ప్రశ్నించిన ఈ బుడ్డన్ ఖాన్ రెండు పంటలకే కరెక్టు ఇవ్వడం లేదని విద్యమ చేశారు. ఇప్పటికైనా మాటలు మానుకొని చేతల పైన దృష్టి దృష్టి పెట్టాలన్నారు.

# అలంపల్లి పాపయ్య బుచ్చమ్మ జ్ఞాపకార్ధకంగా జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్



**కొండమల్లేపల్లి.** మండల పరిధిలో గల గుమ్మడవెల్లి గ్రామంలో సంక్రాంతి పండగ సం దర్భంగా శ్రీ ఆలంపల్లి పాపయ్య బుచ్చమ్మ గార్ల జ్ఞా పకార్ధంగా జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిం చడం జరిగినది.




ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతి థులుగా ఆలంపల్లి నరసింహ,అలంపల్లి మురళి, బచ్చనమైన శ్రీనివాసులు, మారం వెంకట్ రెడ్డి, గిరి వెంకటయ్య,పంగ మల్లయ్య, బొడ్డుపల్లి రామకృష్ణ, ఆదిరాల రాములు, బొడ్డుపల్లి శ్రీనివాసులు, పగల ఆలయ,పంగ మల్లేష్, అబ్బనబోయిన విష్ణు, పంగ శివ తదితరులు పాల్గొన్నారు.

# దొంగ హామీలతోనే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- హామీలు అమలు చేయ చేతకాక పథకాలకు కోతలు**
**- ఎన్నికల్లో కాంగ్రెస్ వస్తే ఎకరాకు 15000 వేలు ఇస్తామన్నాడు**
**- ఏడాది గడిచిన తర్వాత మాట మార్చిన రేవంత్ సర్కార్**
**- అబద్ధాలు ప్రచారం చేయడం - బెదిరించడమే - కాంగ్రెస్ నేతల నైజం**
**- పరిగి మండల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అంతిగారి సురేందర్**

**వికారాబాద్ పరిగి:** తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ పూర్తి చేయకుండానే రైతు భరోసా అందించకుండానే రైతులకు అన్ని చేశాం అంటూ తప్పుడు లెక్కలు చూపిస్తూంది కాంగ్రెస్ ప్రభుత్వం అసలు రాష్ట్ర రైతంగానికి రుణమాఫీ ఎంతవరకు పూర్తి చేశారో ప్రజలకు నివేదిక ఇవ్వాలన్నారు.కాంగ్రెస్ సర్కార్ రుణమాఫీ చేసింది 40 శాతం..రైతులను ధోకా చేసింది వంద శాతం.పరిగి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ అంతిగారి సురేందర్,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలలో అతి ముఖ్యమైనది కాంగ్రెస్ వారు పెట్టుకున్న పేరు రైతు భరోసా పథకం కింద ఒక



ఎకరాకు సంవత్సరానికి 15 వేల రూపాయలు రైతు ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చారు. తీరా ఇప్పుడు చూస్తే శనివారం నాడు ఏ సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ....సంవత్సరానికి ఎకరాకు 12000 వేలు మాత్రమే రైతు ఖాతాలో జమ చేస్తామనడంతోనే తెలిసింది కాంగ్రెస్ పార్టీ వి బుడబుక్కల మాటలు అని ఆయన అన్నారు. హామీలపై ప్రతిపక్ష నాయకులు ప్రశ్నిస్తే ప్రజలకిచ్చిన హామీలు బరాబర్ నెరవేరుస్తాము అని గొప్పలు చెప్పిన రేవంత్ రెడ్డి, కోతలతో కూడిన హామీలు నెరవేరుస్తారా అని ఆయన ప్రశ్నించారు.ఒద రోజుల్లో పూర్తి చేస్తామన్న హామీలు ఇంకా ఎప్పుడు నెరవేరుస్తారని ప్రశ్నించిన బిఆర్ఎస్ నాయకులను అడ్డుకోవడం లేదా అరెస్టు చేయడమే పనిగా పెట్టుకుంది కాంగ్రెస్ సర్కార్,రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటునే మరో పక్క రైతులను మోసం చేస్తుందన్నారు.జిల్లాకు సీఎం వస్తున్నారంటే అరెస్టులు చేయిస్తూ భయాబ్రాంతులకు గురి చూస్తున్నారని వారి తాటాకు చప్పుళ్లకు భయపడేవారు లేరన్నారు.అధికారంలోకి వచ్చినప్పటి నుండి అబద్ధపు మాటలు మాట్లాడుతూ కాలం గడుపుతున్నారని విమర్శలు కురిపించారు. రైతు రుణమాఫీ ఎందుకు పూర్తి కాలేదని ప్రశ్నిస్తే ఓసారి ఆధార్ కార్డులు కావాలంటారు.. మరోసారి రేషన్ కార్డులు అంటారు.మరోసారి తప్పులు దొర్లాయంటూ పొంతనలేని మాటలు మాట్లాడుతున్నారని వారు విమర్శించారు. పోలీసులు సైతం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పనిచేస్తున్నారన్నారు.
బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, నాయకులపై అక్రమ కేసులు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని ప్రభుత్వన్ని విమర్శించారు.

## కాంగ్రెస్ పార్టీ పెద్దలకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే బాలునాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఎస్పీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఏకుల రాజారావు



**కొండమల్లేపల్లి.**తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షం లో ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఎస్పీ నల్లగొండ జిల్లా మాజీ అధ్య క్షులు,బీఎస్పీ ఈసీ మెంబర్,బీఎస్పీ రాష్ట్ర నాయకు లు,రిటైర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్,బహుజనమేధావి డాక్టర్ యేకుల రాజారావు కాంగ్రెస్ పార్టీ అగ్ర నా యకులు రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ ధ్యే యంగా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విధానా లను మహాపురుషుల ఆశయాలను కొనసాగిస్తు న్న మరియు బడుగు బలహీన వర్గాల వారి అభి వృద్ధి లక్ష్యంగా ఆకాంక్షల కనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి వర్గం అదేవిధంగా దేవరకొండ నియోజకవర్గం లో ఎమ్మెల్యే బాలునాయక్ అమలు చేస్తున్న ప్రజా పా లనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో ఆదివారం తెలం గాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కు మార్ గౌడ్ దేవరకొండ నియోజకవర్గం కొండమల్లే పల్లి పట్టణంలో ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి డాక్టర్ యేకుల రాజారావుని కాంగ్రెస్ పార్టీలో కి ఆహ్వానిం చారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన ఏకు ల రాజారావు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టని,కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులైపార్టీలో చేరినట్టుతెలిపారు.ఈ కార్యక్ర మంలో టిపిసిసి మెంబర్ పిఎసిఎస్ చైర్మన్ వేణుధ ర్ రెడ్డి ,నల్లగొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరజ్ ఖాన్,కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు డు వేమన్ రెడ్డి,యుగెంధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రా ష్ట్ర నాయకులు వెంకటేష్ చౌహన్,కాంగ్రెస్ పార్టీ ఎ స్సీ సెల్ ఉపాధ్యక్షుడు యేకుల సురేష్,మేకల శ్రీని వాస్ యాదవ్,మాజీసర్పంచులు శ్రీనివాస్ గౌడ్,శ్రీ రాములు ఉప సర్పంచ్ గంధం సురేష్, కాంగ్రెస్ పా ర్టీ సీనియర్ నాయకులు బోయినిచంద్ర మౌళి, మం గ్య నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమాను లు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ చేసే సైబర్ నేరగాళ్లు నుండి బీ కేర్ ఫుల్ - జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్



**నల్లగొండ :** సైబర్ నేరగాళ్ళు స్టాక్ మార్కెట్ లో ఇన్వెస్ట్మెంట్ /పెట్టుబడి పేరుతో మీతో పలు యాప్‌లు డౌన్‌లోడ్ చేయించి మిమ్మలను ప్రలోభ పెట్టీ మీ బ్యాంకు అకౌంట్ నుండి సర్వం దోచేస్తారు, జాగ్రత్త. ఈలాంటి సంఘటన నల్గొండ 1టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ కేసు లో ఒక బాధితుడుకి సుమారు 2 కోట్ల రూపాయలు స్టాక్ మార్కెట్లో ఇన్వెస్ట్మెంట్ చేయించి నకిలి అధిక లాభాన్ని చూపి సైబర్ నేరగాళ్లు మోసగించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. కావున ఇలాంటి ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియా ను ఆసరాగా చేసుకుని చెప్పే మాటలు మరియు పంపే మెసేజ్ లు నమ్మి మోసపోవద్దని, సంఘటన జరిగిన వెంటనే సైబర్ నేరాల పై 1930 కి కాల్ చేయడం లేదా https://www.cybercrime.gov.in వెబ్సైట్ లో నమోదు చేయడం లేదా మీ దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్లి రిపోర్ట్ ఇవ్వాలని జిల్లా ఎస్పి గారు సూచించారు .

# రైతు భరోసా పథకం కింద ఎకరాకు 15 వేలు రైతుకు చెల్లించాలి

**- రంగాపూర్ ప్రభుత్వ భూమిని పేదల ఇళ్ల స్థలాలకు కేటాయించాలి**
**- సాధన మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి పై చర్యలు తీసుకోవాలని**
**- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం. వెంకటయ్య డిమాండ్**




**వికారాబాద్ జనవరి 5 :** పరిగి పట్టణంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య సమావేశం నిర్వహించారు.ఇట్టి సమావేశానికి హాజరు అయిన సీపీఎం కమిటీ సభ్యురాలు కె.నర్సమ్మ సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య,హాజరు అయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని ఉద్దేశంతో రైతు భరోసా కింద సమాసరానికి ఒక్క ఎకరాకు 15,000 రైతు ఖాతాలో జమ చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు.తీరా చూస్తే అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన తరువాత ఇప్పుడు మాత్రం సంవత్సరానికి ఒక్క ఎకరాకు 12 వేల రూపాయలు మాత్రమే రైతు భరోసా ఇస్తామని ప్రకటించడం దుర్మార్గం అన్నారు. ఎలాగైనా అధికారంలోకి రావాలని ఉద్దేశంతో అడ్డుగోలుగా అమలు కాని హామీలు ఇచ్చి ఇప్పుడు ఆ హామీలు అమలు చేయ చేతకాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు తూట్లు పొడుస్తున్నానంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు.రేవంత్ రెడ్డి తన మొండి వైఖరిని వీడి గత ఏడాది పెండింగ్ లో ఉన్నవి ఇప్పటివి మొత్తం కలిపి ఎకరాకు ఒక్క పంటకు 7500 ఏడాదికి 15000 రూపాయలు రైతు ఖాతాలో జమ చెయ్యాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు.భూమిలేని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామన్నారు. వాటిని కూడా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే పేరుతో గ్రామాలలో సర్వే చేసి అర్హులను గుర్తించడం సంతోషమే కానీ ఇంటి స్థలం లేని పేదలకు కూడా వెంటనే 120 గజాల ఇంటి స్థలం కేటాయించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**- సాధన హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి - సిపిఎం**

పరిగి పట్టణంలోని సాధన మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి లో గత మూడు రోజుల క్రితం గర్భసంచి సమస్యతో హాస్పిటల్ లో అడ్మిట్ అయిన మహిళ ఇప్పటికీ ఈ ఘటనపై వెంటనే వైద్యాధికారులు పూర్తిస్థాయి విచారణ జరిపి హాస్పిటల్ పై చర్యలు,తీసుకోవాలని డిమాండ్ చేశారు.పరిగి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఆస్పత్రుల ప్రాణం ఉత్సవాలకే వెళు తున్న అధికార పార్టీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు హాస్పిటల్లో ఏదైనా ఘటన జరిగితే ఆ ఆస్పత్రికి ఎందుకు సందర్శించారు.సంబంధిత పై అధికారులతో మాట్లాడి ఎందుకు సీజ్ చేపియ్యారని ప్రశ్నించారు.ఈ ఘటనపై వెంటనే స్థానిక మాజీ ఎమ్మెల్యేలు స్పందించి హాస్పిటల్ పై చర్యలు తీసుకునేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు,ఎండీ.హబీబ్, ఎహ్.సత్తయ్య, రఘురాం,సీఎహ్.సత్తయ్య, శేఖర్,మొగులయ్య, లాలప్ప,రాంచెంద్రయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడుతున్న

# కొత్తపల్లి పోస్ట్ మ్యాన్

## ఓ వృద్ధురాలి భూమికాజేసేందుకు పించన్ పేరుతో బాండు పేపర్ పై వేలిముద్రలు సేకరణ

**వికారాబాద్ జిల్లా జనవరి 5 పరిగి :**
అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని పింఛన్ పేరుతో అవినీతికి పాల్పడుతున్న ఓ పోస్ట్ మ్యాన్ దళిత కుటుంబానికి చెందిన ఓ వృద్ధురాలు భూమి కాజేసేందుకు ఇతరులతో కుమ్మక్కై వేలిముద్రలు సేకరించిన ఘటన వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.కొత్తపల్లి గ్రామానికి చెందిన తులశమ్మ అనే మహిళ పోస్ట్ మాన్ గా విధులు నిర్వహిస్తూ అవినీతికి పాల్పడుతున్నారంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.దీనిలో భాగంగానే అదే గ్రామానికి చెందిన దళిత కుటుంబానికి చెందిన జోగు లక్ష్మమ్మ 69 ను పింఛన్ ఇస్తాం అంటూ ఇంటికి పిలిపించుకొని బాండు పేపర్ల పై సంతకాలు సేకరించారు.
అనుమానం వచ్చిన జోగు లక్ష్మమ్మ తన ఇంటికి వెళ్లి కోడలితో చెప్పగా బాండ్ పేపర్ పై సంతకాలు ఎందుకు సేకరించారో అడుగుదాం పదా అని చెప్పి లక్ష్మమ్మను తోలుకొని పోస్ట్ మాన్ తులశమ్మ దగ్గరికి వెళ్లి పింఛన్ డబ్బులు ఇవ్వకుండా బాండ్ పేపర్ పై సంతకాలు ఎందుకు చేయించుకున్నవని సామరస్యంగా అడిగితే సరైన సమాధానం చెప్పకపోవడమే కాకుండా తిరిగి వారిపైనే గొడవ పడి కులం పేరుతో దుశించి అసభ్యకర బూతు మాటలు మాట్లాడిందంటూ బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు.లక్ష్మమ్మతో పాటు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మమ్మకు రెండు ఎకరాల పొలం ఉండగా ఆ రెండు ఎకరాలలో 20 గుంటల భూమిలో వేరే వ్యక్తి కాస్తులో ఉన్నాడు భూమికి సంబంధించిన ఎలాంటి ఆధారాలు, కాస్తులో ఉన్న అతని దగ్గర ఏమి లేకపోవడంతో ఎలాగైనా భూమికి సంబంధించి ఆధారాలు సంపాదించాలనే ఉద్దేశంతో



పోస్టు మ్యాన్ తులశమ్మ,జైపాల్ రెడ్డి,లను కలిసి ఎంతో కొంత డబ్బులు ఇస్తామని బేరాం కుదిరించుకున్నారు.ఇక డబ్బు ఆశతో పోస్టు మ్యాన్ హెూదాలో ఉండి కాస్తులో ఉన్న వ్యక్తి తో కుమ్మక్కై ఎలాగైనా ప్రతి నెల పింఛన్ డబ్బుల కోసం వస్తది కదా అప్పుడు బాండ్ పేపర్ పై లక్ష్మమ్మతో వేలిముద్రలు వేయించుకుంటే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చనే ఉద్దేశంతో పథకం పన్నారు.ఇంతలోనే వారికి కలిసి వచ్చింది. వారి పథకం ప్రకారం శు క్రవారం పించను డబ్బులకని పిలిచి లక్ష్మమ్మతో బాండ్ పేపర్ పై ఇతరితర కాగితాల పై మోసపూరితమైన మాటలు చెప్పి సంతకాలు చేయించుకున్నట్టు లక్ష్మమ్మ తెలిపింది.అంతే కాకుండా వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఇవ్వాల్సిన పింఛన్ డబ్బులు పోస్ట్ ఆఫీస్ లో ఇవ్వాల్సింది పోయి వారి ఇంటి దగ్గర ఇవ్వటమే కాకుండా ప్రతి నెల ఇవ్వాల్సిన పింఛన్ డబ్బులు రెండు మూడు నెలలవి కలిపి ఒకే నెలలో ఇస్తుందంటూ ఆరోపించారు.ఆ పింఛన్ డబ్బుల్లో సైతం వారి నుండి ప్రతినెల ఎంతో కొంత చార్జెస్ పేరు చెప్పి వసూలు చేస్తుందంటూ ఆరోపణలు ఉన్నట్టు తెలుస్తుంది. ఇలా లాభం గ్రామంలో వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న పోస్టుమ్యాన్ తులశమ్మ పై చర్యలు తీసుకొని బాధ్యత లక్ష్మమ్మకు సంబంధిత అధికారులను కోరారు.

# శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రము



శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్ 01 2సార్లు
ప్రసన్నవదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోపశాన్తయే
యస్య ద్విరద వక్త్రాద్యాః పారిషద్యాః పరశ్శతమ్ 02
విఘ్నం నిఘ్నన్తి సతతం విష్వక్సేనం తమాశ్రయే
వ్యాసం వసిష్ఠనప్తారం శక్తేః పౌత్ర మకల్మషమ్ 03
పరాశరాత్మజం వందే శుకతాతం తపోనిధిమ్
వ్యాసాయా విష్ణురూపాయ వ్యాసరూపాయ విష్ణవే 04
నమో వై బ్రహ్మనిధయే వాసిష్ఠాయ నమో నమః
అవికారాయ శుద్ధాయ నిత్యాయ పరమాత్మనే 05
సదైకరూప రూపాయ విష్ణవే సర్వజిష్ణవే
యస్య స్మరణమాత్రేణ జన్మసం సార బన్ధనాత్ 06
విముచ్యతే న మ స్తస్మై విష్ణవే ప్రభవిష్ణవే
ఓం నమో విష్ణవే ప్రభవిష్ణవే
శ్రీవైశంపాయన ఉవాచ
శ్రుత్వా ధర్మా నశేషేణ పావనాని చ సర్వశః 07
యుధిష్ఠిర శ్శాంతంనవం పునరే వాభ్యభాషత

**యుధిష్ఠిర ఉవాచ**

కి మేకందైవతం లోకే కింవా ప్యేకం పరాయణమ్ 08
స్తువంతః కం క మర్చంతః ప్రాప్నుయుః మానవా శ్శుభమ్
కో ధర్మ స్సర్వధర్మాణాం భవతః పరమో మతః 09
కిం జపన్ ముచ్యతే జన్తుః జన్మ సంసార బంధనాత్

**శ్రీ భీష్మ ఉవాచ**

జగత్ ప్రభుం దేవదేవం అనన్తం పురుషోత్తమమ్ 10
స్తువన్ నామసహస్రేణ పురుషః సతతోత్థితః
తమేవ చార్చయ న్నిత్యం భక్త్యా పురుష మవ్యయమ్ 11
ధ్యాయన్ స్తువన్ నమస్యంశ్చ యజమాన స్తమేవ చ
అనాది నిధనం విష్ణుం సర్వలోక మహేశ్వరమ్ 12
లోకాధ్యక్షం స్తువ న్నిత్యం సర్వదుఃఖాతిగో భవేత్
బ్రహ్మణ్యం సర్వధర్మజ్ఞం లోకానాం కీర్తి వర్ధనమ్ 13
లోకనాథం మహద్భూతం సర్వభూత భవోద్భవమ్
ఏష మే సర్వధర్మాణాం ధర్మో ధికతమో మతః 14
యద్భక్త్యా పుణ్డరీకాక్షం స్తవై రర్చే న్నర సదా
పరమం యో మహత్తేజః పరమం యో మహత్తపః 15
పరమం యో మహద్బ్రహ్మ పరమం యః పరాయణమ్
పవిత్రాణాం పవిత్రం యో మంగళానాం చ మంగళమ్ 16
దైవతం దేవతానాం చ భూతానాం యో వ్యయః పితా
యత స్సర్వాణి భూతాని భవంత్యాది యుగాగమే 17
యస్మింశ్చ ప్రళయం యాంతి పునరేవ యుగక్షయే
తస్య లోక ప్రధానస్య జగన్నాథస్య భూపతే 18
విష్ణో ర్నామసహస్రం మే శృణు పాపభయాపహమ్
యాని నామాని గౌణాని విఖ్యాతాని మహాత్మనః 19
ఋషిభిః పరిగీతాని తాని వక్ష్యామి భూత యే
విష్ణో ర్నామసహస్రస్య వేదవ్యాసో మహా నృషిః 20
ఛన్దో నుష్టుప్ తథా దేవో భగవాన్ దేవకీసుతః
అమృతాం శూద్భవో బీజం శక్తి ర్దేవకి నందనః 21
త్రిసామా హృదయం తస్య శాంత్యర్థే వినియుజ్యతే
విష్ణుం జిష్ణుం మహావిష్ణుం ప్రభవిష్ణుం మహేశ్వర మ్ 22
అనేకరూప దైత్యాంతం నమామి పురుషోత్తమమ్
అస్య శ్రీవిష్ణోః దివ్య సహస్రనామ స్తోత్ర మహామంత్రస్య, శ్రీ వేదవ్యాసో భగవాన్ ఋషిః, అనుష్టుప్ ఛన్దః, శ్రీ మహావిష్ణుః పరమాత్మా శ్రీమన్నారయణో దేవతా, అమృతాంశూద్భవో భానురితి బీజం, దేవకీ నందన స్రష్టేటి శక్తిః, ఉద్భవః క్షోభణో దేవ ఇతి పరమో మంత్రః, శంఖభృన్నన్దకీ చక్రీతి కీలకం, శార్ఙ్గధన్వా గదాధర ఇత్యస్త్రం, రథాంగపాణి ర క్షోభ్య ఇతి నేత్రం, త్రిసామా సామగా స్సామేతి కవచం, ఆనందం పరబ్రహ్మేతి యోనిః, ఋతుస్సుదర్శనః కాల ఇతి దిగ్బంధః, శ్రీ విశ్వ రూప ఇతి ధ్యానమ్, శ్రీ మహావిష్ణు ప్రీత్యర్థే
( కైంకర్యరూపే శ్రీ )సహస్రనామ జపే వినియోగః 23

**ధ్యానమ్**

క్షీరోదన్వత్ ప్రదేశే శుచిమణి విలసత్ సైకతే మౌక్తికానాం
మాలా క్లుప్తాసనస్థః స్ఫటికమణి నిభైః మౌక్తికైః మణ్డితా
శుభ్రై రభ్రై రదభ్రై రుపరి విరచితై ర్ముక్తపీయూషవర్షై :
ఆనందీ నః పునీయాత్, అరినలిన గదా శంఖపాణి ర్ముకుందః
24
భూః పాదౌ యస్యనాభిః వియదసు రనిలః చంద్రసూర్యౌచ నేత్రే
కర్ణావాశా శ్శిరోద్యౌః ముఖమపి దహనో యస్య వాస్తేయ మబ్ధిః
అంతస్థం యస్య విశ్వం సురనర ఖగగో భోగి గంధర్వ దైత్యైః
చిత్రం రంరమ్యతే, తం త్రిభువనవపుషం విష్ణుం మీశం
నమామి 25

**ఓం నమో భగవతే వాసుదేవాయ**

శాంతాకారం భుజగశయనం పద్మనాభం సురేశం
విశ్వాకారం గగన సదృశం మేఘవర్ణం శుభాంగమ్
లక్ష్మీకాన్తం కమలనయనం యోగిహృ ద్ధ్యానగమ్యం
వందే విష్ణుం భవభయహరం సర్వలోకైక నాథమ్ 26
మేఘశ్యామం పీతకౌశేయవాసం శ్రీవత్సాంకం
కౌస్తుభోద్భాసితాంగమ్
పుణ్యోపేతం పుండరీకాయతాక్షం విష్ణుం వన్దే సర్వలోకైక
నాథమ్
నమస్సమస్త భూతానాం ఆది భూతాయ భూభృతే
అనేకారూపరూపాయ విష్ణవే ప్రభ విష్ణవే 27

# గురు దేవోభవ



తల్లిదండ్రులు జన్మను మాత్రమే ఇస్తారు. కానీ, మనిషిలోని మూఢత్వాన్ని తొలగించి, మానవ జన్మను సార్థకం చేసుకునే జ్ఞానాన్ని ఇచ్చేది గురువు మాత్రమే. ప్రతిఫలాపేక్ష లేని ప్రేమతో శిష్యుడికి గురువు విద్యను బోధిస్తాడు. తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తానంటాడు శిష్యుడు. ఇదీ గురుశిష్యుల సంబంధం. ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధం అది.

తల్లిదండ్రులు జన్మను మాత్రమే ఇస్తారు. కానీ, మనిషిలోని మూఢత్వాన్ని తొలగించి, మానవ జన్మను సార్థకం చేసుకునే జ్ఞానాన్ని ఇచ్చేది గురువు మాత్రమే. ప్రతిఫలాపేక్ష లేని ప్రేమతో శిష్యుడికి గురువు విద్యను బోధిస్తాడు. తన సర్వస్వం గురువుకే అంకితం చేస్తానంటాడు శిష్యుడు. ఇదీ గురుశిష్యుల సంబంధం. ఏ రకమైన పేగుబంధం లేని పరమాత్మ సంబంధం అది.వేదవ్యాస మహర్షి పంచమ వేదంగా లోకానికి అందించిన మహాభారతంలో గురు వైభవాన్ని ప్రకటించే ఇతివృత్తాలు ఎన్నో కనిపిస్తాయి. జగద్గురువైన శ్రీకృష్ణుడే స్వయంగా సాందీపుని దగ్గర శిష్యునిగా విద్యాభ్యాసం చేయడం, కురు కుమారులు ద్రోణాచార్యుడి శిష్యరికంలో సాటిలేని యోధులుగా తయారవ్వడం, కేవలం గురుభక్తితో ఏకలవ్యుడు సాటిలేని మేటి విలుకాడుగా ప్రసిద్ధిపొందడం%ా% ఇవన్నీ ప్రాచుర్యం పొందిన కథలు. గురువైభవాన్ని ప్రకటించే మరో వృత్తాంతం మహాభారతం అరణ్యపర్వంలో ఉంది.

**యవక్రీతుడి వృత్తాంతం**

భరద్వాజుడు, రైభ్యుడు ఇద్దరూ సహాధ్యాయులు. ఒకే గురువు వద్ద విద్యాభ్యాసం చేసి, సకల విద్యల్లోను పాండిత్యం సంపాదించారు. తపస్సుతో ఇద్దరూ మహర్షిత్వాన్ని సాధించారు. రైభ్యుడి కుమారులు కూడా తండ్రి చూపిన మార్గంలో సద్గురువును ఆశ్రయించి, వేదవేదాంగాలు అభ్యసించి, ఉత్తమ గుణాలతో శోభిల్లుతూ, అందరి ప్రశంసలు అందుకున్నారు. భరద్వాజుని కుమారుడు యవక్రీతుడు. ఉపనయనం జరిగిన క్షణం నుంచి, యవక్రీతుడు కేవలం తపస్సు ద్వారా సకల విద్యల్లో పాండిత్యం సంపాదించాలని భావిస్తుంటాడు. గురు శుశ్రూష ద్వారా విద్యాభ్యాసం చేయాలంటే ఎంతో సమయం పడుతుంది కాబట్టి, తపస్సు ద్వారా తేలికగా జ్ఞానం పొందవచ్చని అతని ఆలోచన. రైభ్యుడి కుమారులకు సమాజంలో దక్కుతున్న ఆదరణ ఇతనిలో మరింత మాత్సర్యాన్ని కలిగిస్తుంది. దీంతో యవక్రీతుడు ఇంద్రుడి గురించి, ఘోర తపస్సు చేశాడు.

'గురూపదేశం లేని విద్య మాత్సర్యాన్ని, అహంకారాన్ని పెంచుతుందని, ఈ ప్రయత్నం విడిచిపెట్టమని' వృద్ధ బ్రాహ్మణుడి రూపంలో ఇంద్రుడు యవక్రీతుడికి నచ్చజెప్పే ప్రయత్నం చేస్తాడు. అయినా, అతను పట్టు విడిచిపెట్టడు. దీంతో, చేసేదిలేక ఇంద్రుడు యవక్రీతుడికి వేదాలను భాసింపజేస్తాడు. అహంకారం తగదంటూ భరద్వాజుడు యవక్రీతుడికి ఎన్నో జాగ్రత్తలు చెబుతాడు. కానీ, వర గర్వంతో విర్రవీగుతున్న యవక్రీతుడు రైభ్యుని ఆశ్రమంలోకి ప్రవేశించి, మహర్షి కోడలిని చెరబట్టే ప్రయత్నం చేస్తాడు. దీంతో కోపించిన రైభ్యుడు యవక్రీతుడిని వధిస్తాడు. కొంతకాలం తర్వాత రైభ్యుని రెండో కుమారుడు దయతలచి, తన తపశ్శక్తితో యవక్రీతుడిని పునర్జీవితుణ్ని చేస్తాడు.

తన విద్యలు ఎందుకు నిష్ప్రయోజనం అయ్యాయని యవక్రీతుడు దేవతల్ని ప్రశ్నిస్తాడు. 'గురుముఖంగా నేర్చుకోకపోవటం వల్లే నీ విద్యలు ఫలించలేద'ని దేవతలు స్పష్టం చేస్తారు. ఇదీ గురువైభవం. ఈ భావాన్నే ప్రకటిస్తూ శ్రీనాథ మహాకవి 'గురువు నేర్పని విద్య గుడ్డివిద్య' అన్నాడు. మహాకవి కాళిదాసు 'శుశ్రూష స్వగురూన్' అంటూ 'గురు శుశ్రూష ద్వారానే విద్యలు నేర్చుకోవాల'ని చెప్పాడు.

**దీపకుడి గురుభక్తి**

కేవలం నిశ్చలమైన గురుభక్తితో శ్రీమన్నారాయణుని సాక్షాత్కారం పొందిన శిష్యలోక చక్రవర్తి దీపకుడు. వేదధర్ముడనే గురువు దగ్గర దీపకుడు విద్యాభ్యాసం చేస్తుంటాడు. వినయంతో, సకల శుభ లక్షణాలతో గురువుకు అత్యంత ప్రీతిపాత్రుడవుతాడు. ఒకరోజు వేదధర్ముడు దీపకుడిని పిలిచి 'దీపకా! పూర్వజన్మలో నేను చేసిన రెండు పాపాలను పోగొట్టుకోవడానికి ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సి ఉంది. ఇందుకు కాశీ క్షేత్రానికి వెళ్లాలి. ఆ పాపాలను ఆవహింపజేసుకున్నప్పుడు నా స్వభావం పూర్తిగా మారిపోతుంది. అత్యంత కఠినుడిగా మారిపోతాను. కుష్ఠు రోగం వస్తుంది. జుగుప్స కలిగించే రూపంతోపాటు అంధత్వం కూడా వస్తుంది' అంటాడు.

దీపకుడు 'మహానుభావా! ఆ సమయంలో తమకు సేవ చేసుకునే భాగ్యం నాకు అనుగ్రహించండి' అని గురువును వేడుకుంటాడు. ఇద్దరూ కలిసి కాశీ క్షేత్రానికి చేరుకుంటారు. వేదధర్ముడు పాపాలను ఆవహింపజేసుకుంటాడు.

అతిభయంకరమైన రూపం, కఠిన స్వభావం అతనికి సంప్రాప్తిస్తాయి. అన్నిటినీ తట్టుకుంటూ గురుసేవ చేస్తుంటాడు దీపకుడు. ఆ శిష్యుడు చేస్తున్న అనితర సాధ్యమైన గురుసేవకు మహదానందం పొందిన కాశీ విశ్వనాథుడు దీపకుడికి ప్రత్యక్షమై వరం కోరుకోమని అడుగుతాడు. ఆ సమయంలో నిద్రిస్తున్న గురువుకు పాదసేవ చేస్తుంటాడు దీపకుడు. 'తనకేమీ తెలియదని, గురువుగారు నిద్ర నుంచి మేల్కొనగానే, వారిని అడిగి చెబుతాన'ని విశ్వనాథుడికి బదులిస్తాడు.

వేదధర్ముడు నిద్ర నుంచి మేల్కొనగానే జరిగిందంతా వివరిస్తాడు దీపకుడు. 'మీ పాపాలు పోగొట్టమని విశ్వనాథుడిని అడుగుతానని, అందుకు అనుమతించమ'ని అభ్యర్థిస్తాడు. ఇందుకు వేదధర్ముడు ఒప్పుకోడు. ఎవరి పాపాలు వారే అనుభవించాలని, అప్పుడే పూర్తిగా కర్మఫలితం నశిస్తుందంటాడు. మర్నాడు దీపకుడు శివుడి సన్నిధికి వెళ్తాడు. కానీ, ఏ వరం కోరుకోడు. నిశ్చలంగా దైవాన్ని చూస్తూ నిల్చుంటాడు. దీపకుడి ఉన్నతమైన సాధనను మెచ్చుకున్న విశ్వనాథుడు, శ్రీమన్నారాయణుడి దగ్గరికి వెళ్లి, దీపకుని వృత్తాంతం చెబుతాడు. హరిహరులిద్దరూ దీపకుడికి ప్రత్యక్షమవుతారు.

'నారాయణా! మిమ్మల్ని నేనెప్పుడూ దర్శించలేదు. కనీసం స్మరించలేదు కూడా. నాకు ఎందుకు ప్రత్యక్షమయ్యార'ని దీపకుడు విష్ణుమూర్తిని ప్రశ్నిస్తాడు. అందుకు నారాయణుడు 'దీపకా! నీవు అచంచలమైన భక్తితో గురుసేవ చేస్తున్నావు. గురువు త్రిమూర్తి స్వరూపుడు. కాబట్టి, నన్ను అర్చించినట్టే. ఏం వరం కావాలో కోరుకో' అని స్వామి దీపకుడిని అడుగుతాడు. 'స్వామీ! ఎన్నటికీ తరగని అచంచలమైన గురుభక్తి నాకు ప్రసాదించమ'ని దీపకుడు నారాయణుడిని వేడుకుంటాడు. అతని గురుభక్తికి మెచ్చిన నారాయణుడు అనేక వరాలు అనుగ్రహిస్తాడు. నిశ్చలమైన గురుభక్తితో తనతోపాటు తన గురువును కూడా తరింపజేసిన ఘనతను దీపకుడు సాధించాడు. గురువైభవానికి అసలైన నిదర్శనం ఇది.

# నేను రామానుజదాసుడను!



ఒకానొక సందర్భంలో నేను 'రామానుజ దాసుడను' అని తనకు తాను రామానుజా చార్యులకు దాసుడని పేర్కొన్నారు శ్రీరంగనాథస్వామివారు. ఎందుకంటే రామా నుజులవారి భక్తికి ఎంతో పరవశులయ్యేవారు స్వామి. మహోన్నత భక్తులు%ా% సమ తామూర్తి%ా% మానవతావాది శ్రీ రామానుజాచార్యులు అంటే శ్రీరంగనాథస్వామికి అంత ఇష్టం%ా%. అభిమానం. అందుకే రామానుజాచార్యుల నిర్యాణం అనంతరం ఆయన పార్థివ దేహాన్ని కూడా తన ఆలయంలోనే వుంచుకున్నారు రంగనాథస్వామి. రామానుజాచార్యు నికి రంగనాథస్వామి దాసుడిని అని పేర్కొన్న కథ ఒకటి శ్రీరంగంలో ప్రచారంలో వుంది. కొన్ని శతాబ్దాల క్రితం కూడా శ్రీరంగంలోని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో స్వా మివారి ప్రసాదానికి భక్తులు బారులు తీరి వుండేవారు. ప్రతీ రోజు ప్రసాదం కొరకు ఎదురు చూస్తూ బారులు తీరిన భక్తులలో ఒక పేద వైష్ణవుడు వుండేవాడు. ఆయన రోజూ వరుసలో అందరికంటే ముందు నిలబడేవాడు. ఆయన తన కోసమేకాక, తన ఆరుగురు కొడుకుల కొరకు కూడా ప్రసాదం తీసుకెళ్ళేవాడు. ఆలయ అధికారులు అంతమందికి ప్రసాదాన్ని ఒకే వ్యక్తికి ఇవ్వడం సరికాదని అనేవారు. ఆయన మాత్రం ప్రసాదం ఇవ్వమని పట్టుపట్టేవాడు. ఇలా రోజూ ఆలయ అధికారులకి అతనికి కొంత వాదులాట జరిగేది.

"ప్రసాదం అంతా నీకే ఇచ్చేస్తే నీ వెనుక వున్న మిగిలిన భక్తులందరికి కొంచెమే ప్రసాదం లభిస్తుంది" అని ఆలయ అధికారులు ఆ వైష్ణవుడిని మందలించేవారు. అయినా కూడా ఆ పేద వైష్ణవుడు "నా ఆరుగురు కొడుకులు ఆహారం లేక బక్క చిక్కిపోయారు, వారు ఆకలితో అలమటిస్తూ వుంటారు. నేను తీసుకువెళ్ళే ప్రసాదానికై ఎదురుచూస్తూ వుంటారు. కనుక మీరు ఆలయ ప్రసాదం ఇవ్వకపోతే వారు నాకు దక్కరు" అని ఆయన ప్రాధేయపడేవాడు.ఒకరోజు రామానుజుల వారు వైష్ణవుడు ఆలయ అధికారులకు మధ్య జరుగుతున్న వాదోపవాదాలను చూసి అక్కడకు వచ్చారు. "ఏమి జరిగింద"ని అడిగారు.ఆలయ అధికారులు ఆ పేద వైష్ణవుణ్ణి చూపించి రోజూ అధిక ప్రసాదం కావాలని ఆయ న గొడవ చేస్తున్నాడని తెలియచేస్తారు. రామానుజులు ఆ వైష్ణవుడి దగ్గరకు వెళ్ళి "నాయనా నీవు ఆలయములో కొన్ని కైంకర్యములు చేసి ఎక్కువ ప్రసాదాన్ని పొందవచ్చు కదా" అని అడుగుతారు. దానికి ఆ వైష్ణవుడు–

"స్వామీ! నా బక్క చిక్కిన కొడుకులని మీరే చూడండి, రోజంతా వారికి సేవలు చేయడ ములోనే నాకు సమయం సరిపోతుంది, వీరిని వదిలేసి నేను ఆలయంలో ఏ కైంకర్యం చేయ లేను. పైగా నేను వేదాలను గాని, దివ్య ప్రబంధములను గాని నేర్చుకోలేదు, అందువల్ల నేను ఆలయ సేవ కాలములలో కూడా ఏ కైంకర్యం చేయలేను, నాకు కొన్ని విష్ణు సహస్ర నామం లోని శ్లోకాలు తప్ప ఏమి రావు, నేనేమి చేయగలను." అని బదులిచ్చాడు ఆ పేద భవ్య భవత్ ప్రభు:, భూత కృత్ భూత భృత్.." అని ఆపేసి, "నాకు అంతవరకే వచ్చు స్వామీ!" అని చెప్పాడు.

అతని ఇబ్బంది చూసి రామానుజులవారు "సరే నీకు 'భూత భృత్' అనే భగవన్నామ ము తెలుసుకదా! ఆ నామాన్నే జపించు, ఇక నీకు ఇక్కడికి ఆహారార్థియై రావలసిన అవసరం ఉండదు" అని సెలవిచ్చారు.

ఆనాటి నుండి ఆ వైష్ణవుడు ఇంకెప్పుడూ కోవెల ప్రసాద వితరణ ప్రాంతంలో కనిపిం చలేదు. ప్రసాదపు వరుసలలో గొడవలు ఆగిపోయాయి. అయితే ఇంకో విచిత్రమైన సమస్య మొదలయింది. రోజూ రంగనాథులకు సమర్పిస్తున్న ప్రసాదంలో చాలా భాగం మాయమై పోతుంది. పంచడానికి కొంచెమే వుంటోంది. ఆలయంలో ప్రసాదం దొంగల బారిన పడు తుందేమో అని భద్రత పెంచారు కూడా. అయినా రంగనాథులకు సమర్పించిన దానిలో చాలా ప్రసాదం మాయమైపోతున్నది. ఆ పేద బ్రాహ్మణుడే దొంగిలిస్తున్నాడేమో అని అనుమానం వస్తున్నది అందరికి. చివరకు రామానుజులకి ఈ సమస్య గురించి తెలియచేసా రు. ఆ పేద బ్రాహ్మణుణ్ణి పిలుచుకు రమ్మని రామానుజుల వారు మనుషులని పంపారు. వారు తిరిగి వచ్చి ఆయన ఆలయానికి దగ్గరగా వున్న తన పాత నివాసంలో ఉండటంలేదని తెలిపారు. ఆ తరువాత కూడా ఆ వైష్ణవుడు ఎక్కడ ఉంటున్నాడో ఎవరికీ సమాచారం తెలియలేదు.

కొంత కాలం తర్వాత, రామానుజులు ఏదో కార్యక్రమానికై కొల్లిడం నది (శ్రీరంగం దగ్గర కావేరి పాయ) దాటుతుండగా ఈ వైష్ణవుడు "స్వామీ%ా% స్వామీ" అని రామానుజులని బిగ్గరగా పిలుస్తూ వారిని సమీపించాడు. రామానుజుల పాదాలకు సాష్టాంగ నమస్కారం చేసాడు. ఆయన కనుల నుండి ధారగా కన్నీరు రాసాగింది.

"స్వామీ! మీ కటాక్షం వలన ఆ పిల్లవాడు రోజూ నాకు ప్రసాదం అందచేస్తున్నాడు. అం దువల్ల నా పిల్లలు సరిపడినంత పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతులయ్యారు. ఇక ఆల య అధికారులతో గొడవలు ఎందుకని కోవెల దగ్గర గృహం నుండి నేను ఇక్కడికి వచ్చేసా ను. నేను మీకు సదా కృతజ్ఞుడను. మీరు చెప్పిన విధంగా రోజూ నేను "భూతభృతే నమ:" జపాన్ని చేస్తున్నాను." అన్నాడు.

అతని మాటలు విన్న రామానుజులు ఆశ్చర్యచకితులయ్యారు. "ఎవరా పిల్లవాడు? వాని పేరేమిటి?" అని అడిగారు.

"ఆ పిల్లవాడు తాను రామానుజాదాసుడనని చెప్పాడు స్వామీ" అన్నాడు వైష్ణవుడు. రామానుజాచార్యులవారికి అంతా అర్థమయింది. 'భూత భృత్' నామానికి అర్థం 'సమస్త జీవుల'ని పోషించువాడు అని అర్థంకదా! రామానుజుల వారి ఆజ్ఞానుసారం 'భూత భృత్'ను పఠించిన వైష్ణవుడి ఆకలి బాధలను తీర్చారు ఆ రంగనాథస్వామి.

# పాదోదకం పావనం శుభం



సనాతన సంస్కృతిలో తీర్థానికి విశిష్టమైన స్థానం ఉంది. ఆధ్యాత్మిక మార్గంలో, ప్రత్యేకించి భక్తి ప్రపంచంలోను, ముఖ్యంగా భక్తుల హృదయాలలోను తీర్థానికి విశేషమైన ప్రాముఖ్యత ఉంది. అయితే అన్ని ప్రసాదాలు అన్నిటిలోను అతి విశిష్టమైనది తీర్థ ప్రసాదం అని చెబుతా రు. ఇంట్లో పూజ, అభిషేకం, ఆరాధన, వ్రతంలాంటి దైవ సంబంధిత కార్యాలు చేసుకున్న తర్వాత తీర్థాన్ని తీసుకుంటాం. అదేవిధంగా దేవాలయాలలో దైవాన్ని దర్శించుకున్న తర్వాత అర్చక స్వాములు యిచ్చే తీర్థాన్ని తీసుకుంటాం. దేవాలయాలలోను, అదే రకంగా ఇళ్ళలోను అర్చన తర్వాత తీసుకునే పవిత్ర జలాన్ని లేక పాలను తీర్థ ప్రసాదం అని అంటా రు. తలపైన శఠగోపం పెట్టించుకున్న తర్వాత, దేవుణ్ణి అభిషేకించిన పాలో, ఉదకమో, పెరు గో, పంచామృతాలో, కళ్ళకు అద్దుకుని తీర్థ ప్రసాదంగా భక్తి ప్రపత్తులతో తీసుకుంటారు."అకాల మృత్యు హరణం సర్వవ్యాధి నివారణం సమస్త పాప క్షయకరం శ్రీ పరమేశ్వ ర పాదోదకం పావనం శుభం." అనే మంత్రాన్ని అర్చక స్వామి జపిస్తూ, తీర్థాన్ని భక్తులకు ఇస్తాడు. అయితే "శ్రీ పరమేశ్వర పాదోదకం పావనం శుభం" అనే మంత్రంలో, పరమేశ్వర దగ్గర, ఏ దేవునికి మనం పూజ/ అర్చన/ అభిషేకం చేసామో, ఆ దేవుని పేరును చదవాలనే విషయం ఇక్కడ గమనించాలి."అకాల మృత్యు హరణం సర్వ వ్యాధి నివారణం సమస్త పాప క్షయకరం" అనే మం త్రోచ్చారణ వలన అనంతమైన, అమోఘమైన, పవిత్రమైన మంత్రశక్తి తీర్థానికి ఆపాదింప బడి, ఆ మంత్ర బలం తీర్థానికి సంపూర్ణంగా వస్తుంది.తీర్థం అంటే తరింప చేసేది అని శాస్త్రం చెబుతున్న అర్థం. తీర్థాన్ని మూడుసార్లు తీసుకో వడం ప్రశస్తం అని పెద్దలు చెబుతారు. మొదటిసారి తీర్థం తీసుకోవడం వలన శారీరక, మా నసిక శుద్ధి జరుగుతుంది. రెండవసారి తీసుకోవడం వలన న్యాయ, ధర్మ పరివర్తన జరుగు తుంది. మూడోసారి తీసుకునేటప్పుడు పరమేశ్వర పధం అనుకుంటూ తీర్థాన్ని తీసుకోవా లని పెద్దలు చెబుతారు. అదేవిధంగా "కేశవాయ స్వాహా" ఈవిధంగా తీర్థప్రసాదాన్ని మూడుసార్లు తీసుకోవడం వలన జ్ఞానేంద్రియాలను, కర్మేం ద్రియాలను (అంటే శరీరాన్ని), ముఖ్యమైన మనసునూ సిద్ధం చేయడం, శుద్ధం చేయడము అవుతుందనేది అంతర్లీనంగా దాగున్న అంతరార్థ ఆధ్యాత్మిక రహస్యం అని చెబుతారు. తీర్థం తీసుకున్నాక కుడిచేతిని కొందరు తలకు తుడుచుకుంటారు. అలా చేయకూడదని శా స్త్రం చెబుతోంది. ఎందుకంటే తలపైన బ్రహ్మదేవుడు ఉంటాడు కాబట్టి మన ఎంగిలిని బ్రహ్మకు అర్పణ చేసినట్లు అవుతుందని.వివిధ రకాల తీర్థాలు: జలతీర్థ ప్రసాదం, కషాయతీర్థ ప్రసాదం, పంచామృత తీర్థ ప్రసా దం, పానకతీర్థ ప్రసాదం అని తీర్థ ప్రసాదాలు నాలుగు రకాలు. ఇవే కాకుండా తులసి తీర్థం, పచ్చకర్పూర తీర్థం, బిల్వ తీర్థం యిలా రకరకాల తీర్థాలు కూడా ఉన్నాయి.

**తీర్థం ఇలా తీసుకోవాలి**

ఎడమ అరచేతిలో కుడి అరచేతిని పెట్టి, కుడిచేతి చూపుడు వేలు మధ్యలోకి బొటన వేలుని మడిచి ( అంటే%.గోముఖ ముద్రలో ) తీర్థాన్ని భక్తుడు తీసుకోవాలి.మరికొంత విపులంగా చెప్పాలంటే, తీర్థాన్ని మగవారైతే తన భుజంపై ఉండే ఉత్తరీ యం లేదా కండువాను, ఆడవారైతే తమ చీర లేదా చున్నీ పైకొంగును ఎడమ చేతిలో నాలు గు మడతలు వచ్చే విధంగా వేసుకోవాలి. వేసుకున్నాక ఎడమ చేతిలో ఉన్న మడతపై కుడిచే తిని ఉంచి, చూపుడు వేలు ఏమాత్రం తగలకుండా, బొటన వేలుని నడిమి వేలు క్రింది కణుపు నకు గట్టిగా నొక్కిపెట్టి, తీర్థం క్రిందన పడకుండా, నోటి నుంచి జుర్రుకుంటున్నట్టు శబ్దం రాకుండా చూసుకుంటూ, సంబంధిత దైవ నామాలను స్మరించుకుంటూ భక్తి శ్రద్ధలతో తీర్థాన్ని తీసుకోవాలి.

**తీర్థాన్ని తీసుకోకూడని సందర్భాలు**

నొసట విభూతిగానీ కుంకుమగానీ లేనప్పుడు తీర్థ ప్రసాదాన్ని తీసుకోకూడదు. అంటు, పురుడు, మైల ఉన్నప్పుడు తీర్థం తీసుకోకూడదు. స్త్రీలు నెలసరి సమయంలో తీసుకోకూడదు. అపరిశుభ్రంగా ఉన్నప్పుడు అంటే స్నానాదికాలు ముగించుకోకుండాను, మల మూత్రాదులు అయినాక కాళ్ళు చేతులు కడుక్కోకుండాను తీర్థ

# రోహిత్-కోహ్లీని బలిచేస్తున్నారు..
## గంభీర్ తప్పులు కనిపించట్లేదా



టీమిండియా రాత మారలేదు. మళ్లీ పరాజయమే మనల్ని పలకరించింది. ఓటమి పలకరించిందని అనడం కంటే మన జట్టే ఫెయిల్యూర్‌ను హగ్ చేసుకుందని అనాలేమో! అంత చెత్తగా ఆడింది టీమిండియా. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 1-0తో గొప్పగా ఆరంభించిన మెన్ ఇన్ బ్లూ.. ఆఖరుకు వచ్చేసరికి 1-3తో ట్రోఫీని ఆస్ట్రేలియాకు అప్పగించింది. సిరీస్ ఆరంభంలో అన్నింటా బలంగా కనిపించిన జట్టు కాస్తా ఒక్కో మ్యాచ్ గడుస్తున్న కొద్దీ తేలిపోవడం స్టార్ట్ అయింది. బ్యాటింగ్‌లో దారుణమైన వైఫల్యంతో అవమానకర ఓటములు కొనితెచ్చుకుంది. దీంతో భారత్‌పై అన్ని వైపుల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ తరుణంలో లెజెండ్ సునీల్ గవాస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తప్పించుకోవాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నాడు.బాధ్యత తీసుకోవాల్సిందే!బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా ఆటగాళ్లు చెత్తాటతో తీవ్రంగా నిరాశపర్చారని అన్నాడు గవాస్కర్. ముఖ్యంగా బ్యాటింగ్ విభాగం కొలాప్స్ జట్టును అగాథంలోకి నెట్టేసిందన్నాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ ఫెయిల్యూర్ టీమ్‌ను కోలుకోలేని విధంగా దెబ్బతీసిందన్నాడు. అయితే ఈ ఓటములకు ప్లేయర్లను మాత్రమే బద్నాం చేయడం సరికాదన్నాడు. దీనికి భారత టీమ్ మేనేజ్‌మెంట్, గౌతం గంభీర్ నేతృత్వంలోని కోచింగ్ స్టాఫ్ కూడా బాధ్యత తీసుకోవాలని చురకలు అంటించాడు. బ్యాటర్లు వరుసబెట్టి ఫెయిల్ అవుతుంటే కోచ్‌లు ఏం చేస్తున్నారని మండిపడ్డాడు. బ్యాటింగ్ కోచ్ అసలు ఏం చేస్తున్నాడో అర్థం కావట్లేదని దుయ్యబట్టాడు.కోచ్‌ల తప్పు లేదా?'గత కొన్ని మ్యాచుల నుంచి టీమిండియా బ్యాటింగ్ ఫెయిల్యూర్ కొనసాగుతోంది. న్యూజిలాండ్‌తో టెస్టులో 45 పరుగులకే జట్టు ఆలౌట్ అయింది. ఆస్ట్రేలియా సిరీస్‌లోనూ భారత బ్యాటింగ్ విభాగం పూర్తిగా తడబడుతూ వచ్చింది. మన టీమ్ బ్యాటింగ్‌లో దమ్ము లేదు. అందుకే బ్యాటింగ్ కోచ్‌ను ప్రశ్నించాల్సిన టైమ్ వచ్చింది. భారత బ్యాటర్లలో ఇంప్రూవ్‌మెంట్ ఎందుకు కనిపించడం లేదు? బ్యాటర్లు పదే పదే ఫెయిల్ అవుతుంటే కోచింగ్ స్టాఫ్ ఏం చేస్తున్నట్లు? వాళ్ల తప్పుల్ని, టెక్నిక్‌ను సరిదిద్దాలి కదా? రాబోయే సిరీస్‌ల్లో ఏయే ఆటగాళ్లను తీసేయాలనే చర్చతో పాటు కోచింగ్ స్టాఫ్‌లో ఎవర్ని తొలగించాలో కూడా ఆలోచించడం మంచిది' అని గవాస్కర్ స్పష్టం చేశాడు. ఇంగ్లండ్‌తో 5 టెస్టుల సిరీస్ కల్లా దీనిపై ఏదో ఒక నిర్ణయం తీసుకోవడం బెటర్ అని పేర్కొన్నాడు. త్రో డౌన్స్‌తో బ్యాటర్లు మెరుగవ్వరని.. టెక్నిక్‌ను ఇంప్రూవ్ చేస్తే మారదన్నాడు.

# మాట నిలబెట్టుకున్న కమిన్స్.. చెప్పిందే చేశాడు




కెప్టెన్స్‌గా ఒక్కొక్కరూ ఒక్కోలా వ్యవహరిస్తారు. కొందరు వినయం, నమ్రతతో ఉంటే.. మరికొందరు కాస్త పొగరుగా, గర్వంతో ఉన్నట్లు కనిపిస్తారు. ఆస్ట్రేలియా జట్టు సారథులు రెండో కేటగిరీలోకి వస్తారు. క్రికెట్‌లో తమను మించిన వారు లేరు, తామే తోపులు అనేలా బిహేవ్ చేస్తుంటారు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లోనూ ఇదే యాటిట్యూడ్‌తో మాట్లాడుతుంటారు. ఆ జట్టు ప్రస్తుత సారథి ప్యాట్ కమిన్స్ కూడా ఇదే కోవలోకి వస్తాడు. ఎదురుగా ఉన్నది ఏ జట్టు అయినా, ఆడేది ఏ టోర్నమెంట్‌లోనైనా కమిన్స్ మాటలతోనే రెచ్చగొడతాడు. అలాగని అతడు మాటల మనిషే కాదు.. చేతల్లోనూ తాను తోపేనని ప్రూవ్ చేస్తుంటాడు. ఇచ్చిన మాట మీద నిలబడి మరోమారు గ్రేట్ అనిపించుకున్నాడు కమిన్స్. అతడి మాట ఏంటో ఇప్పుడు చూద్దాం..ఒక వారం మాది కాదు!10 ఏళ్లుగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ భారత్ దగ్గరే ఉంది. ఆసీస్‌కు గత రెండు పర్యాయాల్లో వచ్చి విజయబావుటా ఎగురవేసింది టీమిండియా. అసలే డామినేషన్ అలవాటైన కంగారూలు.. సొంతగడ్డ మీద భారత్ తమను చావుదెబ్బ కొట్టడాన్ని తట్టలేకపోయారు. గతంలో కెప్టెన్స్‌గా ఉన్నవారు మెన్ ఇన్ బ్లూ జోరును ఆపలేకపోయారు. దీంతో టీమిండియాను ఓడించి తిరిగి ట్రోఫీని చేజిక్కించుకోవాలని ప్రస్తుత సారథి కమిన్స్ భావించాడు. అయితే పెర్త్‌లో జరిగిన తొలి టెస్ట్‌లోనే ఆ టీమ్ దారుణంగా ఓడిపోయింది. దీంతో కంగారూల పనైపోయిందనే విమర్శలు వచ్చాయి. ఈ సమయంలో ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కమిన్స్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఒక వారం రోజులు సరిగ్గా ఆడనంత మాత్రాన తమ పనైపోయినట్లు కాదని.. తాము ఏంటో చూపిస్తామని, ట్రోఫీని గెలుచుకుంటామని ఫ్యాన్స్‌కు వాగ్దానం చేశాడు. తమది నంబర్ వన్ టీమ్ అన్నాడు.నెలలో అంతా తారుమారు!కమిన్స్ మాట వమ్ము కాలేదు. నెల రోజులు తిరిగే సరికి బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 3-1తో కైవసం చేసుకుంది ఆసీస్. ఒకదశలో 0-1తో వెనుకబడిన జట్టు లేచి నిలబడి.. దూకుడైన ఆటతీరుతో సిరీస్‌ను సొంతం చేసుకుంది. ట్రోఫీ గెలుస్తామంటూ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాడు కమిన్స్. దీంతో అతడ్ని ఆసీస్ అభిమానులు ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. క్రంచ్ సిచ్యువేషన్‌లోనూ తట్టుకొని నిలబడటం, టీమ్ కోసం ఫైట్ చేయడం, భారాన్ని భుజాల మీద మోయడం హైలైట్ అని అంటున్నారు. కాగా, అప్పట్లో వన్డే వరల్డ్ కప్-2023 ఫైనల్ టైమ్‌లోనూ స్టేడియంలోని లక్ష మందిని సైలెంట్ చేస్తానని కామెంట్ చేసి చూపించాడు. ఇప్పుడు కూడా తిరిగి భారత్‌ను ఓడిస్తామని చెప్పి చూపించాడు. దీంతో గెలవాలనే తపన, ఫైటింగ్ స్పిరిట్ ఉన్న కమిన్స్‌లో ఈ మాత్రం గర్వం, పొగరు ఉండటంలో తప్పు లేదని నెటిజన్స్ అంటున్నారు.

# పాత గాయాన్ని మళ్లీ గెలికిన కోహ్లీ.. ఆసీస్‌కు ఆనందం లేకుండా చేశాడు



ఆస్ట్రేలియా జట్టు అనుకున్నది సాధించింది. 10 ఏళ్లుగా అందని ద్రాక్షగా ఉన్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కైవసం చేసుకుంది. 5 టెస్టుల ఈ సిరీస్‌ను 3-1తో గెలుచుకుంది. సిడ్నీ వేదికగా జరిగిన ఆఖరి మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో విజయఢంకా మోగించింది. ఏళ్ల నిరీక్షణకు తెరపడటంతో కంగారూ ఆటగాళ్లు ఫుల్లుగా సెలబ్రేట్ చేసుకున్నారు. ట్రోఫీని చేతబట్టి ఎంజాయ్ చేశారు. సాధించామంటూ సంబురాల్లో మునిగిపోయారు. అయితే సెలబ్రేషన్ మూడ్‌లో ఉన్న ఆసీస్‌ను రెచ్చగొట్టాడు టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ. పాత గాయాన్ని మళ్లీ గెలికాడు. ఆస్ట్రేలియాను టార్గెట్ చేసి ఏడిపించాడు. చేతులతో సిగ్నల్స్ ఇస్తూ వాళ్ల ఈగోను హర్ట్ చేశాడు. దీంతో సిరీస్ గెలిచినా ఆ టీమ్‌కు సంతోషం లేకుండా పోయింది. అసలు ఏమైంది? అనేది ఇప్పుడు చూద్దాం..మాయని మచ్చ!శాండ్‌పేపర్ స్కాండల్.. ఆస్ట్రేలియా జట్టు చరిత్రలో మాయని మచ్చగా మారిన వివాదంగా ఎప్పటికీ గుర్తుండిపోతుంది. దీన్ని మరోసారి గుర్తుచేశాడు కోహ్లీ. సిడ్నీ టెస్ట్ ఆసీస్ రెండో ఇన్నింగ్స్ సమయంలో 11వ ఓవర్‌లో విరాట్‌ను కంగారూ ఫ్యాన్స్ తెగ ఇబ్బంది పెట్టసాగారు. మ్యాచ్ తమదే.. భారత్ ఓడిపోతోందంటూ ఎగతాళి చేశారు. అంతే కోహ్లీ పట్టరాని కోపంతో సీరియస్ అయ్యాడు. శాండ్‌పేపర్ స్కాండల్‌ను వాళ్లకు గుర్తుచేస్తూ వెక్కిరించాడు. తన జేబులో ఎలాంటి శాండ్‌పేపర్ లేదంటూ కంగారూలకు ఇచ్చిపడేశాడు. దీంతో అసలు శాండ్‌పేపర్ స్కాండల్ ఏంటి? అంటూ తెలుసుకునే పనిలో పడ్డారు అభిమానులు.ఏంటీ శాండ్‌పేపర్ గేట్?2018లో క్రికెట్ ఆస్ట్రేలియాను శాండ్‌పేపర్ స్కాండల్ కుదిపేసింది. సౌతాఫ్రికాతో కేప్‌టౌన్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో స్టార్ బ్యాటర్లు స్టీవ్ స్మిత్, డేవిడ్ వార్నర్ శాండ్‌పేపర్‌తో అడ్డంగా బుక్కయ్యారు. బంతి మరింత స్వింగ్ అవ్వాలనే ఉద్దేశంతో ఈ ఇద్దరూ శాండ్‌పేపర్‌ను వాడారని తేలింది. బాల్ టాంపరింగ్‌కు పాల్పడ్డారనే నేరంపై ఈ ఇద్దర్నీ క్రికెట్ ఆస్ట్రేలియా కొన్నాళ్ల పాటు సస్పెండ్ చేసింది. స్మిత్ క్రికెట్‌లోకి రీఎంట్రీ ఇచ్చిన తర్వాత అతడ్ని ఫ్యాన్స్ తీవ్రంగా ట్రోల్ చేశారు. అయితే కోహ్లీ అతడికి మద్దతుగా నిలబడ్డాడు.

# ఒక్కడికి వణికిన 15 మంది.. ఆసీస్‌కు నిద్రలేని రాత్రులు




భారత్-ఆస్ట్రేలియా టెస్ట్ సిరీస్ ముగిసింది. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కంగారూలు కైవసం చేసుకున్నారు. ఐదు టెస్టుల సిరీస్‌ను 3-1తో ఎగరేసుకుపోయారు. 10 ఏళ్ల నుంచి ఈ ట్రోఫీని కాపాడుకుంటూ వచ్చిన మెన్ ఇన్ బ్లూ.. చెత్తాటతో దాన్ని కోల్పోయింది. సిరీస్ ఆసాంతం బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో అదరగొట్టిన ఆసీస్.. అన్ని విభాగాల్లోనూ భారత్‌ను డామినేట్ చేసింది. ప్రెజర్ సిచ్యువేషన్ వచ్చిన ప్రతిసారి టీమిండియా దాని నుంచి బయటపడకపోవడం, కంగారూలు తట్టుకోవడంతో రిజల్ట్ ఆ టీమ్ సైడ్ వెళ్లిపోయింది. అయితే కమిన్స్ సేన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని సొంతం చేసుకున్నా ఇప్పటికీ అతడ్ని తలచుకొని భయపడుతోంది. ఆ జట్టుకు నిద్రలేని రాత్రులు మిగిల్చిన ఆ యోధుడు ఎవరు అనేది ఇప్పుడు చూద్దాం..బౌలింగ్‌కు దిగకపోవడంతో..బీజీటీలో ఆడిన ఐదు టెస్టుల్లో కలిపి తీసిన వికెట్లు 32. హయ్యెస్ట్ వికెట్ టేకర్‌గా ఉన్న బౌలర్. భారత్ గెలిచిన పెర్త్ టెస్ట్ సహా డ్రా చేసుకున్న మ్యాచ్‌లోనూ అతడు నిప్పులు చెరిగే బంతులతో అదరగొట్టాడు. ఓడిన మ్యాచుల్లోనూ అతడు ఒంటరి పోరాటం చేశాడు. కంగారూ పిచ్‌ల మీద ఏళ్లుగా ఆడుతున్న ఆటగాడి మాదిరిగా, అది తన సొంత వికెట్ అనే రీతిలో చెలరేగి బౌలింగ్ చేశాడు. నిఖార్సయిన పేస్, రాకాసి బౌన్సర్లు, మైండ్‌బ్లోయింగ్ స్వింగర్లతో కంగారూ బ్యాటర్ల వెన్నులో వణుకు పుట్టిన ఆ బౌలరే జస్‌ప్రీత్ బుమ్రా. అయితే ఇంత చేసినోడు గాయం కారణంగా ఆఖరి టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌కు దిగలేదు. దీంతో ఆసీస్‌ను భారత బౌలర్లు ఆపలేకపోయారు. 162 పరుగుల లక్ష్యాన్ని ఆ జట్టు ఆడుతూ పాడుతూ ఛేదించింది. బుమ్రా లేకపోవడం వల్లే తమ విక్టరీ సాధ్యమైందని స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ అంటున్నాడు. కథలు కథలుగా చెబుతాం!బుమ్రా తమకు పీడకలలు మిగిల్చాడని హెడ్ చెప్పాడు. ఈ సిరీస్‌లో అతడి బౌలింగ్ అద్భుతమని.. అలాంటి బౌలర్‌ను ఎదుర్కొన్నామని భవిష్యత్తులో తమ మనవళ్లకు కథలుగా చెప్పుకుంటామంటూ ప్రశంసల్లో ముంచెత్తాడు. సిడ్నీ టెస్ట్ నాలుగో ఇన్నింగ్స్‌లో బుమ్రా బౌలింగ్‌కు రావడం లేదని విషయం తెలిసి తమ మునిగిపోయిందన్నాడు.

# టీం ఇండియాకు షాక్.. 10 ఏళ్ల తర్వాత ఆస్ట్రేలియా రికార్డ్

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ చివరి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై భారత జట్టు ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది. సిడ్నీ టెస్టులో మూడో రోజు ఆతిథ్య జట్టుకు 162 పరుగుల విజయ లక్ష్యం ఉంది. ఆస్ట్రేలియా 4 వికెట్లు కోల్పోయి ఈజీగా సాధించింది. ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో చివరి మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా, దశాబ్దం తర్వాత ఆస్ట్రేలియా మళ్లీ బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని కైవసం చేసుకుంది. 3-1తో విజయం సాధించడంతో కంగారూ కెప్టెన్ పాట్ కమిన్స్ సిరీస్ ప్రారంభానికి ముందు చెప్పినట్టే చేశాడు. ఈ ఓటమి తర్వాత ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు చేరుకోవాలన్న భారత్ ఆశలు దాదాపుగా ముగిశాయి. 2014 తర్వాత వరుస పరాజయాలను ఎదుర్కొన్న ఆస్ట్రేలియా మళ్లీ ఈ ట్రోఫీని కైవసం చేసుకుంది. గత నాలుగు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలు భారత జట్టు పేరిట ఉన్నాయి. 2016లో స్వదేశంలో ఆడిన టీం ఇండియా సిరీస్‌ను కైవసం చేసుకుంది.



దీని తరువాత బోర్డర్ 2018, 2020లో ఆస్ట్రేలియాలో సిరీస్‌ను గెలుచుకోవడం ద్వారా గవాస్కర్ ట్రోఫీని గెలుచుకుంది. 2022లో భారత్‌లో ఆడిన సిరీస్‌ను కూడా భారత జట్టు గెలుచుకుంది.

3 రోజుల్లో గేమ్ పూర్తిఆస్ట్రేలియాతో సిడ్నీ టెస్టులో భారత జట్టు మూడు రోజులు కూడా నిలవలేకపోయింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 185 పరుగులు చేసి ఆస్ట్రేలియాను 181 పరుగులకు ఆలౌట్ చేయడంతో 4 పరుగుల ఆధిక్యం సాధించింది.

భారీ స్కోరు చేయడం ద్వారా టీమ్ ఇండియాకు మ్యాచ్ గెలిచే అవకాశం ఉన్నప్పటికీ రెండో ఇన్నింగ్స్‌లో మొత్తం జట్టు కేవలం 157 పరుగులకే కుప్పకూలింది. 162 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు ఆతిథ్య జట్టుకు దాదాపు 3 రోజుల సవయం ఉంది. ఈ క్రమంలోనే ఆస్ట్రేలియా 4 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసి విజయం సాధించింది.ుమ్రా బ్యాటింగ్ చేసినామ్యాచ్ మూడో రోజైన ఆదివారం (జన వరి 5) తాత్కాలిక కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా బ్యాటింగ్ చేసినా బౌలింగ్‌కు రాలేకపోయాడు. వె న్ను సమస్య కారణంగా సిరీస్‌లో 32 వికెట్లు తీసిన ఈ బౌలర్ డ్రెస్సింగ్ రూమ్‌లో కూర్చోవాల్సి వచ్చింది. ఆయన గైర్హాజరీలో భారత బౌలింగ్ క్రమశిక్షణతో కనిపించలేదు. ప్రసిద్ధ్ కృష్ణ, మ హ్మద్ సిరాజ్ వికెట్లు పడగొట్టారు. కానీ నిరంతరం పరుగులు ఇచ్చారు. దీంతో భారత జట్టు ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఈ ట్రోఫీలో జస్ప్రీత్ బుమ్రా 32 వికెట్లు తీసి సరికొత్త రికార్డు సృష్టించాడు. ఆ క్రమంలో 31 వికెట్లు తీసి బిషన్ సింగ్ బేడీ చేసిన రికార్డు ఈ సిరీస్‌లో బద్దలైంది.

# బుమ్రాకు వెన్నునొప్పి



బుమ్రా వెన్నునొప్పితో బాధపడుతున్నాడు. లంచ్ తర్వాత ఒక్క ఓవర్ మాత్రమే వేసిన అతడు అర్ధంతరంగా మైదానం వీడాడు. వెంటనే ఆసుపత్రికి వెళ్లి స్కానింగ్ చేయించుకొన్నాడు. మూడో సెషన్ ఆఖర్లో మళ్లీ తిరిగి వచ్చాడు. అయితే, అతడి గాయం తీవ్రతపై స్పష్టమైన సమాచారం లేదు. కానీ, ఆటముగిసిన తర్వాత నిర్వహించిన ప్రెస్ మీట్‌లో బుమ్రా వెన్నునొప్పితో బాధపడుతున్నట్టు ప్రసిద్ధ్ కృష్ణ తెలిపాడు. బుమ్రా బౌలింగ్ చేసే విషయమై వైద్యులు ఆదివారం స్పష్టత నివ్వనున్నారు. బ్యాటింగ్ చేయడంలో అతడికి ఎలాంటి ఇబ్బందులూ లేవని తెలుస్తోంది. గతంలో బుమ్రా వెన్నెముకకు శస్త్రచికిత్స చేయించుకొన్న సంగతి తెలిసిందే.

తొలి భారత బౌలర్‌గా..విదేశీగడ్డపై ఓ సిరీసలో అత్యధిక వికెట్లు పడగొట్టిన భారత బౌలర్‌గా బుమ్రా రికార్డు నెలకొల్పాడు. లబుషేన్‌ను అవుట్ చేసిన బుమ్రా.. 32వ వికెట్‌ను తన ఖాతాలో వేసుకొన్నాడు. ఈ క్రమంలో 1977-78 పర్యటనలో బిషన్ సింగ్ బేదీ (31 వికెట్లు), భగవత్ చంద్ర శేఖర్ (28 వికెట్లు)ను బుమ్రా అధిగమించాడు. కాగా, భారత్-ఆసీస మధ్య జరిగిన సిరీసలో అత్యధికంగా 32 వికెట్లు పడగొట్టిన హర్భజన్ రికార్డును బుమ్రా సమం చేశాడు. 2001 భారత పర్యటనలో మూడు టెస్టుల సిరీసలో భజ్జీ ఈ ఫీట్ సాధించాడు.

# వరుసగా రెండోసారి.. డబ్ల్యూటీసీ ఫైనల్‌కు ఆస్ట్రేలియా



ఆస్ట్రేలియా : పదేండ్ల తర్వాత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని గెచుకున్న ఆస్ట్రేలియా.. వరుసగా రెండో సారి డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరింది. జూన్‌లో జరిగే ఫైనల్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. ఇంగ్లాండ్‌లోని లార్డ్స్ వేదికగా గద కోసం పోరాడనున్నాయి. రెండేండ్ల క్రితం జరిగిన ఫైనల్‌లో భారత్‌ను ఓడించిన ఆస్ట్రేలియా ట్రోఫీని ముద్దాడింది.కాగా, సిడ్నీ వేదికగా జరిగిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ చివరి మ్యాచ్‌లో ఆసీస్ ఘన విజయం సాధించింది. భారత్ విధించిన 162 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ అలవోకగా ఛేదించింది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా (41), కొన్‌స్టాప్ (22) భారత బౌలర్లపై తొలి నుంచే ఎదురుదాడికి దిగారు. దూకుడుగా ఆడుతూ లక్ష్యాన్ని తగ్గించేకు ప్రయత్నించారు. వారిద్దరూ ఔటైన తర్వాత క్రీజులోకి వచ్చిన లబుషేన్, స్టీవ్ స్మిత్ ఆకట్టుకోలేకపోయారు. అయితే ట్రావిస్ హెడ్ (34), వెబ్‌స్టర్ (39) మరో వికెట్ పడకుండా అడ్డుకున్నారు. ఆచితూచి ఆడుతూ జట్టును విజయతీరాలకు చేర్చారు.

దీంతో పదేండ్ల తర్వాత బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియా 3-1 తేడాతో గెలుపొందింది. 2016-17 నుంచి 2022-23 మధ్య నాలుగుసార్లు భారత్ ఈ ట్రోఫీని సొంతం చేసుకున్నది. ఇప్పుడు బీజీటీ సిరీస్‌లో ఓడింది.

# ఐదో టెస్ట్‌లో విజయం.. బోర్డర్ గవాస్కర్ సిరీస్ కైవసం చేసుకున్న ఆస్ట్రేలియా



బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగిన ఐదో టెస్ట్‌లో ఆరు వికెట్ల తేడాతో భారత్‌పై ఆస్ట్రేలియా ఘన విజయం సాధించింది. దీంతో ఐదు టెస్టుల సిరీస్‌ను 2-1 తేడాతో కైవసం చేసుకుంది ఆస్ట్రేలియా.సిడ్నీ వేదికగా జరిగిన చివరి టెస్టులో 141/6 ఓవర్‌నైట్ స్కోర్‌తో బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ 157 పరుగులకే ఆలౌట్ అయ్యింది. దీంతో 162 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆసీస్ జట్టు ప్రారంభం నుంచే దూకుడుగా ఆడింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఏంటీ విలన్‌గా కూడా కనిపించబోతున్నాడా..?
# సూర్య 45పై క్రేజీ అప్‌డేట్

కోలీవుడ్ స్టార్ యాక్టర్ సూర్య నటించిన కంగువ అభిమానులను నిరాశ పరిచిన విషయం తెలిసిందే. అయితే నిరాశలో ఉన్న తన ఫాలోవర్లు, ఫ్యాన్స్‌కు కావాల్సిన వినోదాన్ని అందించేందుకు బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. ఈ స్టార్ యాక్టర్ నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి సూర్య 45 (%ాబతీఱఎ% 45). ఆర్జే బాలాజీ దర్శకత్వం వహిస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో ఆర్జే బాలాజీ కూడా కనిపించబోతున్నాడట. తాజా వార్తల ప్రకారం ఈ



మల్టీ టాలెంటెడ్ యాక్టర్ సూర్య 45లో నెగెటివ్ రోల్‌లో కనిపించనున్నాడట. అయితే మేకర్స్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే సూర్య నుంచి ఎలాంటి పర్‌ఫార్మెన్స్ రాబడతాడని అభిమానులు మాత్రం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రానికి సాయి అభ్యాంకర్ సంగీతం అందిస్తున్నాడు. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ బ్యానర్‌పై వస్తున్న ఈ సినిమా మీద అంచనాలు భారీగానే ఉన్నాయి. ఆర్జే బాలాజీ టీం నుంచి కొన్ని రోజుల క్రితం కోయంబత్తూరు అగ్రికల్చర్ కాలేజీలో షూటింగ్ సెట్ వర్క్ పనులకు చక్కర్లు కొడుతున్నాయి.

# త్రివిక్రమ్ శ్రీనివాస్ వల్ల నా ఆనందం కోల్పోయాను..
## నటి పూనమ్ కౌర్ సంచలన కామెంట్స్




ఇండస్ట్రీ సమస్యలతోపాటు సామాజిక అంశాలపై ఎప్పటికపుడు తనదైన శైలిలో స్పందిస్తుంటుంది నటి పూనమ్ కౌర్ ఏదో ఒక ట్వీట్‌తో వార్తల్లో నిలుస్తుండే ఈ భామ తాజాగా ఎక్స్‌లో చేసిన పోస్ట్ హాట్ టాపిక్‌గా మారింది.

త్రివిక్రమ్ పై చాలా కాలం క్రితమే ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అతని కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నా. త్రివిక్రమ్ వల్ల నా జీవితంలో ఆనందం కోల్పోయాను. ఇప్పటివరకు త్రివిక్రమ్‌ను ఎవరూ ప్రశ్నించలేదు. త్రివిక్రమ్‌కు పెద్దల సపోర్ట్ ఉందని ట్వీ చేసింది పూనమ్ కౌర్ .అయితే దీనిపై మా అసోసియేషన్ స్పందించింది. మా అసోసియేషన్ కోశాధికారి శివబాలాజీ మాట్లాడుతూ.. మాకు పూనమ్‌కౌర్ నుంచి ఎలాంటి ఫిర్యాదు రాలేదన్నాడు. ట్వీట్ చేయడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. మా అసోసియేషన్, కోర్టును ఆశ్రయిస్తే పూనంకౌర్‌కు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశాడు శివబాలాజీ. మరి ఈ వ్యవహారం ఎలాంటి మలుపులు తిరుగుతుందనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

మహిళలెవరికీ సమస్య ఉండదు..పూనమ్ కౌర్ సీఎంతో సమావేశానికి మహిళలెవరూ కూడా ముఖ్యమైన వ్యక్తులుగా పరిగణించబడలేదంటూ ఇటీవలే ఓ ట్వీట్ చేసి వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. మహిళలకు ఎలాంటి సమస్యలుండవు. వ్యాపార సంబంధ విషయాలు, హీరోకు సమస్యలు వచ్చినప్పుడు మాత్రం పరిశ్రమ నిలబడుతుంది. కానీ మహిళలెవరికీ సమస్య ఉండదు..

## గిల్టీగా ఉంది కానీ.. రకుల్ వైరల్ పోస్ట్



ఎలా కనిపిస్తున్నారు అనే దానికంటే మీకు ఎలా అనిపిస్తుందనేది ముఖ్యం. ఇతరుల అభిప్రాయాలతో పనిలేకుండా మిమ్మల్ని మీరు అంగీకరించుకోండి. అందుకు ఇదే సరైన సమయం అంటూ రకుల్ ఒక గిల్టీ పోస్టు పెట్టింది. ఇంతకీ రకుల్ ఏం చేసిందంటే..

కొన్ని నెలల క్రితం జిమ్‌లో బరువులెత్తుతూ గాయపడిన నటి రకుల్ ప్రీత్‌సింగ్ రెస్ట్ తర్వాత భర్త జాకీ భగ్నానీతో కలిసి లండన్, పారిస్‌లో కొత్త సంవత్సరాన్ని ఆస్వాదిస్తోంది. చాన్నాళ్ల నుంచి గాయం కారణంగా షూటింగ్‌లకు దూరంగా ఉన్న రకుల్.. ఇన్‌స్టా వీడియోల ద్వారా అభిమానులకు టచ్‌లోనే ఉంది. ఎప్పటికప్పుడు తన ఆరోగ్య పరిస్థితిపై అప్‌డేట్?లు ఇస్తూ విభిన్న అంశాలపై తన అభిప్రాయాలు వెల్లడిస్తోంది. తాజాగా పోస్ట్ చేసిన రీల్‌లో ఫుడ్ గిల్ట్ అనే సమస్యతో తాను ఎన్ని బాధలు పడిందీ చెప్పుకొచ్చింది. బరువు తగ్గే క్రమంలో లేదా ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో క్యాలరీలు పెరగకుండా ఫేవరెట్ డిషెస్‌కు దూరంగా ఉండాల్సి వస్తుంది. తానూ అలాంటి ఫీలింగ్‌తోనే సతమతమయ్యానని అంది రకుల్. నచ్చిన ఫుడ్ తినాలనిపించినా ఆ భావాన్ని దూరం పెట్టేందుకు చాలా కష్టపడ్డానని.. ఇయర్ ఎండ్ హాలిడేస్ కోసం భర్త జాకీతో కలిసి చివరికి ఆ బలహీనత ఎలా అధిగమించిందీ తాజా పోస్ట్‌లో తెలిపింది.

ఇష్టమైన పదార్థాలు ఎంత తినాలనిపించినా డైట్ పేరుతో నోరు కట్టేసుకుని సతమతమైపోతుంటారు చాలామంది అమ్మాయిలు. తానూ అలాంటి సమస్యతోనే బాధపడ్డానని రీసెంట్ ఇన్‌స్టా పోస్ట్ ద్వారా పంచుకుంది నటి రకుల్ ప్రీత్ సింగ్. ఇంకా జీవితాన్ని ఆస్వాదించడం, మనల్ని మనం అంగీకరించుకోవడం వంటి అంశాలపై ఆసక్తికర విషయాలు వెల్లడించింది.

ఇయర్ ఎండ్ హాలిడేస్ వెకేషన్ కోసం భర్త జాకీతో కలిసి లండన్, పారిస్ చుట్టేస్తూ ప్రతి మీల్ ఎంజాయ్ చేస్తున్నానని తెలిపింది రకుల్. నవ్వుతూ చేతిలో కేక్ పట్టుకున్న ఫొటోను ఇన్‌స్టాలో పోస్ట్ చేసింది. “”ఈ హాలిడేలో అన్నీ పక్కనపెట్టేసా. ఫుడ్ ఆస్వాదించే విషయంలో ఉండేది.

# సినిమాల్లో వక్రీకరణలపై నేనే సిగ్గుపడుతున్నా..
## హాట్‌టాపిక్‌గా అనంత్ శ్రీరామ్ కామెంట్స్

అమరావతి పరిధిలోని కేసరపల్లిలో హైందవ శంఖారావం బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో ప్రముఖ సినీ గేయ రచయిత అనంత్ శ్రీరామ్‌చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. సినిమాల్లో హైందవ ధర్మంపై దాడి జరుగుతోంది. సినిమాల్లో మన పురాణాలను వక్రీకరిస్తున్నారు. హైందవ ధర్మ హననం జరుగుతుందని అనంత్ శ్రీరామ్ అన్నారు.

కొందరు అన్యమతస్తుల ప్రవర్తన ఇబ్బంది పెడుతుందని అనంత్ శ్రీరామ్ పేర్కొన్నారు.

కల్కి 2898 ఏడీ చిత్రంలో కర్ణుడి పాత్రను హైలెట్ చేశారు. కర్ణుడిని శూరుడు అంటే ఎవరు ఒప్పుకుంటారు. ఇలాంటి వక్రీకరణలు చూసి నేనే సిగ్గుపడుతున్నా. తప్పును తప్పు అని చెప్పాల్సిందేనన్నారు అనంత్ శ్రీరామ్.

ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## అల్లు అర్జున్ పుష్ప 2 ది రూల్ ఖాతాలో అరుదైన ఫీట్



కాన్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటించిన సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ . సుకుమార్ డైరెక్ట్ చేసిన ఈ చిత్రం డిసెంబర్ 5న వరల్డ్‌వైడ్‌గా థియేటర్లలోకి వచ్చి రికార్డు వసూళ్లతో ట్రెండింగ్ టాపిక్‌గా నిలుస్తోంది. తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన పుష్ప 2 ది రూల్ ఓపెనింగ్ డేనే జవాన్, ఆర్‌ఆర్‌ఆర్ రికార్డును బద్దలు కొట్టి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచింది. కాగా ఈ చిత్రం ఖాతాలో అరుదైన ఫీట్ చేరిపోయింది. పుష్ప 2 ది రూల్ బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద రూ. 806 కోట్లు గ్రాస్ వసూళ్లు చేసి నంబర్ 1 స్థానంలో నిలిచింది. 31 రోజుల్లో ఈ ఫీట్ నమోదు చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది.

కాగా పుష్ప 2 ది రూల్ వరల్డ్‌వైడ్‌గా రూ. 1,719 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన ఈ చిత్రంలో కన్నడ సోయగం రష్మిక మందన్నా మరోసారి శ్రీవల్లిగా ఇంప్రెస్ చేసింది. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషించారు.

# హాట్ లుక్‌లో పొలిమేర నటి కామాక్షి భాస్కర్ల.. ట్రెండింగ్‌లో స్టిల్స్

పొలిమేర ఫ్రాంఛైజీతో నటిగా సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది హైదరాబాదీ ముద్దుగుమ్మ కామాక్షి భాస్కర్ల . ఈ భామ విరూపాక్ష, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ సినిమాలతో మంచి పాపులారిటీ సంపాదించుకుంది. ‘సైతాన్’ వెబ్‌సిరీస్‌లో బోల్డ్‌గా నటించి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన ఈ భామ బోల్డ్ క్యారెక్టర్లు చేయడానికి రెడీ. అమాయక పాత్ర అయినా, బోల్డ్ క్యారెక్టర్ అయినా నటికి ఒకటేనని.. కథానుగుణంగా పాత్ర ఉంటుందంటూ దర్శకనిర్మాతల దృష్టిని తనవైపునకు తిప్పుకుంటోంది. పర్‌ఫార్మెన్స్ ఓరియెంటెడ్ పాత్రలు చేస్తూ నటిగా తనను తాను నిరూపించుకునే ప్రయత్నంలో ఉన్న ఈ భామ తాజాగా హాట్ లుక్‌లో కనిపిస్తూ కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. మోడ్రన్ వేర్‌లో హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది.



## జనతాగ్యారేజ్ నటుడి బాక్సాఫీస్ ఊచకోత.. ఉన్నిముకుందన్ మార్కో అరుదైన ఫీట్

జనతాగ్యారేజ్, ఖిలాడీ, యశోద సినిమాలతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మలయాళ నటుడు ఉన్ని ముకుందన్ ఈ టాలెంటెడ్ యాక్టర్ ఇటీవలే మార్కో సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. హనీఫ్ అదేని దర్శకత్వం వహించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామి సృష్టిస్తోంది. తొలి ఏ రేటెడ్ మలయాళం మూవీగా ప్రేక్షకుల ముందుకొచ్చిన మార్కో రూ. 100 కోట్ల క్లబ్‌లోకి చేరిపోయింది. యాక్షన్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రం తెలుగు, తమిళం, హిందీ, కన్నడ భాషల్లో విడుదలై మిక్స్‌డ్ రెస్పాన్స్ రాబట్టుకుంటోంది. ఇషాన్ శౌలత్, అభిమన్యు ఎస్ థిలకన్, యుక్తి తరేజా, కబీర్ దుహన్ సింగ్, సిద్ధిఖీ కీలక పాత్రల్లో నటించారు. రవి బస్రూర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు. షరీఫ్ అహ్మద్ తెరకెక్కించారు. మరి ఈ చిత్రం రాబోయే రోజుల్లో ఎలాంటి ట్రెండ్ క్రియేట్ చేస్తుందో చూడాలి.



Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861